

# ఖుర్ఆన్ హదీసుల ఆధారంగా
# హజ్, ఉమ్రా, జియారత్ విధానము!


మూలం:

**షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ (రహిమహుల్లాహ్)**

ఇస్లామీయ ఫత్వా (తీర్పు) సంస్థ అధ్యక్షుడు (రియాద్, సౌదీ అరేబియా)

అనువాదం:

**ముహమ్మద్ ఉమరీ అబూ అబ్దుల్లాహ్**

M.A., M.Phil., (Hadith) Imam MD Bin Saud
U-Sity, Riyadh : K.S.A.



Published by

**THE CENTRE FOR THE KNOWLEDGE, CULTURAL & P.T. STUDIES**

Post Box: 57, AT & PO: Banjara Hills, Hyderabad-500 034. (A.P.) India.

**Haj,Umrah, Ziarah vidhanam**

Al - Haj wal Umrah wa Ziarah (Telugu)

C.K.C.S. Series. No. **4**

Written by : Shaik Abdul Aziz Bin Abdullah Bin Baz (Rahimahullah)

Translated by : Muhammad Oomari Abu Abdullah

All Rights Reserved with Publishers

First Edition : September, 2003

Copies : 2000

**Price : Rs. 30**

Published by : THE CENTRE FOR
THE KNOWLEDGE,
CULTURAL & P.T. STUDIES.
Post Box: 57,
AT & PO: Banjara Hills,
Hyderabad-500 034.
(A.P.) India.

Printed at : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

# విషయసూచిక

## పుస్తకానికి ముందు


| | |
|---|---|
| 1. ఉపోద్ఘాతం | 05 |
| 2. అనువాదకుని మాట | 06 |
| 3. ముందు మాట | 07 |
| 4. పుస్తక పరిచయం | 08 |
| 5. ప్రజల మేలు కోరమనే ఖురాను హదీసు వాక్యాలు | 08 |


## పుస్తక ప్రారంభం


| | |
|---|---|
| 6. మొదటి భాగం: హజ్ ప్రాముఖ్యత | 10 |
| 7. రెండవ భాగం : ధర్మ ప్రయాణానికి ముందు నెరవేర్చవలసిన కార్యసాధనాలు | 14 |
| 8. మూడవ భాగం: హజ్, ఉమ్రాలకు ముందు చేయవలసిన పనులు | 19 |
| 9. నాలుగవ భాగం: మీఖాత్ల వివరణ | 24 |
| 10. ఐదవ భాగం: ఉమ్రా, హజ్ విశేషాలు | 28 |

11. ఆరవ భాగం: బాల బాలికల హజ్, ఉమ్రాలు 30

12. ఏడవ భాగం: ఇహ్రాం స్థితిలో చేయరాని పనులు 33

13. ఎనిమిదవ భాగం: హజ్, ఉమ్రాల విధానం 39

14. తొమ్మిదవ భాగం: తవాఫ్ నిబంధనలు 41

15. 10వ భాగం: సఫా, మర్వా పర్వతాల మధ్య సఅయ్ 42

16. 11వ భాగం: హజ్ కార్యక్రమాలు 45

17. 12వ భాగం: ఖుర్బాని రోజు 10వ తారీఖున చేయవలసిన పనులు 56

18. 13వ భాగం: హాజీలు చేయవలసిన శుభకార్యములు 61

19. దావతె ఇస్లాం: (మత సందేశం, పిలుపు) ప్రభావాలు 68

20. 14వ భాగం: హజ్జు కాలాన్ని ఎలా గడపవలెను? 70

21. 15వ భాగం: మస్జిదె నబవి సందర్శన 72

22. మస్జిదే ఖుబా దర్శనము 85

23. మదీనా షరీఫ్ సమాధుల దర్శనం 85

24. పుస్తక ముగింపు 87

✧✧✧



Regd. No.6450/97 Ph: 55710795

**ISLAMIC RESOURCE CENTRE**

(For The Development of Islamic Literatue in Telugu)

Lakkadkot, Chatta Bazar, **Hyderabad-2**, (A.P.) INDIA.

కరుణామయుడు, కృపాసాగరుడయిన అల్లాహ్ పేరుతో ప్రారంభం

ఈనాడు తెలుగు భాషలో కూడా ఇస్లాం ధర్మానికి అనేకమంది అనేక విధాలుగా సేవ చేస్తున్నారు. వారిలో మౌలానా ముహమ్మద్ ఉమరి అబూ అబ్దుల్లా ఒకరు. ఆయన నాకు చిరకాల పరిచితులు. లోగడ ఆయన తెలుగులో "దైవప్రవక్త (సల్లం) నమాజు విధానము", "ఇస్లాం మూల సూత్రములు" అనే పేర్లతో రెండు పుస్తకాలు అనువదించారు. వీటిని సౌదీ ప్రభుత్వం, ఇస్లామీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రచురించింది.

మౌలానా ఇప్పుడు "హజ్, ఉమ్రా, జియారత్ విధానము" అనే మరో పుస్తకాన్ని అనువదించారు. దీన్ని అరబీ భాషలో ప్రఖ్యాత పండితుడు, తత్వవేత్త షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లా బిన్ బాజ్ గారు రచించారు. ఆయన చేసిన ధార్మికసేవ అరబ్బు దేశాల్లో సంచలనం సృష్టించింది. అలాంటి ప్రముఖ తత్వవేత్త రచించిన ఈ పుస్తకాన్ని మౌలానా ఉమరి అబూ అబ్దుల్లా గారు తెలుగులో అనువదించడం ముదావహం.

బహుభాషాకోవిదులయిన మౌలానా అబూ అబ్దుల్లా గారు అన్నిటికంటే అరబీ భాషలో గొప్ప నిష్ణాతులు. ఆయన స్వగృహంలో పెద్దపెద్ద ర్యాకులు, బీరువాలలో ఉన్న అరబీ గ్రంథాలు అరబీ భాషలో ఆయనకున్న పాండిత్యాన్ని తెలియజేస్తున్నాయి. అయితే ఆంధ్రావనిలో జన్మించిన దృష్ట్యా తెలుగు భాషలో కూడా ధార్మికసేవ చేయాలన్న తపన ఆయనలో కొట్టవచ్చినట్లు కన్పిస్తోంది.

అందువల్ల మౌలానాగారు ఆర్జించిన అపార ధర్మజ్ఞానాన్ని పంచుకునే సదవకాశం తెలుగు ప్రజలకు కూడా లభిస్తోంది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం. పాఠకుల చేతుల్లో ఉన్న ఈ పుస్తకాన్ని నేను నిశితంగా అధ్యయనం చేశాను. ఇస్లాంలో తెలుగు సాహిత్యం ఎంతో కొరతగా ఉన్న ప్రస్తుత తరుణంలో ఈ పుస్తకం పాఠకుల్ని సూదంటురాయిలా ఇట్టే ఆకర్షిస్తుందనడంలో సందేహం లేదు.

అరబీ, ఉర్దూ భాషలతోపాటు తెలుగుభాషలో కూడా మౌలానా అబూ అబ్దుల్లా గారు తమ కృషిని కొనసాగిస్తూ తెలుగు జనావళికి మరింత సన్నిహితమయి, వారికి తన జ్ఞానసంపత్తితో వీలైనంత ఎక్కువ ప్రయోజనం చేకూర్చుతారని ఆశిస్తున్నాను.

18.X.02

(అబుల్ ఇర్ఫాన్)

ఫౌండర్, ఇస్లామిక్ రిసోర్స్ సెంటర్

## అనువాదకుని మాట!

ఇస్లాం నిజ మతము, దైవ మతము, దాన్నే స్వీకరించమని సర్వమానవాళికి అల్లాహ్ ఆజ్ఞాపించాడు. అది తప్ప మరే మతాన్నైనా స్వీకరించువాడు మార్గభ్రష్టుడు. ప్రళయంలో అతనికి ఎలాంటి మంచి ఫలితము లభించదు. అక్కడ తన ఘోర నష్టాన్ని చవిచూస్తాడు. అప్పుడు మానవుడు చేసేదిలేక నరకయాతన అనుభవించే పరిస్థితిని కల్పించుకున్న వాడవుతాడు!

ఈ ఘోర ఆపద నుంచి బయటపడే మార్గం ఒక్కటే. అదే ఇస్లాం. ఈమాన్‌ను స్వీకరించి తుది ఊపిరి ఉన్నంత వరకు ఆ బాట మీదనే స్థిరపడి ఉండాలి.

ఈ సత్యాన్ని వెల్లడించి, చీకటి తెరను తొలగించి, దారిని ప్రకాశవంతంగా చేయు ఈ పుస్తకాన్ని నా తెలుగు సహోదరులకు అందిస్తూ ఎంతో ఆనందాన్ని పొందుచున్నాను.

సౌదీ అరేబియాలో జన్మించి, ఇస్లాం మత సేవలో లీనమై మృత్యువు కౌగిలిలో చేరు వరకు శాయశక్తులా కృషి చేసిన గొప్ప మేధావి, ఇస్లామీయవేత్త ఇమామ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ (రహమతుల్లాహి అలైహి) అమూల్య అరబ్బి పుస్తకం ఇది. ఇంత వరకు ప్రపంచంలోని ఎన్నో భాషలలో అనువదించబడింది. లోక ఖ్యాతిని గాంచినది!

దాన్ని నేను తెలుగు రూపంలో మీ ముందు ప్రవేశ పెట్టుచున్నాను. దీని తెలుగు అనువాదం రెండేళ్ళ క్రితమే ముగిసినది కాని కొన్ని అనివార్య కారణాల వలన తొందరగా ప్రవేశపెట్టలేక పోయాను.

సాంకేతికంగా ఈ పుస్తక ప్రచురణలో తమ వంతు సహకారాన్ని అందించిన 'గీటురాయి' సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

పాఠకులు ఇందులో ఏవైనా పొరపాట్లు గమనిస్తే దయచేసి వాటిని మాకు తెలియజేయగలరు. మలి ముద్రణలో వాటిని సరిచేసే ప్రయత్నం ఇన్షా అల్లాహ్ చేస్తాం. ఇక హజ్, ఉమ్రాల మీ ఈ మార్గదర్శక అమూల్య సాధనాన్ని మీకు సమర్పించుచున్నాను.

అల్లాహ్ మనందరినీ సన్మార్గాన నడపాలని దుఆ చేస్తూ సెలవు తీసుకుంటున్నా.

మీ సేవకుడు

తేది: 31.8.2003

ముహమ్మద్ అల్ ఉమరి అబూ అబ్దుల్లాహ్
బంజారా హిల్స్, రోడ్డు నెం.14
హైదరాబాదు-500 034.



## ముందు మాట

అన్ని విధాల పొగడ్తలు ఏకైక దేవుడు అల్లాహ్‌కే, ఆయన దీవెనలు (దరూద్) శాంతి అతని చివరి ప్రవక్తకు లభ్యము.

హజ్, ఉమ్రా మరియు జియారత్ (దివ్య ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంగారి మసీదు సందర్శించుట) గురించి ఖుర్ఆన్, హదీసుల వెలుగులో స్పష్టమైన చాలా అంశాలు (మస్లాలు) నా కొరకు మరి అల్లాహ్‌కు నచ్చిన ఎందరో ముస్లిం సహోదరుల కొరకు వ్రాసినదే ఈ చిన్న పుస్తకము.

ఇందులోని అంశాలు దృఢమైన రీతిలో ఆధారాల వెలుగులో వ్రాయుటకు చాలా శ్రమించాను.

ఈ పుస్తకము 1363 (హి.సం.)లో ఆనాటి సౌదీ రాజు అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుర్ రహ్మాన్ అల్ ఫైసల్ ఖర్చుతో ముద్రించబడినది.

తరువాత పునర్ముద్రణలలో మరికొన్ని అంశాలు వివరంగా జతపరిచాను. అవసరం కొద్ది మరికొన్ని విషయాలు పరిశోధించి మరిన్ని ప్రచురణలు అందరికి ఉపయోగపడేటట్లు వెలువరించాను.

ఈ పుస్తకమునకు ఈ విధంగా నామకరణం చేశాను.

" التحقيق و الايضاح لكثير من مسائل الحج و
العمرة و الزيارة على ضوء الكتاب و السنة "

హజ్, ఉమ్రా, జియారత్ గురించి ఖుర్ఆన్, హదీసుల ఆధారంగా పరిశోధించి వ్రాయబడింది. ఈ పుస్తకము అనేకసార్లు ప్రచురింపబడినది. దీనిని అందరికి ఉపయోగపడేటట్లు చేయమని, నా శ్రమను నిస్వార్థము చేయమని, సకల సౌభాగ్యాలు గల స్వర్గప్రవేశానికి మూలకారణము చేయమని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నాను. అతనే మనందరికి దిక్కు గొప్ప ఆపద్బాంధవుడు. ఏ ప్రయత్నము, మరే శక్తి అతనిని మించిపోదు!

بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అల్లాహ్ పేరుతో మొదలుపెడుతున్నాను.

## పుస్తక పరిచయం

الحمد لله رب العالمين و العاقبة للمتقين والصلوة و السلام على عبده و رسوله محمد و على آله و صحبه أجمعين۔

అన్ని విధాల పొగడ్తలు సర్వలోకాల అధికారి అల్లాహ్‌కు మాత్రమే, మంచి ఫలితం అల్లాహ్ భక్తులకు మాత్రమే. ఆయన దరూద్, సలాం, శాంతి (కరుణ), ఆయన విధేయుడు (బందా), మరియు ప్రవక్త ముహమ్మద్, ఆయన వంశీయులు, అనుచరులు ప్రళయం వరకు ఆయన అడుగుజాడలలో నడుచు సౌభాగ్యవంతులకు కలుగుగాక!

సహోదరులారా!

మీ ముందున్న ఈ చిన్న పుస్తకం హజ్ (ధర్మయాత్ర), దాని ప్రభావం (ఫలితం) చేయు విధానం, ఈ ధర్మయాత్ర ఉమ్రా, జియారత్ నియమాలను సంక్షిప్త రీతిలో వ్రాసి, మీకు సమర్పిస్తున్నాను.

ముస్లిం సహోదరులందరి శ్రేయస్కరానికి, మార్గదర్శకానికి గాను ఇందులోగల విషయాలు ఇస్లాం గ్రంథాలు- ఖుర్ఆన్, హదీసుల ఆధారంగా ఈ క్రింది పవిత్ర ఆదేశాలను అనుసరించి వ్రాశాను.

## దివ్యఖుర్ఆన్ వాక్యాలు

1. (وذكر فان الذكرى تنفع المؤ منين) (١)

నీతి బోధించుము. నీతి మాటలు విశ్వాసులకు నిస్సందేహంగా ఉపయోగపడును.

2. (واذ أخذ الله ميثاق الذين أوتوا الكتاب لتبيننه للناس ولا تكتمونه ... ) الآية (٢)

ఆకాశ గ్రంథాలు పొందిన వ్యక్తులకు అల్లాహ్ తీసుకున్న వాగ్దానాలు గుర్తుచేయుము. ప్రజలందరికి వాటిలోగల విషయాలు దాచకుండా తప్పక ప్రకటించండి.

(1) అజ్జారియాత్ : 55, (2) ఆలె ఇమ్రాన్: 187



3. و تعاونوا على البر والتقوى ( 1 )

దైవభక్తి, పుణ్యకార్యములకు తోడ్పడండి.

## హదీసులు (ప్రవక్తగారి మాటలు)

హజ్రత్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా ప్రకటించబడ్డ నిజసందేశము ఏమిటంటే:

" الدين النصيحة ثلاثا" قيل: لمن يا رسول الله ﷺ ؟
قال: "لله و لكتابه و لرسوله ولأئمة المسلمين و عامتهم "(2)

1. మతము అంటే సానుభూతి అని మూడుసార్లు ఆయన సెలవిచ్చారు. ఎవరి కోసమని ప్రశ్నించగా - ఆయన ఈ విధంగా తెలిపారు.

అల్లాహ్, ఆయన పుస్తకము, రసూలు (ప్రవక్త) మరియు ముస్లిం ప్రజలు, వారి నాయకులందరికి!

2. " روى الطبراني عن حذيفة ان النبي ﷺ قال: "من لم يهتم بأمر المسلمين فليس منهم ' ومن لم يمس و يصبح ناصحاً لله ولكتابه و لرسوله ولائمة المسلمين و عامتهم فليس منهم" (3)

హజ్రత్ హుజైఫా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తెలిపినది:

ముస్లిం సహోదరుల విషయాలలో జోక్యం, శ్రద్ధ వహించని వాడు వారిలోని సభ్యుడు కాడు! అలాగే అల్లాహ్, ఆయన గ్రంథము, ప్రవక్త మరియు ముస్లిం మతస్థులు వారి నాయకులపై రాత్రింపగళ్ళు సానుభూతి చూపనివాడు వారి మనిషి కాడు.

ఈ పుణ్యకార్యము నాకు ముస్లింలకు ఉపయోగపడేటట్లు చేయమని, నా ప్రయత్నాన్ని చిత్తశుద్ధిగా, నిస్వార్థంగా చేయమని, సర్వసౌభాగ్యాలు కలిగిన స్వర్గ ప్రవేశానికి మూల కారణము చేయమని అల్లాహ్‌ను ప్రార్థించుచున్నాను. ఆయనే మొర విను విధాత, ఆయనే మనందరికి దిక్కు.

(1) అల్ మాయిదా, (2) సహీహ్ ముస్లిం, (3) మోజముత్తబరాని

### మొదటి భాగము

## హజ్ ప్రాముఖ్యత

ఇక తరువాత దైవానుగ్రహముతో నిజాన్ని (ధర్మాన్ని) తెలుసుకుని పాటించుటకు తెలుసుకోవలసినది:

అల్లాహ్ పవిత్ర గృహము సందర్శించి (ప్రకటించబడ్డ పద్ధతిలో) హజ్ చేయుట విధిగా నిర్ణయించి దానిని ఇస్లాం మత ముఖ్య స్తంభాలలో ఒకటిగా పరిగణించాడు.

ఇందుకు సంబంధించిన దైవసందేశము ఇలాగున్నది:

ولله على الناس حج البيت من استطاع اليه
سبيلاً ۚ ومن كفر فان الله غنى عن العالمين (١)

అల్లాహ్ గృహాన్ని సందర్శించి తిరిగివచ్చు స్తోమత కలిగిన వారిపై (ఈ ధర్మ కార్యము) అల్లాహ్ హక్కు. దీనిని తిరస్కరించిన ప్రతివాడితోను సర్వ లోకాలతోను అల్లాహ్‌కు ఎలాంటి అక్కరలేదని (తెలుసుకొనవలెను).

హజ్ ప్రాముఖ్యత గురించి హజ్రత్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సందేశాలు కొన్ని ఇలా ఉన్నాయి:

**1.** హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ వారు దైవప్రవక్తగారి సందేశం ఇలా తెలిపారు:

"بنى الإسلام على خمس: شهادة أن لا إله إلا الله و أن محمداً رسول الله
و إقام الصلاة و إيتاء الزكاة و صوم رمضان و حجّ بيت الله الحرام"(٢)

ఇస్లాం మత (భవనం) ఐదు స్తంభాల మీద స్థాపించబడింది.

1. అల్లాహ్ తప్ప మరెవ్వరు ఆరాధనకు అర్హుడు కాజాలడు. ముహమ్మద్ వారు అల్లాహ్ ప్రవక్త అని నమ్మి సాక్ష్యం పలుకుట.
2. ఐదు వేళలు క్రమబద్ధంగా నమాజు సలుపుట.
3. జకాత్ (దానధర్మాలు) నెరవేర్చుట.
4. రమజాను నెల ఉపవాసాలు చేయుట (ఉండుట).
5. హజ్, అల్లాహ్ పవిత్ర గృహము సందర్శించుట.

---

(1) ఆలి ఇమ్రాన్ : 97, (2) బుఖారి, ముస్లిం.



**2.** హజ్రత్ సయీద్ బిన్ మన్సూర్ తన హదీస్ పుస్తకం 'సునన్'లో ఒక హదీసు ప్రకటించారు. దాని అర్థం ఇలాగున్నది.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజియల్లాహు అన్‌హు)గారు ఇలా తెలిపారు.

అన్ని పట్టణాలకు (ఊర్లకు) కొందరిని (నా ప్రతినిధులుగా) పంపడానికి నిశ్చయించాను.

వారు అక్కడున్న వారిలో హజ్ చేసే స్తోమతగల వారిని గమనించి వారు హజ్ చేయని యెడల వారిపై సుంకాన్ని విధించవలెను. ఎందుకంటే వారు ముస్లింలు కారు.

**3.** హజ్రత్ అలీ (రజియల్లాహు అన్‌హు) ద్వారా వివరించబడ్డ హదీసు ఈ విధంగా ఉన్నది.

"من قدر على الحج فتركه فلا عليه أن يموت يهوديا أو نصرانيا"

హజ్ అర్హతగల వ్యక్తి హజ్ చేయనిచో అతను యూదుడై మరణించినా చింతలేదు, క్రైస్తవుడై మరణించినా బెంగలేదు.

ఇక్కడ గమనించదగిన విషయం: హజ్ ఫరజ్ అయిన తక్షణమే (ఎలాంటి ఆలస్యం చేయకుండా) హజ్ చేయవలెను.

**4.** హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్‌హు) రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారి ద్వారా ప్రకటించిన హదీసు.

"تعجلوا الى الحج - يعنى الفريضة. فان أحدكم لا يدرى ما يعرض له" (١)

ఫరజ్ అయిన వెంటనే హజ్ చేయవలెను. తరువాత మీలో ఎవరు ఎలాంటి పరిస్థితులకు గురి అవుతారో వారికి తెలియదు.

హజ్ ఫరజ్ అయి దాని ఖర్చు భరించే స్తోమత కలిగిన వెంటనే హజ్ చేయవలసినదిగా ఈ దైవసూక్తి ఆజ్ఞాపించినది.

(ولله على الناس حج البيت من استطاع
إليه سبيلا ومن كفر فان الله غنى عن العالمين )

---

1. ముస్నద్ అహ్మద్.

హజ్రత్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఖుత్బా (ప్రసంగం)లో ఇలా ఆదేశించారు.

"أيها النا س! ان الله فرض عليكم الحج فحجوا" (1)

ఓ ప్రజలారా! అల్లాహ్ మీ అందరిపై హజ్ విధించాడు, కావున హజ్ కొరకు తొందరపడండి.

## ఉమ్రా

ఉమ్రాను విధిగా పరిగణించు హదీసులు చాలా ఉన్నాయి. అందులో ఒకటి దైవదూత జిబ్రయీల్ (అలైహిస్సలాం) ఇస్లాం గురించి దైవప్రవక్త గారితో ప్రశ్నించగా ఆ మహానుభావుడు ఇలా సమాధానమిచ్చారు.

"إلاسلام أن تشهد أن لا اله الا الله و أن محمداً رسول الله و تقيم الصلاة وتؤتى الزكاة و تجح البيت و تعتمر و تغتسل من الجنابة و تتم الوضوء و تصوم رمضان"

ఇస్లాం అనగా అల్లాహ్ తప్ప మరెవ్వరు ఆరాధ్యుడు లేడని, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు అల్లాహ్ సందేశహరుడని నీవు నమ్మి సాక్ష్యము పలుకుట, ఇస్లాం నిబంధనల ప్రకారము నమాజు సలుపుట. (ప్రతి సంవత్సరము) జకాతు (దాన ధర్మాలు) నెరవేర్చుట, దైవగృహము (మక్కా) వెళ్ళి హజ్, ఉమ్రా చేయుట, గుస్లె జనాబత్ (స్త్రీ, పురుషుల సంభోగం, లేక ఇహ్తిలాం వలన తప్పనిసరిగా స్నానమాడు పరిస్థితి)లో స్నానం చేయుట. తగిన పద్ధతిలో ఉజూ చేయుట. రమజాన్ నెలలో ఉపవాసము ఉండుట.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజియల్లాహు అన్హు)గారు ఈ హదీసు మనకు తెలిపారు. ఇది సహీహ్ ఇబ్నె ఖుజైమా సునన్ దార్ ఖుత్నిలో కలదు. అతను ఈ హదీసు సనద్ (దృఢమైనది)గా తెలిపారు.

మరో హదీసు హజ్రత్ ఆయిషా (రజియల్లాహు అన్హా)గారు తెలిపినారు. ఈ తల్లి ప్రవక్తగారితో ఇలా ప్రశ్నించింది.

స్త్రీలపై జిహాద్ (ధర్మ పోరాటము) కలదా!?

అప్పుడు ఆ మహానుభావుడు ఇలా బదులిచ్చారు:

"عليهن جهاد لا قتال فيه"

1. సహీహ్ ముస్లిం.



ఔను వారిపై కూడా జిహాద్ కలదు. అందులో ఎలాంటి యుద్ధమూ లేదు కాని హజ్, ఉమ్రాలు వారికి జిహాద్ లాంటివి.[1]

గమనిక: హజ్, ఉమ్రా జీవితంలో ఒక్కసారైనా తప్పక చేయాలి. ఇందుకు ఆధారం ఒక సహి (నిరూపించబడ్డ) హదీసు, దివ్యప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంగారు తెలిపారు.

"الحج مرة فمن زاد فهو تطوع"

హజ్ ఒక్కసారే. దానిపై (నఫిలు) హజ్, ఉమ్రా ఎక్కువసార్లు చేయుట సున్నతె రసూలు! దీనికి ఆధారం బుఖారి, ముస్లిం కలిసి తమ పుస్తకాలలో అబూహురైరా వారితో వివరించిన ఈ హదీసు.

"قال رسول الله صلى الله عليه وسلم : "العمرة الى العمرة كفارة لما بينهما و الحج المبرور ليس له جزاء الا الجنة"

ఉమ్రాల మధ్య వ్యవధిలో జరుగు పాప మన్నింపునకు ఉమ్రా కారణము. చిత్తశుద్ధితో అల్లాహ్ కొరకే చేయు పవిత్ర హజ్ ఫలితం స్వర్గం తప్ప మరేది లేదు!

✧✧✧

1. ముస్నద్ అహమ్మద్ సునన్ ఇబ్నె మాజా వారి సనదు సహి (దృఢమైనది).

## రెండవ భాగము

హజ్ లేక ఉమ్రా చేయ నిశ్చయించిన ముస్లిము ప్రయాణము కొన సాగించే ముందు తన కుటుంబ సభ్యులు, బంధు మిత్రులకు దైవభక్తి గురించి బోధించుట చాలా మంచిది. అనగా అల్లాహ్ ఆజ్ఞలు పాటించుట, ఆయన వద్దన్న పనులకు దూరమవుట ముఖ్యము.

1. తనకు రావలసిన, తనపై ఉన్న అప్పులు వ్రాసి దానిపై సాక్ష్యాధారాలు నిరూపించి ఉంచవలెను.

2. ముందు చేసిన పాపప్రాయశ్చిత్తం (తౌబా) నిండు హృదయంతో చేయడంలో ఎలాంటి ఆలస్యము జరుగకూడదు.

దీనికి సంబంధించిన అల్లాహ్ ఆజ్ఞ ఇది.

(وتوبوا الى الله جميعاً أيها المؤمنون لعلكم تفلحون ) ( ١ )

ఓ విశ్వాసులారా! మీరందరూ అల్లాహ్‌తోనే పాప క్షమాపణ కోరండి. దీనివలన మీరందరూ జయము సాధించగలరు!

**పాప క్షమాపణ (తౌబా) పద్ధతి**

అ) ఇలాంటి తప్పు, పాపము ఇంకెప్పుడు చేయనని నిశ్చయించుకొనుట.

ఆ) జరిగిన దానికై సిగ్గుపడుట.

ఇ) అలాంటి జీవితము ఇకపై గడపనని నిర్ణయించుట వంటి విషయాలపై ఆధారపడి ఉంది.

3. అతని వద్ద ప్రజల ప్రాణ, శరీర, గౌరవ భంగం, సొమ్ము, ఆస్తికి సంబంధించిన దౌర్జన్య ఫిర్యాదులున్నచో తీర్పు చెప్పి లేక వాటిని వారికే అప్పగించి ప్రయాణం చేయవలెను.

అ) ఒక సహీహ్ (అనగా నిరూపించబడ్డ) హదీస్ ఈ విషయ రీతిని ఇలా తెలిపినది. మన దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ఆజ్ఞాపించారు:

"من كان عنده مظلمة لأخيه من مال أو عرض فليتحلل اليوم قبل أن لا يكون دينار و لا درهم ان كان له عمل صالح أخذ منه بقدر مظلمته و ان لم تكن له حسنات أخذ من سيئات صاحبه فحمل عليه"

---

1. అన్నూర్ : 31



మీలో ఎవరి మీదనైనా డబ్బు, ఆత్మ గౌరవానికి ముడివడిన ఫిర్యాదులున్నచో తక్షణమే దిరహం, దీనారు (నాణెములు) ఉపయోగపడని రోజుకు ముందే సమస్యలను పరిష్కరించుకోవలెను. ఎందుకంటే సమయం దాటితే ఆ రోజు దౌర్జన్యానికి సరిపోవు పుణ్యాలు తీసుకోబడతాయి. (ఆ దౌర్జన్యకారుడు నిత్యపాపాత్ముడైనచో) అతని వద్ద పుణ్యఫలితములు లేనిచో అతని పాపానికి గురైన వ్యక్తి పాపాలు పంచుకునే గతి పట్టును.

4. హజ్, ఉమ్రా నిర్వహించుటకు తన హలాల్ (నిజమైన, శ్రేయస్కరమైన) సంపాదన ఉపయోగించవలెను. ఎందుకంటే దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలిపారు.

"ان الله طيب لا يقبل الا طيباً"

అల్లాహ్ ఉత్తముడు, ఉత్తమమైన సొమ్మునే అంగీకరిస్తాడు.

ఇమాం తబరాని తన హదీసు గ్రంథంలో హజరత్ అబూహురైరహ్ (రజియల్లాహు అన్హు) గారి ద్వారా తెలిపిన హదీసు ఇది. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా చెప్పారు.

"اذا خرج الرجل حاجاً بنفقة طيبة و وضع رجله فى الغرز فنادى: لبيك اللهم لبيك ناداه مناد من السماء لبيك و سعديك زادك حلال و راحلتك حلال و حجك مبرور غير مأزور واذا خرج الرجل بالنفقة الخبيثة فوضع رجله فى الغرز و نادى : لبيك اللهم لبيك ناداه مناد من السماء : لا لبيك ولا سعديك زادك حرام و نفقتك حرام وحجك غير مبرور"

హలాల్ (మంచి) సంపాదనతో మానవుడు హజ్ కొరకు బయలు దేరునప్పుడు లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్ అని అరచినప్పుడు ఆకాశం నుంచి ఈ అరుపులు వినపడును. లబ్బైక్ వ సఅదైక్ (చిత్తము, సౌభాగ్యము) నీ దారి భత్యము స్వచ్ఛమైనది, నీ ప్రయాణ ఖర్చు స్వచ్ఛమైనది, నీ హజ్ పవిత్రమైనది, పాప భారానికి దూరముగా ఉన్నది. ఒకవేళ పాపపు సొమ్ముతో మానవుడు హజ్‌కు బయలుదేరునప్పుడు లబ్బైక్ అల్లాహుమ్మ అని పలికినచో వానికి ఆకాశం నుంచి ఈ కేకలు వినపడతాయి: లా లబ్బైక్, వలాసాదైక్ (వద్దే వద్దు, నీరాక శుభము కాదు) నీ దారి భత్యం పాపపు సొమ్ముతో కూడి ఉంది. నీ దారి ఖర్చులు తప్పుడివే, నీ హజ్ అశుభము.

5. హాజి ఇతరుల సొమ్మును ఆశించనే కూడదు. వారిని అడుగుట మానేసి తనకున్న సొమ్ముతో శుభకార్యము నిర్వహించవలెను. ఈ విషయము మన ప్రవక్త గారి ద్వారా ఇలా తెలిసింది.

"من يستعفف يعفه الله ومن يستغن يغنه الله"

ఉన్నంతలోనే సర్దుకునే వానికి అల్లాహ్ తోడ్పడతాడు, పరుల సొమ్ము ఆశించని వ్యక్తికి ధనభాగ్యము, దైవము నుంచి శుభము కలుగును.

لا يزال رجل يسأل الناس حتى يأتى يوم القيامة و ليس فى وجهه مزعة لحم"

దైవప్రవక్త గారు ఇలా సెలవిచ్చారు: "ఎల్లప్పుడు ప్రజల వద్దనున్న సొమ్ము (భిక్షము) అడిగేవాడు ప్రళయదినాన అతని ముఖముపై మాంసం ముక్కే లేకుండా (భయంకర రూపమున) ప్రత్యక్షమవును.

6. హాజి తన హజ్, ఉమ్రాలు అల్లాహ్ కొరకే అని భావించవలెను. దాని ద్వారా పరలోక సౌభాగ్యాలు ఆశించవలెను. పుణ్యక్షేత్రాలు, పవిత్ర-స్థలాలలోని పుణ్యకార్యాల నిర్వహణతో అల్లాహ్ దగ్గరకు చేరవలెను. ఎలాంటి ప్రపంచ భావాలు, లాభాలు హజ్ ద్వారా కోరకూడదు. దీని వలన గర్వపడడం, పేరు ప్రతిష్ఠలు కోరనేకూడదు. ఎందుకంటే ఇలాంటి అక్కరకురాని పనులతో చేసింది వృధా అయ్యే అవకాశముంది, దైవ అంగీకారానికి దూరమవడానికి కారణమవును.

ఇందుకు సంబంధించిన ఈ దైవ వ్యాఖ్యలు గమనించండి.

(من كان يريد الحياة الدنيا وزينتها نوف اليهم أعمالهم فيها وهم فيها لا يبخسون أولئك الذين ليس لهم فى الآخرة إلا النار و حبط ما صنعوا فيها و باطل ماكانوا يعملون ) (١)

(తన ప్రార్థనతో) ప్రపంచ, జీవిత (ఐశ్వర్యాలు) దాని అందచందాలు కోరుకునే వ్యక్తికి అక్కడనే ఏ కొరతా లేకుండా పూర్తి ఫలితాలు ప్రసాదిస్తాము. ఇక వీరికి ప్రళయంలో నరకం తప్ప మరేమి లభించదు. వారు చేసినదంతా వృధా, మరి వారి కర్తవ్యాలన్నీ విఫలమే!

(من كان يريد العاجلة عجلنا له فيها ما نشاء لمن نريد ثم جعلنا له جهنم يصلاها مذموماً مدحوراً و من أراد الآخرة و سعى لها سعيها وهو مؤمن فاولئك كان سعيهم مشكوراً )

(తన పుణ్యకార్య ఫలితముగా) ప్రపంచమే కోరుకున్న వ్యక్తికి అక్కడనే తక్షణమే మా ఇష్టప్రకారము ఫలితాన్ని ప్రసాదిస్తాము. తరువాత వాడికి నరక [illegible] తల దించుకుని హీనంగా వాడు అందులో ప్రవేశించును.

మరెవరైనా పరలోక ఫలితాన్ని ఆశించి అక్కడ నుంచి ఫలితం దక్కడానికి [illegible] మోమిన్ (విశ్వాసి), ఇలాంటి వ్యక్తుల ప్రయత్నమే ఫలించును.



ఒక సహీహ్ హదీసు ద్వారా మనకు ఇలా తెలుస్తున్నది. హజ్రత్ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా (అల్లాహుత ఆలా) ఇలా చెప్పారు:

" أنا أغنى الشركاء عن الشرك من عمل عملاً أشرك معى فيه غيرى تركته و شركه"

(ప్రేమ) ఆరాధనలో భాగాన్ని అసహ్యించుకునే భాగస్తులలో పెద్ద అసహ్యం కలిగినవాణ్ణి నేను.

మీలో ఎవరైనా నా కొరకు పుణ్యకార్యము తలపెట్టి, మరెవరినైనా సాటి కల్పించినచో వానిని, వాని సాటిని వదిలివేయుదును (ధిక్కరించెదను).

7. ఈ పుణ్య ప్రయాణంలో అతను మంచి నేస్తము, సహవాసము కోరవలెను. దైవభక్తి, మత జ్ఞానము కలవారి వెంట వుండాలి. పాపాత్ములకు, నీచులకు దూరంగా ఉండవలెను.

8. మతాచారంగా హజ్, ఉమ్రాల విధానం నేర్చుకొనుట వాని బాధ్యతలు, తెలియని విషయాలు అడిగి తెలుసుకోవలెను. దీని వలన మత స్వభావము కలుగును.

9. సవారి చేస్తున్న జంతువు కాని, ప్రయాణ వాహనాలు ఎక్కినప్పుడు - బిస్మిల్లాహ్ అనుట. ఆ మహానుభావుణ్ణి పొగుడుట హాజికి శ్రేయస్కరం. తరువాత మూడుసార్లు- అల్లాహు అక్బర్ (అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు) అని ఈ దువా చదువవలెను.

(سبحان الذى سخرلنا هذا و ما كناله مقرنين و انا الى ربنا لمنقلبون)

మనకు ఈ భాగ్యము ప్రసాదించిన ప్రభువు గొప్పతనాన్ని చాటిచెప్పుచున్నాను. ఈ భాగ్యానికి మనం అర్హులము కాము. మనందరం మన ప్రభువు సన్నిధికే చేరుకునే వాళ్ళము.

" اللهم انى أسألك فى سفرى هذا البر و التقوى . ومن العمل ما ترضى . اللهم هون علينا سفرنا هذا و اطوعنا بعده اللهم أنت الصاحب فى السفر و الخليفة فى الاهل اللهم انى اعوذبك من وعثاء السفر و كآبة المنظر و سوء المنقلب فى المال و الأهل "

ఓ అల్లాహ్! నా ఈ ప్రయాణంలో నేను నాకిష్టమైన పని, మంచి బుద్ధి, దైవభక్తి కోరుచున్నాను. ఓ అల్లాహ్! మా ఈ ప్రయాణాన్ని అనుకూలంగా

(సౌకర్యంగా) జరిగేటట్లు చేయుము. మా కొరకు దూర తీరాలను దగ్గరగా చేయుము, ఓ అల్లాహ్! నీవే మా ప్రయాణ స్నేహితుడివి, మా ఇంటిలో మిగిలివున్న వారికి నీవే దిక్కు నీవే అండ (నీవు తప్ప) వారికి మరేతోడు లేదు.

ఓ ప్రభూ! ఈ ప్రయాణ కఠిన విషయాల నుండి, చెడు దృశ్యాల నుంచి రక్షణ కోరుకొనుచున్నాము. నా ధనధాన్యాలు, భార్యాబిడ్డలు ఎలాంటి ఆపదల పాలుకాకుండా కాపాడుము.

ఇలా మన ప్రవక్త గారు దుఆ చేసినట్లు ఋజువైనది. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజియల్లాహు అన్హు) గారు ప్రకటించగా ఇమాం ముస్లిం (హదీసు గ్రంథకర్త) తన ప్రఖ్యాతి గాంచిన గ్రంథంలో లిఖించారు.

10. ఈ పుణ్య ప్రయాణంలో అల్లాహ్ జపం (జిక్ర్) పాపక్షమాపణ, దుఆలు (వేడుకొనుట) ఎక్కువగా జరుగవలెను. అలాగే దివ్యఖురాను పఠించుట, దాని అర్థాలను గమనించుటలో సమయం గడపవలెను. ప్రతి పూట నమాజు సక్రమంగా చేసుకొనవలెను. అనవసరంగా మాటలాడకుండా, అక్కరకు రాని విషయాలకు దూరముగా నుండవలెను. నవ్వులాటలో విలువైన సమయాన్ని వృధా చేయరాదు. అబద్ధాలు, చాడీలు, గీబత్ (మనిషి వెనుక అతనిని కించపర్చడం) వంటి దురలవాట్లు, చెడు వ్యాఖ్యలు నోటిపై రానీయకూడదు. తన మిత్రులు, సహవాసులు మరి ఇతర ముస్లిం సహోదరులను ఎగతాళి చేయరాదు.

11. తన అనుచరులకు వీలైనంత మేలు చేయవలెను. వారికి ఎలాంటి హాని కలిగించకుండా మసలుకోవలెను. మంచిని వారికి తెలుపవలెను. చెడు విషయాలు తెలిపి వారిని హెచ్చరించవలెను. ఈ గుణపాఠాలు వీలైనంత మంచి పద్ధతి, తీయని మాటలతో తలపెట్టవలెను.

✧✧✧



### మూడవ భాగం

## హజ్, ఉమ్రాలకు ముందు చేయవలసిన పనులు

హజ్ చేయువాడు మీఖాత్ ప్రదేశానికి చేరి స్నానము చేసి అత్తరు, సువాసనలు ఉపయోగించడము శ్రేయస్కరము. ఇహ్రాంకు ముందు కట్టుబట్టలు తీసి దైవప్రవక్త గారు స్నానము చేసారని హదీసు ద్వారా ఋజువైనది. హదీసు గ్రంథకర్తలు 'బుఖారి, ముస్లిం' గారు కలసి ప్రకటించిన హదీసు : హజరత్ ఆయిషా (రజియల్లాహు అన్హా) ద్వారా ఋజువైనది. ఆమె ఇలా వివరించారు.

'రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఇహ్రాం కట్టుకోకముందే ఆయన దుస్తులపై అత్తరు రాస్తూ వుండేదాన్ని, అలాగే ఆయన (జుల్ హజ్) 10వ తేదీన హజ్ కార్యాలు నిర్వహించి ఇహ్రాం దుస్తులు తీసి కుట్టుబట్టలు ధరించి బైతుల్లా తవాఫ్ చేయకముందే సువాసనలు అత్తరు వగైరాలు రాసేదానిని.

ముస్లిముల మాత బీబీ ఆయిషా గారు హజ్ (ధర్మయాత్ర)లో ఉమ్రా చేయ సంకల్పించినపుడు నెలతప్పారు. అప్పుడు ఇహ్రాం స్నానమాడి హజ్ కొరకు సంకల్పించమని ప్రవక్త గారు ఆమెకు ఆజ్ఞాపించారు. బీబీ అస్మా బిన్తె ఉమైస్ గారు జుల్ హులేఫా అనే ప్రదేశములో ప్రసవించినపుడు స్నానమాడి ముట్టు రక్తము విసర్జించు చోట బట్ట గట్టిగా చుట్టి ఇహ్రాం కట్టుకోమని రసూలుల్లా వారు ఆజ్ఞాపించారు.

కావున నెల తప్పిన స్త్రీ కాని మరి ముట్టు (ప్రసవించిన) స్త్రీ మీఖాత్ చేరుకుంటే వారు స్నానము చేసి, అందరితో సమానంగా ఇహ్రాం కట్టుకోవలెను. హజ్ చేయు వ్యక్తి చేసే పనులన్నీ ఆమె కూడా చేయవచ్చును. కాని కాబతుల్లా చుట్టూ తవాఫ్ మాత్రం చేయకూడదు. హజరత్ ఆయిషా, అస్మాగార్లకు ఇలా చేయమని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఆజ్ఞాపించిన విషయం ఇదివరకు మీకు తెలిపాము. ఇహ్రాంకు ముందు హజ్ చేయు వ్యక్తి మీసాలు, గోర్లు, చంకలు, స్త్రీ పురుషులు తమ మర్మాంగాల వద్దనున్న వెంట్రుకలు తీసివేయడము శ్రేయస్కరమైనది. ఇహ్రాంతో ఉన్నప్పుడు ఈ పనులు చేయరాదు.

పైన వ్రాయబడ్డ పనులు ముస్లిములందరు ఎల్లప్పుడు చేస్తూ ఉండటం ఇస్లాం పద్ధతిగా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు తెలిపారు. అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ద్వారా బుఖారి, ముస్లింల హదీసు గ్రంథాలలో నిరూపించబడ్డ దివ్యప్రవక్త గారి ఆదేశము ఇలాగున్నది.

" الفطرة خمس الختان و الاستحداد و قص الشارب و قلم الأظفار و نتف الآباط"

**ఐదు జీవన లక్షణాలు కలవు.**

1. ఒడుగులు (ఖత్నా) చేయించుకొనుట.
2. గుప్త స్థానములలో గల వెంట్రుకలు తొలగించుట.
3. మీసాలు కత్తిరించుట.
4. గోర్లు కత్తిరించుట
5. చంకల్లో గల వెంట్రుకలు తీసివేయుట.

సహీహ్ ముస్లిం అనే గ్రంథములో పేర్కొన్న అనస్ (రజియల్లాహు అన్హు) తెలిపిన హదీసు అనువాదము ఇలా ఉన్నది. మీసాలు చిన్నవిగా చేయుట, గోర్లు కత్తిరించుట, చంకల్లోని వెంట్రుకలు పెరుకుట, స్త్రీ పురుషులు తమ మర్మాంగాల వద్దగల వెంట్రుకలు గొరుగుట వంటి పనులకు (వ్యవధి) కాల పరిమితి నిర్ణయించబడ్డది.

ఈ హదీసు నసాయి గ్రంథములో కూడా కలదు. కాని అందులోని పదాలు ఇవి:

وقت لنا رسول الله صلى الله عليه وسلم۔

ఈ పనులకు రుసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గడువులు నిర్ణయించారు. ఇదే పదాలతో ఈ హదీసు ముస్నద్ అహ్మద్, సునన్ అబూ దావూద్, తిర్మిజి షరీఫ్‌లలో కూడా కలదు.

ఇహ్రాంకు ముందు తల వెంట్రుకలు తీయమని స్త్రీ పురుషులలో ఎవరికి ఆజ్ఞాపించలేదు.

ఎట్టి పరిస్థితిలోను గడ్డము గొరుగుట, లేక చిన్నదిగా చేయుట నిషేధించబడినది. అయితే గడ్డముపై మొలుచు వెంట్రుకలను గొరగనే కూడదు. అసలు దానిని ముట్టనే కూడదు. పూర్తిగా వదిలివేయవలెను. బుఖారి, ముస్లిం హదీసు గ్రంథాలలో అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజియల్లాహు అన్హుమా) గారు ఉల్లేఖిత హదీసు ఇలా కలదు. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఆజ్ఞాపించారు.

"خالفوا المشركين وفّروا اللحى و أحفوا الشوارب"



ముష్రికీన్ (బహుదైవారాధకులను) తిరస్కరించండి. గడ్డాలను పెంచేయండి, మీసాలు చిన్నవిగా చేయండి.

హజ్రత్ ముస్లిం (రహిమహుల్లాహ్) తన పవిత్ర హదీసు గ్రంథంలో అబూహురైరా (రజియల్లాహు అన్హు) ద్వారా ప్రకటించిన హదీసులో, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా అన్నారు.

" جزوا الشوارب و أرخوا اللحى خالفوا المجوس"

మీసాలు కత్తిరించండి, గడ్డాలు పెంచండి, దీని ద్వారా మజూస్ (అగ్ని పూజకుల) పరివర్తనను ఖండించండి.

కాని ఈ కాలం తీరు బాగా మారి పెద్ద కష్టమైపోయింది. చాలా మంది రసూలుల్లాహ్ సున్నత్ (పద్ధతి)ని తిరస్కరించుచున్నారు. తమ గడ్డాలను గొరిగివేసి కాఫిర్లు మరియు స్త్రీలతో సమానంగా కలిసిపోయి వారిని ఆహ్లాదకరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి చదువు సంస్కారమున్న వారిలో బాగా ముదిరింది. దీనికి అల్లానే దిక్కు ( "انا لله و انا اليه راجعون" ) ఆయనే మన ముస్లిములందరికి దారి చూపవలెను. ఈ మంచి పద్ధతులను పాటించమని అందరిని ఆహ్వానించవలెను. ఇందుకు చాలా మంది విరక్తి చెందినను, దైవ సందేశము వారికి తెలుపవలెను. మనందరికి ఆయనే దిక్కు, గొప్ప అండ, ఏ శక్తియు అల్లాహ్ కంటే మించిపోదు. ఆయనే గొప్ప, ఆ మహానుభావుడే ఘనుడు.

## ఇహ్రాం ధరించుట

**ఇహ్రాం దుస్తులు ధరంచుట, తదితర పనులు :**

మగవారు పంచె, కండువలు ధరించవలెను. అవి రెండు కుట్టని వస్త్రాలు, తెల్లగా పరిశుభ్రంగా ఉండుట సమంసజము. ఇహ్రాం పరిస్థితిలో చెప్పులు ధరించడము శ్రేయస్కరము.

ఇందుకు ఆధారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి హదీసు:

"وليحرم أحدكم فى ازار و رداء ونعلين" (١)

మీలోని ప్రతి ఒక్కరు ఒక పంచె, దుప్పటి, చెప్పులు ధరించి ఇహ్రాం నియమాలు పూర్తిచేయాలి.

1. ముస్నద్ అహ్మద్

స్త్రీల ఇహ్రాం దుస్తుల విషయంలో ఎలాంటి నిబంధనలు లేవు. ఆమె నలుపు, ఆకుపచ్చ వగైరా ఏ రంగు బట్టనైనా ధరించవచ్చును. కాని పురుషుల దుస్తుల పోలికలుండ కూడదు.

కాని కొందరు అమాయక ప్రజలు స్త్రీలు నలుపు, ఆకుపచ్చ రంగులు మాత్రమే ఇహ్రాం సమయాన ధరించవలెనని అనుకున్న మాటలు నిజము కావు.

స్నానము, పరిశుభ్రత తరువాత ఇహ్రాం నియమాలు పూర్తి చేసుకొనిన తరువాత చేయబోవు ఉమ్రా, హజ్‌ను సంకల్పించవలెను. అందుకు మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి సందేశం ఇలాగున్నది.

"انما الأعمال بالنيات و انما لكل امرىءٍ مانوى"

మానవ పనులు, సంకల్పాలు చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటాయి. ప్రతి వానికి తన సంకల్పం మేరకు ఫలితం లభించును.

ఈ హజ్, ఉమ్రా సంకల్పాలు అక్షర రూపములో ఉండుట మత సిద్ధాంతము. ఉమ్రా చేయదలిస్తే "لبيك عمرة" (లబ్బైకవుమ్రహ్) లేక اللهم لبيك عمرة (అల్లాహుమ్మ లబ్బైక్ ఉమ్రా) అని పలుకవలెను.

హజ్ చేయదలిస్తే లబ్బైక్ హజ్జం లేక అల్లాహుమ్మ లబ్బైక్ హజ్జం "لبيك حجاً أو "اللهم لبيك حجاً" అని పలుకవలెను. ఎందుకంటే మన ప్రవక్త గారు ఇలా చేసినట్లు ఋజువైనది.

జంతువు మీద స్వారి చేసి లేక వాహనము మీద కూర్చున్నప్పుడు లబ్బైక్ ఉమ్రా లేక హజ్ అని పలుకడం మంచిదని భావించబడినది. ఎందుకనగా - రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తన గుర్రము లేక ఒంటె వీపుపై కూర్చుని అది వెళ్ళడానికి సిద్ధపడినప్పుడు ఆ మహానుభావుడు లబ్బైక్ పదాలు చదివి తన హజ్, ఉమ్రా శుభకార్యములు ప్రారంభించారు. ఇదే సమంజసమని మత విద్వాంసులు అంగీకరించారు.

**ఒక ముఖ్య విషయము ఏమిటంటే,** హజ్, ఉమ్రాల కొరకు ఇహ్రాం సందర్భము తప్ప నియ్యత్ (సంకల్పాన్ని) నోటి పదాలతో పలుకకూడదని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) పేర్కొన్నారు.

మిగిలిన ఆరాధనలు, నమాజు, కాబా చుట్టూ తవాఫ్ వగైరాల కొరకు నోటి పదాలతో సంకల్పించరాదనే పటిష్ఠమైన సిద్ధాంతము కలదు. కావున నేను ఈ పద్ధతి మేరకు ఇన్ని రకాతులు, ఇన్ని సిద్ధాంతాలతో (ఈ) రీతిగా నమాజు



సంకల్పించుచున్నాను. లేక ఈ విధంగా కాబా చుట్టు తవాఫ్ చేయుచున్నానని నోటి పదాలతో సంకల్పాన్ని పలుకనే కూడదు. ఇవి బిద్‌ఆత్ (కొత్తపద్ధతులు, సృష్టించబడ్డ పనులు) ఇస్లాం విరుద్ధవిషయాలు ఘోర సాపాలకు దారితీస్తాయి.

ఒకవేళ ఏదైనా పుణ్యపని సంకల్పాన్ని నోటి పదాలతో పఠించే సిద్ధాంతము ఉంటే మన ప్రవక్తగారే ఈవిధమైన సందేశాలు మనకందించేవారు. దీని ప్రకారంగా ఆయనే చేసి పలికి నిరూపించేవారు. దాని ప్రకారంగా ధర్మవేత్తలైన ఉలమాలు, ఉమ్మతీయులు నడుచుకున్నట్లు ఋజువు వుండేది కదా?!

ఓ సహోదరా! సంకల్పాలు, హృదయ నిర్ణయాలు, వాటిని నోటితో పలుకమని ప్రవక్తగారు కాని ఆయన అనుచరులు కాని తెలుపలేదు. ఈ విధంగా వారు చేసినట్లు ఆధారాలు కూడా లేవు. కనుక ఆ పని బిద్‌అత్ అనబడుతుందనీ దీని పట్ల ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఇలా వివరించారు.

وشرالأمور محدثاتها وكل بدعة ضلالة" (صحيح مسلم)

పనులలోకెల్లా అతి చెడ్డది, కొత్తగా నియమింపబడ్డది. మతంలో ప్రతికొత్తది మార్గభ్రష్టము (దుర్మార్గము).

✧✧✧

నాలుగవ భాగము

# మీఖాత్ల వివరణ

# فصل فى المواقيت

హజ్, ఉమ్రా కొరకు ఇహ్రాం సరిహద్దులు మవాఖీత్ అనబడతాయి. ప్రపంచ పలుదేశాలనుంచి వచ్చువారికి: ఇస్లాం 5 ప్రదేశాలను మీఖాత్‌గా నియమించింది.

1. మదీనా నివాసులు లేక అక్కడనుంచి వెళ్ళువారికి మీఖాతు "జుల్‌హులైఫా" దాని ప్రస్తుత పేరు అబ్యారుఅలి!

2. రెండవ ప్రదేశము:అల్‌జుహ్ఫా (Al Johfa) అది సిరియా, లెబనాన్, పాలస్తీనా, జోర్డాన్, తదితర రాజ్యాల నుండి వచ్చువారికి మీఖాతుగా ఇస్లాం నియమించినది. జుహఫా అనేది రాబిగ్ (Rabigh)దగ్గర ఒక పాడుపడిన పల్లెటూరు, అందుకు ఇప్పుడు ప్రజలు రాబిగ్ నుండి ఇహ్రాం కట్టుకుంటారు. ఇలా చేసిన వాడు మీఖాత్ నుండి ఇహ్రాం కట్టినట్లే ఎందుకంటే రాబిగ్ జుహ్ఫాకు చాలా దూరము లేదు.

3. ఖర్నుల్ మనాజిల్ అది సౌదియా ప్రదేశం, నజ్ద్ (రియాద్, చుట్టుప్రక్కల ప్రదేశాలు) నుండి వచ్చువారికి మీఖాత్. ప్రస్తుతం ఆ ప్రదేశాన్ని "అస్‌సైల్" అని అంటారు.

4. యలంలం (Yalamlam) అది యమన్ నుండి లేక అటువైపు నుండి వచ్చువారికి మీఖాత్.

5. జాతు ఇర్ఖ, ఇరాఖ్ లేక ఆవైపు నుండి వచ్చువారికి ఇది మీఖాత్ సరిహద్దు.

ఈ ఐదు మీఖాత్ సరిహద్దులు రసూలుల్లాహ్ గారు నియమించినవి. హజ్, ఉమ్రాలను దృష్టినందుంచుకొని ఆ ప్రదేశ వాసులకు లేక ఆవైపునుండి వచ్చు బాటసారులకు ఇహ్రాం సరిహద్దులు ఇవి. వాటిని దాటడము చట్టవిరుద్ధము. ఆకాశం, నీరు, భూమి, అన్ని మార్గాలు సమానమే. వారు నిలిచి ఇహ్రాం కట్టుకోకుండా ఆ ప్రదేశాలు దాటనేకూడదు సుమా!

1. ఇందుకు అధారం : రసూలుల్లాహ్ గారి ఈ సందేశం.

"هن لهن ولمن أتى عليهن من غير أهلهن ممّن
أراد الحج و العمرة"



పైన పేర్కొన్న ప్రదేశాలు ఆ పూర్ల నివాసులు, మరి ఆ దిక్కులనుంచి హజ్, ఉమ్రాలకు వచ్చువారి మీఖాతులు.

అయితే ఆ ప్రయాణీకుల ఉద్దేశ్యం - హజ్ ఉమ్రాకాక మరోపనికి వెళ్ళేటట్లయితే - ఈ చట్టం వారికి వర్తించదు.

హజ్ లేక ఉమ్రా చేయతలచి ఆకాశదారిన మక్కా ప్రయాణించబోయే వ్యక్తికి ఒక మంచి సలహా ఏమిటంటే ఆ విమానమెక్కక ముందు ఇహ్రాం కొరకు స్నానాలు తదుపరి పనులు చేయాలి. విమానము మీఖాత్ దగ్గరైనప్పుడు ఇహ్రాం వస్త్రాలు ధరించి గడువు ఎక్కువవున్నచో ఉమ్రా కొరకు లబ్బైక్ పలకవలెను. వ్యవధి (సమయము) లేకున్నచో హజ్ కొరకే ఇహ్రాం కట్టుకుని లబ్బైక్ అని చెప్పవలెను.

ఒకవేళ ఇహ్రాం దుస్తులు విమాన ప్రదేశము లేక మీఖాత్ రాకముందే ధరించినా అభ్యంతరం లేదు. కాని ఇహ్రాం సంకల్పం, లబ్బైక్ చెప్పడము మీఖాత్ దగ్గర లేక సరి ప్రదేశముననే జరుగవలెను. ఎందుకనగా - ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మీఖాత్ నుంచే ఇహ్రాం సంకల్పం చేశారు. మిగతా అన్ని మతాచారాల ప్రకారం ఈ విషయంలో కూడా ప్రవక్తగారి అడుగుజాడలలో నడుచుకోవడం సమంజసము. దానికి ఈ ప్రకారం దైవ వాక్యము కలదు.

"لقد كان لكم فى رسول الله أسوة حسنة" (١)

మీ అందరికి రసూలుల్లాహ్ వ్యక్తిత్వము (పరివర్తన)లో మంచి ఆదర్శము కలదు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు కూడా హజ్జతుల్ విదా (వీడ్కోలు హజ్) సందర్భాన ఇలా తెలిపారు.

"خذوا عنى مناسككم (٢)

మీ హజ్, ఉమ్రా కార్యక్రమాలు నన్ను అడిగి (చూసి) తెలుసుకోండి.

హజ్, ఉమ్రా కాక వర్తకం, మరే వృత్తి లేక చేతిపని వగైరా కొరకు మక్కా వెళ్ళేవారిపై ఇహ్రాం నిబంధనలు లేవు. అట్టివారు - ఇహ్రాం లేక మీఖాత్ దాటవచ్చు. ఎలాంటి అభ్యంతరం లేదు. ఇందులో ప్రజలపై దేవుని కరుణాజాలాన్ని గమనించండి. వారి సౌకర్యాలననుసరించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపవలెను. అన్ని పొగడ్తలు ఆయనకే చెల్లును! దీని ప్రకారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి

(1) అల్ అహ్జాబ్: 21, (2) సహీహ్ ముస్లిం షరీఫ్, ముస్నదె అహ్మద్, సునన్ అబూదావూద్.

వసల్లం)గారు కూడా ఒకసారి ఇహ్రాం లేకుండా మక్కా ప్రవేశించారు. ఫతహ్ మక్కా (మక్కాపై విజయం సాధించిన) సంవత్సరం తన పోరాటం దుస్తులతో మక్కాను వశపరుచుకునేందుకు, అక్కడున్న శిలలు ఖండించి నాశనము చేయడానికి ప్రవేశించారు. ఆ సమయంలో హజ్, ఉమ్రా ఉద్దేశ్యము ఆయనకు లేదు.

మీఖాత్‌కు, మక్కా షరీఫ్‌కు మధ్యనున్న (జిద్దా, ఉమ్ముస్సలం, బహ్రా, షరాయి, బద్ర్, మస్తూరా వగైరా) ప్రదేశాల వారు మీఖాత్ (నియమింపబడ్డ ప్రదేశాల)కు వెళ్ళనవసరం లేదు. వారి నివాసస్థలాల నుంచే హజ్ లేక ఉమ్రా సంకల్పంతో ఇహ్రాం కట్టుకొనవచ్చును.

కాని ఒక వ్యక్తికి మీఖాత్ అవతల ఒక నివాసం, ఇవతల మరో నివాసం ఉన్నచో అతను మీఖాత్‌కు వెళ్లి ఇహ్రాం కట్టుకురావచ్చును. లేక ఇవతల వున్న నివాస ప్రదేశం నుంచే ఇహ్రాం కట్టుకొనవచ్చును. ఇందుకు ఆధారము దివ్య ప్రవక్తగారి ఈ సందేశము.

"و من كان دون ذلك فمهله من أهله ' حتى أهل مكة يهلون من مكة"

ఈ మీఖాత్ ప్రదేశాలలో ఉన్నవారు మరి మక్కా నివాసులు తమతమ నివాస స్థలాల నుంచే (హజ్, ఉమ్రాల) సంకల్పం చేయవచ్చును. (బుఖారి ముస్లిం)

హరమె మక్కా (పవిత్ర) సరిహద్దులో గల వ్యక్తి (యాత్రికుడు) హిల్ హద్దుకు వెళ్లి ఉమ్రా సంకల్పంతో ఇహ్రాం కట్టుకుని తిరిగి మక్కా హరం సరిహద్దుకు తిరిగిరావలెను. మాతృమూర్తి బీబి ఆయిషా (రజియల్లాహు అన్‌హుమా) గారికి ఇలాంటి అవసరమొచ్చినపుడు - అవతల సరిహద్దులో గల అత్తన్‌ఈమ్ నుంచి ఉమ్రా కొరకు, ఇహ్రాం కట్టుకుని రమ్మని ఆమెతో ఆమె సహోదరుడు అబ్దుల్ రహ్మాన్‌కు ఆజ్ఞాపించి ప్రవక్తగారు పంపారు. ఈ హదీసు ప్రకారంగా ధర్మయాత్రికుడు మక్కా హరమ్[1] నుంచి కాకుండా "హిల్" ప్రదేశం నుంచి ఉమ్రా కట్టుకు రావలెను. కాని హజ్ రోజులలో హజ్ ఇహ్రాం మక్కాలోని తమ నివాస స్థలాల నుండి హజ్ ఇహ్రాం కట్టవలెను. ఉమ్రా కొరకు మక్కా బైటనుంచి ఇహ్రాం కట్టుకొనిరావలెను. అందుకే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు మక్కా నగరానికి బైట హలాల్ ప్రదేశం నుంచి ఇహ్రాం కట్టుకురమ్మని ఆజ్ఞాపించారు. ఈ సూక్తి (మస్లా)పై మతగురువులందరూ ఏకీభవించారు.

1. హరం అంటే పవిత్ర ప్రదేశం. అచ్చట గల ప్రదేశాన్ని గౌరవించఢం దేవుని నియమము. అక్కడున్న మానవ, జంతు, వృక్షాలకు ఎలాంటి హాని కలిగించరాదు. ఈ ప్రత్యేకత మదీనా షరీఫ్‌కు కూడా కలదు. ఇలాంటి ప్రదేశాన్ని తప్ప వేరె ప్రదేశాన్ని అల్ హిల్ అంటారు.



కొందరు యాత్రికులు తమ హజ్ తరువాత "తన్‌ఈం" "జియిరానా" అనే ప్రదేశానికి వెళ్ళి ఉమ్రా కట్టుకుని కాబతుల్లాకు తిరిగి వచ్చి అనేక ఉమ్రాలు చేస్తూవుంటారు. ఇది ఇస్లాం వ్యతిరేక సాధన, ఇలా చేయకూడదని ఎన్నోమత ఆధారాలు కలవు. కాని ఆయిషా (రజియల్లాహు అన్‌హుమా)తమ హజ్ తరువాత "తన్‌ఈం" నుంచి ఉమ్రా ఇహ్రాంతో తిరిగివచ్చి ఉమ్రా చేయుటకు ప్రవక్తగారే ఆమెకు అనుమతి ప్రసాదించారు. ఎందుకంటె ఆమె తొలిసారిగా మక్కా వచ్చినప్పుడు నెలతప్పినందున ఉమ్రా చేయలేకపోయారు.

ఈ ప్రకారముగా ఆమెకు రెండు ఉమ్రాలు లభ్యమయ్యాయి. ఒకటి తమ హజ్‌తో కూడినది, మరొకటి ప్రత్యేకంగా చేసినది.

కావున ముస్లింల తల్లి బీబి ఆయిషా పరిస్థితిలో ఉన్న స్త్రీ హజ్ తరువాత ఉమ్రా చేయవచ్చునని ఇందుకు ఎలాంటి అభ్యంతరం ఉండదని చాలా ఆధారాలు కలవు.

కాని హజ్‌కు వచ్చిన యాత్రికులందరు హజ్ తరువాత మళ్ళీ మళ్ళీ ఉమ్రాలు చేయడంవలన అందరికి కష్టము వాటిల్లే అవకాశము కలదు. దీనివలన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పద్ధతికి ఎదురు తిరగడమేకాక, దారిలో ఆపదలు, క్లిష్టపరిస్థితులు ఏర్పడతాయి.

అల్లాహుతాల మనందరికి శ్రేయస్కరమార్గాన్ని ప్రసాదించవలెను.

✧✧✧

## ఐదవ భాగము

# ఉమ్రా, హజ్ విశేషాలు

మక్కా షరీఫ్‌కు ముందు యాత్రికులు మీఖాత్ ప్రదేశం చేరునపుడు వారికి రెండు రీతులు వర్తిస్తాయి.

1. హజ్ సీజన్ (షవ్వాల్, జుల్‌ఖాదా, జుల్‌హజ్) మినహా షాబాన్, రమ్‌జాన్ వగైరా మాసాలలో మక్కాషరీఫ్ వచ్చువారు. ఇలాంటివారు ఉమ్రా సంకల్పంతో ఇహ్రాం దుస్తులు ధరించి లబ్బైక్ ఉమ్రాహ్ అని చెప్పి తరువాత రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చేసిన పద్ధతి ప్రకారంతో లబైక్ అనే శ్లోకాలు ఈ విధంగా చెప్పాలి.

"لبيك اللهم لبيك لبيك لا شريك لك لبيك ان الحمد
و النعمة لك و الملك لا شريك لك"

ఈ తల్‌బియా మరియు అల్లాహ్ పరిజ్ఞానముతో మక్కా ముకర్రమా, కాబతుల్లా షరీఫ్ చేరవలెను.

2. తరువాత తవాఫ్ (కాబతుల్లా చుట్టు ఏడుసార్లు తిరుగుట) ముగిసిన పిదప మఖామే ఇబ్రాహీం వెనుక రెండు రకాతులు నమాజు సలపవలెను.

3. మరల సఫా, మర్వా శిఖరాల మధ్య ఏడుసార్లు తిరగవలెను.

4. తలవెంట్రుకలు పూర్తిగా తీయించవలెను, లేక చిన్నవిగా చేయవలెను.

ఈ నియమాలన్నియు ఆచరించినచో ఉమ్రా పూర్తియగును.

ఇహ్రాం స్థితిలో చేయరాని పనులు ఇకపై చేయవచ్చును.

రెండవ రీతి: యాత్రికుడు హజ్ కాలంలో అనగా షవ్వాల్, జుల్‌ఖాదా, జుల్‌హజ్ రోజులలో మీఖాత్ చేరుకుంటే ఈ మూడు పద్ధతులలో ఏదో ఒకటి ఎన్నుకోవచ్చును.

1. హజ్ మాత్రం దీనిని ఇఫ్రాద్ అంటారు.
2. ఉమ్రహ్ మాత్రం
3. హజ్, ఉమ్రా కలిపి చేయడం.

హజరత్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హజ్జతుల్ విదా (ఆఖరు హజ్, వీడ్కోలు హజ్) ఆ హజ్ సందర్భమున జుల్‌ఖాదా నెలలో తమ అనుచరులకు ఈ 3 విధాల హజ్‌లలో ఏదో ఒకటి ఎన్నుకోమని ఆజ్ఞాపించారు.



కాని హది (ఖుర్బాని జంతువు) హాజి వెంట లేకుంటే ఉమ్రా ఇహ్రాం కట్టుకోవలెను. ఆపై హజ్ మినహా రోజులలో వచ్చి ఉమ్రా చేసినట్లు చేయవలెను. దీని గురించి ముందు పేజీలలో కొన్ని వివరాలున్నాయి.

ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఆసందర్భాన మక్కా షరీఫ్‌కు దగ్గరయ్యే కొద్దీ ఉమ్రా ఇహ్రాం కట్టుకోమని చెప్పారు. ఇదియే శ్రేయస్కరమైనదని ధృడపరిచారు. కావున వారు కాబతుల్లా తవాఫ్ చేసిరి. సఫా మర్వా శిఖరాల మధ్య అస్సయ్ (పరుగుతీసిరి) వెంట్రుకలు తీసి ఇహ్రాం దుస్తులు మార్చుకొనిరి. మరి ఎవరైతే తన వెంట హది (ఖుర్బాని జంతువు) ను తీసుకొచ్చారో వారిని ఇహ్రాం తీయకుండా అదే స్థితిలో జుల్‌హజ్ 10వ తారీఖు వరకు ఉండమన్నారు. ఎందుకంటే హదీ వెంటబెట్టుకొచ్చిన వ్యక్తి పద్ధతి ప్రకారంగా హజ్ మరియు ఉమ్రా కలిపిచేయాలి. ప్రవక్తగారు ఇలాగే చేసారు. ఒకవేళ హదీ వెంటబెట్టుకొచ్చిన వ్యక్తి తెలియక హజ్ ఇహ్రాం కట్టినట్లైతే తన ఇహ్రాం నియమము మీదే ఉండాలి 10వ తేదీన ఖుర్బాని పండుగ నాడు ఇహ్రాంను విప్పి వేయాలి.

ఈ ప్రకారంగా తెలిసిన విషయమేమిటంటే కేవలం హజ్‌కు ఇహ్రాం కట్టుకున్న వ్యక్తి లేక హజ్జు, ఉమ్రా కలిపిచేయువాడు అతని వెంట హదీ లేనిచో వారు ముందు ఉమ్రా సాధనాలను పూర్తి చేసికొని ఇహ్రాం వస్త్రాలు మార్చుకొన వచ్చును. హజ్ ఉమ్రా కొరకు బయలుదేరిన వ్యక్తి తన ఆశయాలు నెరవేరవేమోనని భయపడిన లేక అతను శత్రువు బెంగతో బాధపడు అవకాశముస్తే ఇహ్రాం కట్టే సమయంలో ఇలా చెప్పవలెను. నాకు ఆటంకాలు ఏర్పడినచో అట్టి ప్రదేశముననే ఇహ్రాం నుంచి బహిష్కరించుకొంటాను. దీనికి ఆధారం హజరత్ జుబాఅ బిన్త్ జుబైర్ (రజియల్లాహు అన్హా) గారు ప్రవక్తగారితో ఇలా మొరపెట్టుకొన్నారు. ఓ రసూలుల్లాహ్! నేను హజ్ చేయతలుచుకొన్నాను. కాని వ్యాధితో బాధపడుచున్నాను. (అందుకు మార్గమేమిటి?) అపుడు ప్రవక్తగారు ఆమెకు ఇలా సెలవిచ్చారు. నీవు హజ్ తలపెట్టునపుడు ఈ షరతుతో కూడిన సంకల్పము విధిస్తూ ఇలా చెప్పు, ఓ దేవా! నన్ను నీవు నిలిపివేయు చోటనే నా ఇహ్రాం తొలగించెదను.

(బుఖారి ముస్లిం)

محلي حيث حبستني

ఇలాంటి షరతు ప్రయోజనమేమిటంటే ధర్మ యాత్రికునికి వ్యాధి, శత్రువు వగైరాల ద్వారా ఆటంకాలు ఏర్పడిన చోటనే నిబంధనలకు దూరమవు అనుకూలము ఏర్పడును. వారికి ఆపై ఎలాంటి అభ్యంతరము ఉండదు.

అరవ భాగం

# బాలబాలికల హజ్, ఉమ్రాలు

యుక్తవయసురాని బాలబాలికలకు కూడా హజ్ నెరవేరును. (కాని పుణ్యము వారి తల్లిదండ్రులకు చెందును)

సహీహ్ ముస్లిం షరీఫ్‌లో గల హదీసు, హజరత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజియల్లాహు అన్‌హుమా) ప్రకటించారు. ఒక స్త్రీ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వైపున ఒక బిడ్డను ఎత్తి ఇలా ప్రశ్నించారు.

"يا رسول الله ألهذا حجّ؟"

ఓ రసూలుల్లాహ్! ఈ బిడ్డపై కూడా హజ్ కలదా?

అయన ఇలా సమాధానమిచ్చారు. "فقال ! نعم ولك أجر"

ఔను, దాని పుణ్యము నీకు చెందును!

సహీహ్ బుఖారీ షరీఫ్‌లో ఒక హదీసు కలదు. హజరత్ సాయిబ్ బిన్ యజీద్ (రజిఅల్లాహు అన్‌హు) గారు ఇలా చెప్పారు.

"حج بی مع رسول الله صلى الله عليه وسلم و أنا ابن سبع سنين"

హజరత్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వెంట నన్ను హజ్‌కు తీసుకువెళ్ళారు అప్పుడు నా వయసు 7 సం॥లు.

కాని వారి హజ్ బాధ్యత దీనితో తీరదు. అలాగే బానిస స్త్రీ పురుషులు హజ్ చేయవచ్చును. కాని వారిపై గల హజ్ భారము తీరదు.

హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి యల్లాహు అన్‌హు) వారి ద్వారా ఒక హదీసు నిరూపించబడింది. దివ్య ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలిపారు.

"أيما صبى حج ثم الحنث فعليه أن يحج حجة أخرى
و أيما عبدٍ حج ثم اعتق فعليه حجة أخرى (١)

---

1. ఈ హదీసు ఇమామ్ ఇబ్నె అబీషైబా తన ముసన్నఫ్‌లోను, మరి ఇమాం బైహఖీ తన సునన్‌లో ప్రకటిస్తూ దాని సనదు హసన్ (మంచిది అని) తెలియచేసారు.



ఏ ఒక్క పసిబిడ్డ హజ్ చేసినను, యుక్తవయస్సు వచ్చిన తరువాత మరలా హజ్ చేయవలెను.

అలాగే ఏ ఒక్క బానిస హజ్ చేసిన వారి బానిసత్వం తొలగినచో మరో హజ్ చేయు బాధ్యత వారిపై కలదు.

బిడ్డ బాల్య వయసులో ఉన్నచో (తల్లిదండ్రులు, పాలకుడు)వాడికి ఇహ్రాం దుస్తులు తొడిగి లబ్బైక్ శ్లోకాలు పఠించవలెను. ఆ బిడ్డకు కూడా పెద్దవారితో సమానంగా ఇహ్రాం నిబంధనలు కలిగి ఉంటాయి. ఇలాగే పసిబాలికకూ వర్తించును.

వారి శరీరము మరియు ఇహ్రాం వస్త్రాలు తవాఫ్ చేయు సమయాన పరిశుభ్రముగా ఉండవలెను. తవాఫ్ నమాజ్ లాంటిది, అది నెరవేరాలంటే బట్టలు, శరీరం శుద్ధిగా ఉండాలి. బాల బాలికలు బుద్ధిమంతులైతే వారి(వలి) పెద్దల అనుమతితో వారంతకు వారే ఇహ్రాం కట్టుకొనవచ్చును. అప్పుడు స్నానం చేయుట అత్తరు సువాసనలు బట్టపై ఉపయోగించుటవంటి కార్యక్రమాలు పెద్దలతో సమానంగా స్వయంగా వారే నిర్వహించుకొనవచ్చును. వారి వలి (శ్రేయోభిలాషి, బిడ్డల భవిష్యత్తుకు కృషి చేయువాడు) తల్లితండ్రులు మరియు బంధువులు వారి తరపున వారి వలి జమరాత్ (షైతాను)కు గులకరాళ్ళు రువ్వడం వగైరా వంటి పనులు చేయవలెను. ఇవి కాక హజ్ ఇతర అంశాలు అంటే అరఫాత్ మైదానములో పగలంతా దైవ పరిజ్ఞానములో గడపడం ముజ్దలిఫాలో మరియు మినా సరిహద్దులలో రాత్రులు గడపడము (10వ తేది) హజ్ కొరకు తవాఫ్ సఅయ్ చేయుటవంటి తదితర హజ్ పనులు పిల్లలే స్వయంగా చేయవలెను. తవాఫ్ సఅయ్ వారితో సాధ్యముకానప్పుడు వారిని ఎత్తుకుని చేయవలెను. అప్పుడు వారి కొరకు తవాఫ్ ప్రత్యేకంగా చేయవలెను. వారికి చేయించు వ్యక్తులు తమ కోసము ప్రత్యేకముగా చేయవలెను. ఇద్దరికి ఒకేసారి కలిపిచేయడం అంత మంచిది కాదు. దీనితో మనసుకు శాంతి కలుగును. ఆరాధన విషయాల్లో జాగ్రత్త పడవలెను. ఇక తరువాత ఈ క్రింది హదీసును పాటించినట్లు అవుతుంది.

"دع ما يريبك الى ما لا يريبك"

నిన్ను సందేహ పరచు విషయాలను వదలుకుని మనసుకు నెమ్మది కలిగించు పనులు చేయాలి.

ఒకవేళ ఆ బిడ్డను మోసే భక్తుడు తన తరపున ఆ పిల్లవాని తరపున సంకల్పించినచో ఆకార్యము నెరవేరునని మత గురువులు ఆచరించినట్లు

ఆధారము కలదు. హజరత్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారిని బిడ్డ హజ్ గురించి అడిగినపుడు అతని కొరకు ప్రత్యేక హజ్ చేయమని అజ్ఞాపించలేదు. అదే తప్పదనే ఆసక్తి ఉంటే ఆ మహానుభావుడు ఆచరించేవారు! అల్లాహ్ (తఆలా)అనుగ్రహము అందరికి లభించవలెనని ప్రార్థన.

జ్ఞానము గల బాల బాలికలు తవాఫ్ కొరకు పెద్దలతో సమానంగా శరీరం శుద్ధపరచి వుజు వగైరా  చేసుకోవలెను. చిన్న వయస్సు బాల బాలికలు ఇహ్రాం దుస్తులు ధరింపచేయు బాధ్యత వారి తల్లితండ్రులపై లేదు. అలా చేసినచో అది నఫిల్ అవును. చేస్తే పుణ్యము, చేయకుంటే ఎలాంటి అభ్యంతరము లేదు. ఇంతకు మించి తెలిసిన విధాత అల్లాహ్ మాత్రమే!

✧✧✧



### ఏడవ భాగం

## ఇహ్రాం స్థితిలో చేయరాని పనులు

1. ఇహ్రాం కట్టుకున్న స్త్రీ పురుషులు తమ వెంట్రుకలు మరియు గోర్లు తీయరాదు. అత్తరు సువాసనలు రాసుకోరాదు.

2. పురుషుడు ఎలాంటి పరిస్థితిలోను కుట్టు కూర్పు వస్త్రాలు ధరించరాదు. ఉదాహరణకు చొక్కా, బనెను, పైజామా సాక్సులు వగైరా ధరించరాదు. ఒక వేళ పంచి దొరకనిచో పైజామా ధరించవలెను. అలాగే చెప్పులు దొరకనిచో మేజోల్లు (సాక్సులు) చింపకుండా తొడిగే అనుమతి కలదు. ఇందుకు ఆధారము ఇమాం బుఖారి ముస్లిములు ప్రకటించగా హజరత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజియల్లాహు అన్హు) తెలిపిన ఈ హదీసులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు.

"من لم يجد نعلينِ فليلبس الخفين ومن لم يجد ازارا فليلبس السراويل"

చెప్పులు లేని వ్యక్తి సాక్సులు (మేజోళ్ళు) ధరించవచ్చును. పంచి లేని వ్యక్తి సుర్వాల్ (పైజామా) ధరించవచ్చును.

ఇబ్నె ఉమర్ (రజియల్లాహ్ అన్హు) గారి హదీసు ద్వారా ఖుఫైన్ (మేజోళ్ళు) అవసరమైనచో కోసి తొడగమనే ఆజ్ఞ రద్దుచేయబడ్డది. కాని ఆయన హజ్ చేసినప్పుడు అరఫాత్ మైదానములో ప్రసంగించినపుడు ఇహ్రాం స్థితిలో మేజోడులు తొడగవచ్చును అని అనుమతి ఇచ్చారు. కాని అప్పుడు వాటిని కోసి తొడగమని ఆజ్ఞాపించలేదు.

ఇది ముఖ్యమైనచో  ఆ మహానుభావుడు ఈ విషయాన్ని వివరించేవారు. ఇదే మనకు లభించిన విద్య, ఆపై అల్లాహ్‌కే బాగా తెలుసును!

"والله أعلم"!

ఇహ్రాంలో ఉన్నప్పుడు పంచెను తాడుతో కాని నాడాతో కాని కట్టుకొన వచ్చును. ఇలా చేయకూడదని ఏ ఋజువు లేదు.

అలాగే అతను స్నానం చేయవచ్చును. తలను నీటితో కడుగవచ్చును. కాని ఈ పని అవసరమైనప్పుడే నెమ్మదిగా చేయవలెను. ఈ సమయంలో కొన్ని

తల వెంట్రుకలు ఊడినా అభ్యంతరం లేదు. ఇహ్రాంలో ఉన్న స్త్రీలు బుర్ఖా, నిఖాబ్ కట్టువస్త్రాలతో ముఖాన్ని కప్పుకోకూడదు. అలాగే రెండు చేతులు పైన బట్టతో కప్పుకొనరాదు. ఇందుకు ఆధారము హజరత్ బుఖారి (రహమతుల్లాహి అలైహి) గారు ప్రకటించిన ఈ ప్రవక్తగారి వాక్యం

" لا تنتقب المرأة ولا تلبس القفازين "

తన ముఖం మీద నఖాబ్ వేయరాదు. (ఖుఫ్ఫాజైన్) బట్టతో కప్పుకోరాదు. ఖుఫ్ఫాజైన్ అంటే పత్తి లేక ఉన్నితో చేతులు సైజు ప్రకారము అల్లిన, నేసిన వస్త్రాలు తప్ప ఏ కుట్టు వస్త్రాలనైనా ధరించవచ్చును. పర పురుషుల ముందు ఆమె ముఖముపై బట్ట వేయవచ్చును. హజరత్ ఆయిషా (రజియాల్లాహు అన్హుమా) ఇలా వివరించారు.

" كان الركبان يمرون بنا ونحن مع رسول الله صلى الله عليه وسلم فاذا حاذونا سدلت إحدانا جلبا بها من رأسها على وجهها فلما جاوزونا كشفناه " ( أخرجه أبوداود وابن ماجه )

వేమున్న చోట నుంచి కొందరు సవారి జంతువుల మీదనుంచి సాగిపోయేవారు. మాకు వారు దగ్గరయినప్పుడు మేము మా (తల)పై నుండి గుడ్డదించి ముఖాన్ని దాచుకొనే వారిమి, మానుంచి వారు దూరంగా వెళ్ళిన తరువాత మా ముఖాలనుంచి బట్టను తొలగించేవాళ్లము. ఇలాంటిదే మరో హదీసు హజరత్ ఉమ్మె సలమహ్ (రజియల్లాహ్ అన్హా) ద్వారా ఇమాందార్ ఖుత్ని తన హదీసు గ్రంథము "సునన్"లో వివరించారు.

స్త్రీ తన రెండు చేతులు వస్త్రముతో దాచుకొనవచ్చును.

పైన ప్రకటించబడిన హదీసు వెలుగులో పరపురుషుల ఎదుట స్త్రీ తన ముఖము, చేతులు తప్పకుండా కప్పుకొనవలెను. ఇదే స్త్రీ లక్షణము. అల్లాహుతాల ఈ ప్రకారముగా తన గ్రంథములో ప్రకటించారు.

" ولا يبدين زينتهن الا لبعولتهن " الاية

స్త్రీలు తమ అందాలను చూపకూడదు. కాని వారిని భర్త చూడవచ్చును. స్త్రీల శరీర అందాలలో గొప్పవి ఆమె చేతులు, ముఖము అంతకంటె గొప్పది,



ఆకర్షణ గలది. (ఇవి కనిపించకుండా ఉన్నప్పుడే స్త్రీలకు రక్షణ అని గమనించ వలెను)

దీనికి సంబంధించిన అల్లాహ్ వాక్యము ఇలాగున్నది.

(" واذا سألتموهن متاعا فاسألوهن من وراء حجاب ذلكم أطهر لقلوبكم و قلوبهن " الاية )

స్త్రీలనుండి ఏదైనా అవసరమైన వస్తువు అడగాలనుకున్నప్పుడు, పరదా (అడ్డు) సాయంతో అడగండి. అది మీ ఇరువురికి భద్రత కలిగిస్తుంది. చాలా మంది స్త్రీలు పైట క్రింద నుండి ముఖానికి ఒక ప్రత్యేక బట్టను వాడుతారు. ఇందుకు ఇస్లాం చట్టము సమ్మతించదని మాకు తెలిసిన విషయము.

ఇందుకు ఇస్లాం చట్టము వర్తించినట్లయితే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు మభ్యపెట్టకుండా ప్రకటించేవారు కదా!

స్త్రీ, పురుషుల ఇహ్రాం దుస్తులు ధరించే అనుమతి కూడా కలిగి ఉన్నది. కాని కాషాయ (زعفران) వస్త్రాలు ధరించరాదని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ప్రకటించారు.

ఈ హదీసు ఇబ్నె ఉమర్ (రజియల్లాహు అన్హు) గారు ప్రకటించారు.

ఇహ్రాంలో ఉన్న వ్యక్తులు చెడు అనరాదు. చెడు చేయరాదు. ఇతరులతో ఘర్షణ పడరాదు.

ఇది మన సృష్టికర్త అల్లాహ్ వ్యాఖ్యానము.

" الحج أشهر معلومات فمن فرض فيهن الحج فلا رفث ولا فسوق ولا جدال فى الحج "

హజ్ కాలము కొన్ని నిర్ణయించబడ్డ (ప్రత్యేక) నెలలు, మీలో ఎవరైనా అందులో హజ్ చేయనిశ్చయించితే చెడు అనరాదు. చెడు చేయరాదు. ఎవరితోను ఘర్షణ పడరాదు.

అలాగే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ద్వారా ఈ ప్రకారంగా ఒక హదీసు నిరూపించబడింది.

" من حج فلم يرفث ولم يفسق رجع كيوم ولدته أمه "

హజ్ చేయు వ్యక్తి తన హజ్‌లో చెడు పలుకకుండా, చెడు చేయకుండా (అన్ని కార్యాలు మంచిగా ముగించుకొని) ఇంటికి తిరిగి వస్తే అదే రోజు జన్మించిన బిడ్డతో సమానమే.

ఆయత్ మరియు హదీసులో గల రఫస్ ( رفث ) అనే పద అర్థము. స్త్రీ పురుష సంభోగం, తప్పుడు మాట తప్పుడు పని.

2. పుసుఖ్ ( فسوق ) అనగా పాపాలు.

3. జిదాల్ ( جدال ) అంటే తప్పుడు విషయాల వలన లేక ఉపయోగపడని పనులపై పోట్లాడుట.

కాని నిజాన్ని నిరూపించడానికి, తప్పును ఖండించడానికి పోట్లాడటం తప్పుకాదు, మరి దాన్ని పాటించమని ఇస్లాం ఆజ్ఞాపించినది.

( ادع الى سبيل ربك بالحكمة و الموعظة الحسنة و جادلهم بالتى هى أحسن )

ఇహ్రాం స్థితిలో ఉన్న పురుషుడు తన ముఖము బట్టతో కప్పుకోరాదు, టోపి (కులాయి) తలపాగా, రుమాలు వగైరా ధరించరాదు. ఇందుకు ఆధారము, అరఫాత్ మైదానములో తన స్వారి జంతువు మీద నుంచి పడి మరణించిన వ్యక్తి గురించి ప్రవక్తగారి ఈ ఆజ్ఞ.

" أغسلوه بماء وسدر وكفنوه فى ثوبيه ولا تخمروا رأسه ووجهه فانه يبعث يوم القيامة ملبياً " ( متفق عليه )

అతనికి నేరిడాకుతో కలిసి కాగిన నీటితో స్నానం చేయించండి, అతని రెండు వస్త్రాలే కఫన్‌గా మార్చండి. అతని తల మరియు ముఖముపై కప్పకండి, ఎందుకంటే అతను మరణించిన స్థితిలోనే లబ్బైక్ అని పలుకుతు పునర్జన్మ ప్రసాదించబడతాడు. (బుఖారి ముస్లిం) ఇవి ముస్లిం షరీఫ్‌లో గల పదాలు.

ఇహ్రాం స్థితిలో ఉన్న వ్యక్తి గొడుగు క్రింది కప్పు (Roof Top) గల వాహనములో పోవచ్చును. అలాగే షామియాన లేక చెట్టు నీడన కూడా ఉండుట సమంజసమే.

1. హజరత్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జమ్రతుల్ అఖబహ్ (పెద్ద దెయ్యపురాయి)ని రాళ్ళతో వధ చేసినప్పుడు ఆయనపై బట్టతో నీడ కల్పించబడ్డది.



2. అరఫాత్ మైదానములో నమిరహ్ అనబడే ప్రదేశములో ఆయన కోసం ఒక టెంటు అమర్చబడి, సూర్యాస్తమయం వరకు ఆయన అందులో ఉన్నట్లు రూఢమైనది.

ఇహ్రాం కట్టుకున్న పురుష, స్త్రీలు వేటాడకూడదు. అందుకు తోడ్పడకూడదు. వేట జంతువులను తరలించకూడదు.

అలాగే వారు వివాహమాడకూడదు, పెళ్ళి అర్జీలు పెట్టరాదు. ముహూర్తాలు నిశ్చయించరాదు. స్త్రీ పురుష సంభోగము చేయరాదు. ముచ్చట్లాడరాదు, తనువులు కలవరాదు. ఎందుకనగా హజరత్ ఉస్మాన్ (రజియల్లాహు అన్హు) గారు రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారితో ఇలా ప్రకటించారు.

" لا ينكح المحرم ولا ينكح ولا يخطب

ఇహ్రాం స్థితిమంతుడు తాను వివాహమాడరాదు. ఇతరులకు వివాహబంధములో బంధించరాదు. వివాహ నిశ్చితార్థము (Betrothal)చేయరాదు. (ముస్లిం).

ఇహ్రాం స్థితిమంతుడు అజ్ఞాన స్థితిలో లేక మరచి కుట్టుబట్ట ధరించిన, తల కప్పుకున్న, అత్తరు గంధము ఉపయోగించిన ఏ పారితోషికము చెల్లించనవసరం లేదు. తప్పు గమనించినచో చాలును. తెలియక లేక మరచి అతను తన తల వెంట్రుకలు గొరికినచో లేక వెంట్రుకలు కత్తిరించిన గోర్లు తీసినచో ఏ అభ్యంతరము లేదు.

ఇహ్రాం పురుష స్త్రీలు, ఇహ్రాం స్థితిలో ఉన్న, లేకున్న మక్కా మదీనా హరం (పవిత్ర) స్థలాలలో వేట జంతువును చంపరాదు. అందుకు కత్తి అందివ్వడం లేక మరేవిధమైన సహాయము చేయరాదు. వేట జంతువులను తరమరాదు.

హరం ఆవరణలో గల వృక్షజీవులను కోయరాదు, గడ్డి కూడా పెరకరాదు. అక్కడ పడి ఉన్న సొత్తును కూడా చేపట్టరాదు. కాని ప్రకటించి ఆ సొత్తు యజమానికి చేర్చే ఉద్దేశ్యమున్న వ్యక్తి తీసుకొనవచ్చును.

ఇందుకు ఆధారం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి సందేశము ఇలా గున్నది:

" ان هذا البلد يعنى مكة حرام بحرمة الله الى يوم القيامة لا يعضد شجرها ولا ينفر صيدها ولا يختلى خلاها ولا تحل ساقطتها الا لمنشد "(متفق عليه)

ఈ పవిత్ర నగరము మక్కాషరీఫ్ ప్రళయ దినము వరకు అల్లాహ్ ఆజ్ఞతో పవిత్రప్రదేశం హరం అయింది. అక్కడున్న వృక్షజీవులకు హాని కలిగించరాదు. (పెరకరాదు) వేటాడరాదు. వేట జంతువులను తరమరాదు, గడ్డి పచ్చని పైరు కూడా పెరకరాదు. అక్కడ పడి ఉన్న సొమ్ము పదిలంగా ఉంచి ప్రకటించు వానికి తప్ప మరెవ్వరికి తీసుకొనే అధికారము లేదు.

**గమనిక :** మినా (Mina), ముజ్దలిఫా (Muzdalifa) ప్రదేశములు హరం సరిహద్దులలో కలవు. కాని అరఫాత్ ఇందులో లేదు.

✧✧✧



## ఎనిమిదవ భాగం

# హజ్, ఉమ్రాల విధానం

ఇహ్రాం స్థితిలో మహాపుణ్యక్షేత్రం మక్కా చేరిన వ్యక్తి స్నానమాడవలెను. ప్రవక్త (సల్లాల్లాహు అలైహివసల్లం)గారు ఇలా చేశారు. తరువాత మస్జిద్ హరామ్ (కాబతుల్లాహ్) ప్రవేశ సమయంలో కుడికాలు పెట్టడం సున్నతు పద్ధతి. అప్పుడు ఈ క్రింది దువా చదువవలెను.

" بسم الله والصلاة والسلام على رسول الله أعوذ بالله العظيم وبوجهه الكريم وسلطانه القديم من الشيطان الرجيم: اللهم افتح لى أبواب رحمتك "

అల్లాహ్ పేరుతో (ప్రవేశము) మొదలు పెట్టుచున్నాను, మరి దరూద్ సలాం (శాంతి సందేశం) రసూలుల్లాహ్ కొరకే, మార్గభ్రష్టుడు అయిన షైతాను బారి నుంచి గొప్ప శక్తిశాలి అయిన అల్లాహ్‌ను శరణం కల్పించమని కోరుతున్నాను.

ఇలా ప్రతి మసీదులో ప్రవేశించునప్పుడు చెప్పవలెను. బైతుల్లాహ్ షరీఫ్‌లో ప్రవేశ సమయంలో ప్రత్యేక దువా రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారితో నా దృష్టి ప్రకారం రుజువు కాలేదు.

కాబతుల్లాహ్ చేరుకున్నప్పుడు ఉమ్రా లేక హజ్జె తమత్తు చేయు వ్యక్తి తవాఫ్ ఆరంభించక ముందు లబ్బైక్ పలకడం ఆపివేయాలి. మరల హజ్రే అస్వద్, వైపు వెళ్ళి వీలైనచో దాన్ని కుడి చేత్తో అంటుకుని ముద్దు పెట్టుకొనవలెను. ప్రజలు గుంపులుగా అధిక సంఖ్యలో ఉన్నచో అటు వెళ్ళి వారికి హాని కలిగించరాదు.

హజ్రే అస్వద్ (నల్లరాయిని) తాకినప్పుడు (بسم الله والله أكبر) అని పలుకవలెను. దాన్ని ముద్దాడడం వీలు కాని పక్షంలో చేత్తో లేక కర్రతో తాకవలెను. ఇది కూడా వీలుకాని యెడల అటు వైపు చేయి చూపిన పరవాలేదు. తవాఫ్ చేయు సమయంలో వీపు బైతుల్లాహ్ వైపు ఉండవలెను. తవాఫ్ ఆరంభించునప్పుడు " اللهم إيماناً بك و تصديقاً بكتابك ووفاء بعهدك واتباعاً لسنة نبيك "

అని పఠించడం చాలా మంచి విషయమని ఇది ప్రవక్తగారి పద్ధతని దృఢమైనది. కాబతుల్లాహ్ చుట్టూ 7 సార్లు తిరగవలెను. తవాఫ్‌ఖుదూమ్[1] మూడు మొదటి

1. తవాఫె ఖుదూమ్, ఉమ్రా లేక హజ్ సంకల్పముతో మక్కా షరీఫ్ చేరగానే చేయవలసిన తవాఫు.

చుట్లు రమ్ల్, ఇజ్తిబాతో కూడి ఉండవలెను. రమ్ల్ అనగా అడుగులు దగ్గర ఉంచి పరుగులు తీయడం, ఇజ్తిబా అనగా ఇహ్రాం పైబట్టను కుడి భుజం క్రింద నుంచి చుట్టి ఎడమ భుజము మీద చుట్టుకొనవలెను. మూడు సార్లు కాబతుల్లాహ్ చుట్టు తిరిగిన తరువాత రెండు భుజముల పైన బట్ట వేసుకోవలెను. తవాఫ్ ప్రతి చుట్టు హజ్రే అస్వద్ నుంచి మొదలు పెట్టి దానితోనే ముగించవలెను.

తవాఫ్ చేయు సమయంలో రౌండ్స్ సంఖ్యలో సందేహం కలిగినప్పుడు అల్ప సంఖ్యను నమోదు చేసుకొని తవాఫ్ ముగించవలెను. 3,4,5 లేక 6 అని సందేహమొచ్చినను 3 మరియు 5ను భావించి మిగతా రౌండ్స్ పూర్తి చేయవలెను.

స్త్రీల శరీరము అంద చందాలు వారి శరీరము నుంచి ఘుమఘుమలాడే పువ్వులు, అత్తరు సువాసనలు పర పురుషులకు రాకూడదు. కావున స్త్రీలు తవాఫ్ వగైరా చేయు స్థితిలో ఈ విషయాలను గమనించవలెను. స్త్రీ ముఖబింబము ఆమె శరీరములో అతి సుందరమైనది. కావున స్త్రీలు తవాఫ్ వగైరా చేయు స్థితిలో ఈ విషయాలను గమనించవలెను. స్త్రీ ముఖబింబము ఆమె శరీరములో అతి సుందరమైనది. కావున ఆమె తన ముఖాన్ని తన మహారిం[2] పురుషులకు మాత్రం చూపించవచ్చును. అల్లాహుతఆలా ఇలా తెలిపాడు.

ولا يبدين زينتهن الا لبعولتهن.... الاية

వారు తమ అందాన్ని వారి భర్తకు మాత్రమే చూపించవలెను. దీన్ని అనుసరించి ఆమె హజ్రె అస్వద్ (నల్లరాయిని) ముద్దుపెట్టేటప్పుథు పర పురుషులతో పరదా చేయవలెను. హజ్రె అస్వద్ (నల్లరాయిని) ముద్దు పెట్టు వీలుకాని యెడల పురుషుల గుంపులలో వారిని తోసుకుంటూ పోవడం అనవసరం, వారు పురుషులకు దూరంగాను వారి వెనుక వుండి తవాఫ్ చేయవలెను. ఇదే వారికి శ్రేయస్కరము.

రమ్ల్, ఇజ్తిబా తవాఫ్ఖుదూం తప్ప మరెప్పుడు చేయరాదు. ఇవి స్త్రీలకు వర్తించవు.

హజరత్ ప్రవక్తగారు వీటిని తవాఫ్ఖుదూంలోనే పాటించారు.

1. స్త్రీ జీవితంలో ఎట్టి పరిస్థితిలోను వివాహమాడరాని పురుషులను మహారిం అంటారు. ఇలాంటి బంధుత్వాలు 14 సురయె నిసా మరి 2 హదీసులలో వివరించబడ్డాయి.



### తొమ్మిదవ భాగం

# తవాఫ్ నిబంధనలు

తవాఫ్ చేయు వ్యక్తి శరీర మానసిక శుద్ధి కలిగి ఉండవలెను. తన ప్రభువు (సృష్టికర్త)కు అణిగిమణిగి ఉండవలెను.

తవాఫ్ సమయంలో అల్లాహ్‌ను ఎక్కువ తలచుకుని వేడుకోవలెను. ఆయన పరిజ్ఞానమును మిక్కిలిగా పాటించవలెను. అప్పుడు ఖురాను షరీఫ్ పఠించవలెను. ఇది చాలా మంచిది. తవాఫ్ సఅయ్‌లలో ప్రత్యేక శ్లోకాలు చదవాలని ఎట్టి నిబంధన లేదు. తవాఫ్ సఅయ్ ప్రతి చుట్టులో ప్రజలు నియమించిన ప్రత్యేక దువాలు, శ్లోకాలు చదవాలని ఎలాంటి ఆధారములు లేవు. వీలైనవి చదువవచ్చును. రుకన్[1] యమానిని కుడి చేతితో తాకవలెను. ముద్దాడకూడదు. అప్పుడు అల్లాహ్ పేరుతో మొదలు పెట్టుచున్నాను "بسم الله والله اكبر" ఆయనే అతి గొప్పవాడు అనవలెను. దాన్ని తాకడము కష్టమైనప్పుడు తవాఫ్‌ను కొనసాగించవలెను. అటువైపు చేయిచూపరాదు. అల్లాహు అక్బర్ అనరాదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా చేసారని మాకు తెలిసినంత వరకు రుజువు కాలేదు.

రుక్నె యమాని మరి హజ్రె అస్వద్ మధ్య ప్రదేశంలో

"ربنا آتنا فى الدنيا حسنة و فى الآخرة حسنة وقنا عذاب النار"

ఓ మహాదేవుడా! మాకు ఇహలోక, పరలోకంలో మంచిని ప్రసాదించు మమ్ములను నరకయాతన (కష్టాల) నుంచి కాపాడుము, అని దువా అడగవలెను.

హజ్రె అస్వద్ దగ్గరయ్యే కొద్ది దాన్ని తాకి ముద్దాడవలెను అప్పుడు الله أكبر అనవలెను. జన సంఖ్య పెరిగినప్పుడు జమ్‌జమ్ బావి లేక ముఖాయే ఇబ్రహీం అవతల నుంచి తవాఫ్ చేయవచ్చును. (మక్కా) మస్జిదేహరాంలో ఎక్కడ నుండి తవాఫ్ చేసిన అభ్యంతరం లేదు. మస్జిద్ దూర భాగాల నుంచి చేసిన చాలు. కాని వీలైనచో కాబ దగ్గర నుంచి చేయడం మంచిది.

తవాఫ్ ముగిసిన తరువాత రెండు రకాతులు నమాజు ముఖామె ఇబ్రాహీం వెనుక చేయవలెను. అక్కడ వీలు కానిచో మస్జిద్ లోపల ఎక్కడ చేసిన ఒకటే. ఆరెండు రకాతులలో ఫాతిహాసూరా చదివిన తరువాత :

1. హజ్రె అస్వద్‌కు ముందుగల కాబతుల్లా కోణము (మూల)ను రుక్నెయమాని అంటారు.

1. ఖుల్ యా అయ్యు హల్ కాఫిరూన్ (قل يا أيها الكافرون)

2. ఖుల్‌హు వల్లాహు అహద్ సూరాలు, చదువవలెను. మరల హజ్రె అస్వద్‌ను వీలైతే కుడి చేతితో తాకవలెను. మన ప్రవక్తగారు ఇలా చేసారు. కాబట్టి ఆయన్ను పాటించనట్లు అవుతుంది.

## పదవ భాగం

# సఫా, మర్వా పర్వతాల మధ్య సఅయ్

సఫా ద్వారము నుంచి సఫా పర్వతం ఎక్కాలి. లేదా అక్కడ నిలబడి ఈ విధంగా చదవవలెను. కాని వీలైతే పర్వతము ఎక్కడం చాలా మంచిది (ان الصفا و المروة من شعائر الله) సఫా, మర్వా పర్వతాలు అల్లాహ్ గుర్తులలోనివి, అక్కడ ఆగి ఖిబ్లా వైపు ముఖముంచి:

"الحمد الله الله اكبر لا اله الا الله والله اكبر لا اله الا الله وحده لا

شريك له له الملك وله الحمد يحيى و يميت وهو على كل شئى قدير لا

اله الا الله وحده أنجز وعده ونصر عبده و هزم الأحزاب وحده"

చదివి, మరలా రెండు చేతులు పైకెత్తి వీలైనన్ని దువాలు (వేడుకలు) చేయవలెను.

పైన వ్రాయబడ్డ శ్లోకాలు 3 సార్లు పఠించవలెను. మరలా పర్వతం దిగి మర్వా వైపు నడిచి వెళ్ళవలెను. పచ్చరంగు స్థంభాల మధ్య వేగంగా పరుగు తీసినట్లు నడవవలెను. ఇది స్త్రీలకు వర్తించదు. స్త్రీలు మామూలుగానే నడిచి వెళ్ళవలెను. మర్వా వరకు నడిచి వెళ్ళవలెను. తరువాత ఆ పర్వతం ఎక్కిగాని ఎక్కను వీలు కానిచో అక్కడ ఆగి సఫా పర్వతం వద్ద చేసిన దువాలు శ్లోకాలు అదా చేయవలెను. మరి అక్కడ నుంచి సఫా వైపు వెళ్ళి జోరుగా నడిచే చోట జోరుగా నడిచి, సఫా చేరుకోవలెను. మరి మర్వా వైపు వెళ్ళవలెను. ఇలా ఆ పర్వతాల మధ్య నడిచిన ఒక చక్కర్ (పరుగు) పూర్తి అవును. అలా 7 సార్లు చేయవలెను. సఫా నుంచి మొదలు పెట్టి మర్వాపై ముగించవలెను. సఫా, మర్వాలకు దగ్గరైన కొద్ది ఇలా చదువుతూ ఉండాలి.

ان الصفا و المروة من شعائر الله فمن حج البيت او اعتمر فلا جناح

عليه أن يطوف بهما ومن تطوع خيرا فان الله شاكر عليم



రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా చేసేవారు. మనందరికి ఆయన ఇలా తెలిపారు. "خذوا عنى مناسككم" మీరు మీ హజ్జు, ఉమ్రా, కార్యక్రమాలు నాతో తెలుసుకోండి.

సఅయ్ చేయునప్పుడు వీలైనంత ఎక్కువగా దైవ ప్రార్థన చేయవలెను. తనువు మనసు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత వీలుకాని యెడల సఅయ్ చేసిన పరవాలేదు. ఇదే ప్రకారంగా తవాఫ్ తరువాత స్త్రీకి ముట్టు పరిస్థితి ఏర్పడిన, ప్రసవించునను సఅయ్ చేస్తే అది ఆమెకు చెల్లును. ఎందుకంటే తనువు పరిశుభ్రత (الطهارة) సఅయ్ షరతు కాదు. పరిశుభ్రంగా ఉండటం మంచిది. (హల్ఖ్, తఖ్సీర్) సఅయ్ ముగిసిన తరువాత పురుషుడు తన తల వెంట్రుకలు గొరిగించుకోవలెను. లేక తల వెంట్రుకలు చిన్నవి చేసికొనవలెను. గొరిగించుకోవడం (అంటే గుండు గీయించుకొనుట) చాలా మంచిది. హజ్జు చేయునప్పుడు గుండు చేయించుకుందామని ఆగిన మంచిదే, హజ్జు ఆరంభ వేళకు ముందు ముందే మక్కాకు చేరుకుంటే తల వెంట్రుకలు చిన్నవి చేయించుకోవటం చాలా మంచిది. హజ్జు కార్యక్రమాలు ముగించే ముందు గుండు చేయించుకొనవచ్చును. ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తన అనుచరులతో జుల్‌హజ్జు నెల 4వ తారీఖున మక్కా షరీఫ్ చేరుకున్నప్పుడు ఖుర్బాని జంతువును తన వెంట పెట్టుకోక వచ్చిన వారికి తల వెంట్రుకలు చిన్నవిగా చేయించుకోమని అజ్ఞ ఇచ్చారు. గుండు చేయించుకోమనీ ఆజ్ఞాపించాడు.

కాని గమనించ దగ్గ విషయము ఏమిటంటే వెంట్రుకలు చిన్నవి చేయించుకున్నప్పుడైనా, గొరిగించునప్పుడైనా పూర్తి తల వెంట్రుకలు తీయవలెను. తల ఒక భాగం వెంట్రుకలు తీయించడం సరిపోదు. కాని స్త్రీకి తల వెంట్రుకలు చిన్నవిగా చేయించడమే సమంజసము, ఆమె తన జడ ప్రతి భాగం నుంచి వ్రేలిడంత (దాదాపు ఒక అంగుళం) భాగం వెంట్రుకలు చిన్నవి చేయించవలెను. ఇంతకుమించి మరేమి లేదు.

పైన వ్రాయబడ్డ కార్యక్రమాలు ముగిసినచో ఉమ్రా పూర్తి అవును. ఇహ్రాం నిబంధనలు తొలగిపోవును. కాని హాజి హదీ (ఖుర్బాని) జంతువు తన ప్రదేశము నుంచి మక్కా వరకు వెంటబెట్టుకొని వచ్చినట్లయితే ఉమ్రా పనులు ముగిసిన తర్వాత ఇహ్రాం తీయకుండా ఆ దుస్తుల మీదనే ఉండాలి. హజ్ పనులు పూర్తి అయ్యే వరకు అతను ఇహ్రాం మీదనే ఉండాలి. కేవలం హజ్ కొరకు లేక ఉమ్రా హజ్‌లకు కలిసి ఇహ్రాం కట్టువాడు ఉమ్రా పనులు ముగిసిన తరువాత

ఇహ్రాం దుస్తులు మార్చుకొని హజ్ తమత్తు చేయువాని ప్రకారం మామూలు పద్ధతిని పాటించవచ్చును. హదీ (ఖుర్బాని) జంతువు తన వెంట తీసుకురాకుండా ఉండవలెను. ఇలా చేయమని ప్రవక్త (సల్లలాహు అలైహివసల్లం) గారు ఆజ్ఞాపించారు.

"لو لا أنى سقت الهدى لأحللت معكم

నేను హదీ (ఖుర్బాని) జంతువు వెంటబెట్టుకు రాకుంటే మీ అందరి ప్రకారంగా ఇహ్రాంను విడనాడి మామూలు పద్ధతి పాటించేవాడిని.

ఉమ్రా కొరకు ఇహ్రాం కట్టుకున్న స్త్రీకి ముట్టు పరిస్థితి ఏర్పడి లేక ఆమె ప్రసవించినను, ఆమె కాబా చుట్టు తవాఫ్ చేయకూడదు. సఫా, మర్వాల మధ్య సఅయ్ చేయరాదు. ఆమె శుద్ధి అయ్యే వరకు అలాగే ఉండవలెను. ఈ పరిస్థితుల నుంచి తొలగి పరిశుద్ధమయిన తరువాత ఆమె తవాఫ్, సఅయ్ చేసికొని తల వెంట్రుకలు కత్తిరించుకొనవచ్చును. జుల్‌హజ్ 8వ తేది: (తర్‌వియహ్ దినము) వరకు శుద్ధిపడకుంటే తను నివసించు ప్రదేశము నుంచే హజ్ కొరకు ఇహ్రాం కట్టుకొనవచ్చును. అందరితో సమానంగా మినా మైదానమునకు వెళ్ళవచ్చును. ఇలా హజ్, ఉమ్రా కలిసి చేసే పద్ధతిని పాటించవచ్చును. ఆపై హజ్ పనులు చేయువచ్చును. అరఫాత్ మరియు మష్‌అరే హరాం ప్రదేశాలలో వేచి యుండటము, షైతాను విగ్రహాలకు రాళ్ళు రువ్వడం, ముజ్దలిఫాలలో బస చేయడం, (రాత్రి గడపడం), ఖుర్బాని ఇవ్వడం, తల వెంట్రుకలు కత్తిరించడం వంటి పనులు ముగించుకొని పరిశుద్ధ పరిస్థితి ఏర్పడినప్పుడు కాబా చుట్టు తవాఫ్, సఫా, మర్వా మధ్య సఅయ్ చేసినచో ఆమె హజ్, ఉమ్రా అగును. ఇందుకు ఆధారం బీబి ఆయిషా (రజియల్లాహు అనహా) వారి ఈ హదీసు: ఉమ్రా ఇహ్రాం తలపెట్టిన తరువాత ఆమె నెల తప్పారు. (ముట్టు పరిస్థితి ఏర్పడింది). అప్పుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఇలా ఆజ్ఞాపించారు.

"افعلى ما يفعل الحاج غير أن لا تطوفى بالبيت حتى تطهرى"

నీవు పరిశుద్ధమయ్యే వరకు తవాఫ్ తప్ప హాజి పనులన్ని చేయుము.

ముట్టు స్త్రీ, ప్రసవించిన స్త్రీ ఖుర్బాని చేయు దినమున పెద్ద షైతాన్ విగ్రహానికి రాళ్ళు కొట్టి తన తల వెంట్రుకలు చిన్నవి చేసికొన్న తరువాత నిషేధించబడ్డ పనులన్ని చేయవచ్చును. అత్తరు సువాసనలు వాడవచ్చును. కాని స్త్రీ పురుష సంభోగం చేయరాదు. పరిశుద్ధ స్థితి ఏర్పడిన తరువాత తవాఫ్ సఅయ్ చేసినచో స్త్రీ పురుషుల కలయికకు ఎలాంటి అభ్యంతరం లేదు.



## 11వ భాగం

# హజ్ కార్యక్రమాలు

జుల్ హజ్ 8వ తారీఖు (యౌముత్తర్ వియహ్) నాడు మక్కా షరీఫ్‌లో హజ్ కొరకు వేచియుండేవారు తమ తమ ప్రదేశాల నుండి హజ్ ఇహ్రాం కట్టుకొనవలెను.

ప్రవక్త అనుచరులు (సహాబాలు) హజ్ సందర్భమున అబ్‌తహ్ అనే ప్రదేశమున తర్‌వియహ్ (8)వ రోజు ప్రవక్త ఆజ్ఞ ప్రకారం వారి నివాస స్థలాల నుంచి హజ్ ఇహ్రాం కట్టుకొనిరి. ఇందుకొరకు వారిని బైతుల్లాహ్ లేక అక్కడున్న మిఖాత్ ప్రాంతాలకెళ్ళి ఇహ్రాం కట్టమని ప్రవక్త గారు వారిని ఆజ్ఞాపించలేదు. అలాగే మినా మైదానమునకు బయలుదేరక ముందు తవాఫ్ చేయమని ఆజ్ఞాపించలేదు. ఇవి పాటించవలసిన పరిస్థితిలో ఆ మహానుభావుడు వారికి తెలిపేవారు. ప్రవక్త మరి వారి అనుచరుల అడుగు జాడలలో నడిచిన మనకన్ని శుభములే కలుగును.

ఇహ్రాంకు ముందు తనువు పరిశుభ్రము మరియు స్నానము చేయవలెను. అత్తరు సువాసనలు ఉపయోగించవలెను. మిఖాత్ ప్రదేశాన ఇహ్రాం సంకల్పించునప్పుడు కూడ ఇలా చేయాలి. 8వ తేదీన హజ్ ఇహ్రాం కట్టుకొని మిట్టమధ్యాహ్నం (జవాల్) కాకముందు లేక తరువాత మినాకు తరలిపోవడం సున్నతు పద్ధతి. తరువాత 10వ తేదీన పెద్ద షైతాను విగ్రహానికి రాళ్ళు రువ్వే వరకు తల్‌బియహ్ (లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్) అని ఎక్కువగా చెబుతూ ఉండాలి. మినాలో జొహర్, అస్‌ర్ మగ్‌రిబ్, ఇషా, ఫజ్ర్ ఐదు నమాజులు వేరు వేరుగా నియమించబడ్డ సమయాలలో ఖస్‌ర్ (నాలుగు రకాతుల నమాజు 2 మాత్రమే) పద్ధతి ప్రకారం పఠించవలెను.

ఇందులో మక్కా నివాసులు, దూరం నుంచి హజ్ కొరకు వచ్చిన వారిలో ఏ తేడా లేదు. ఇదే పద్ధతి ప్రకారం మినా, అరఫా, ముజ్దలిఫా ప్రాంతాలలో మక్కా హాజీలు కూడా ఖస్‌ర్ పద్ధతినే పాటించాలి. మక్కా నుంచి వచ్చిన హాజీల పైన పూర్తి నమాజు సల్పడమే విధి అయితే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు తెలిపేవారు.

## అరఫాత్ వెళ్ళడం

9వ తేదీన సూర్యోదయం తర్వాత హాజీలందరూ మినా నుంచి అరఫాకు పోయెదరు. అక్కడ నమిరహ్ ప్రదేశంలో వీలైతే జవాల్ (మధ్యాహ్నం) వరకు

వేచియుండటము సున్నతు పద్ధతి, మన ప్రవక్తగారు ఇలా చేసారు. ఇమాం లేక ఆయన ప్రతినిధి (ప్రజల ముందు) ఖుత్బా (ప్రసంగం) ఆరంభించాలి. ఆ రోజు ఇక తరువాత చేయనున్న హజ్ పుణ్యకార్యక్రమాలు ప్రజలకు తెలుపవలెను. అల్లాహ్‌కు ప్రజలు భక్తి, విధేయత సైతం అర్పించమని బోధించవలెను. అల్లాహ్ నిషేధించిన పనులు నుంచి తొలగిపోవాలని ప్రజలను హెచ్చరించవలెను.

ఖుర్‌ఆన్, హదీసు పవిత్ర గ్రంథాలనే పాటించవలెనని బోధించవలెను. ఆ రెండింటి ఆజ్ఞల ముందే శిరసావహించాలి. ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం వాటిలోనే వెతకాలి. ఇదియే దివ్య ప్రవక్త గారి మార్గదర్శకత్వము. ఈ ఖుత్బా ప్రసంగం ముగిసిన తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పద్ధతి ప్రకారం జోహర్, అసర్ నమాజులు రెండు రకాతుల చొప్పున ఒకే సమయం (జోహర్ వేళలో) ఒక అజాన్, రెండు ఇఖామతులతో అదా చేయాలి. తరువాత హాజి ప్రజలందరూ అరఫా మైదానంలో మకాం చేయవలెను. బతను ఉర్నా తప్ప అరఫాత్ మైదానంలో ఎక్కడైన మఖాం చేయవచ్చును. అక్కడ రహమత్ పర్వతం (జబలేరహత్) వద్ద ఖిబ్లా వైపు ముఖమును ఉంచి నిలిచే వీలుంటే చాలా మంచిది.

ఇలా వీలు కాని పక్షంలో ఖిబ్లా వైపు ముఖము ఉంచినచాలు. పర్వతం ముందు నిలబడే వీలు కాకుంటే ఎలాంటి అభ్యంతరం లేదు.

ఇక్కడ నిలుచున్న సమయములో హాజి పుణ్యాత్ముడు అల్లాహ్‌ను ఎక్కువగా తలచుకోవలెను. కోరికలను ఎక్కువగా మొరపెట్టుకోవలెను. ఆయన పరిజ్ఞానములో మిగిలిపోవలెను. రెండు చేతులు పైకెత్తి ఆయన్ను వేడుకోవలెను. అక్కడున్న సమయంలో లబ్బైక్ శ్లోకం జపించిన, ఖుర్‌ఆన్ గ్రంథం చదివినా చాలా మంచిది. కాని లా యిలాహ ఇల్లల్లాహు వహదహు లా షరీకలహు, లహుల్ ముల్కు వలహుల్‌హందు, యుహ్‌యి వ యుమితు వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్ అని ఎక్కువగా చదువుతూ ఉండటం సున్నతు అని రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారితో తెలిసినది.

" خير الدعاء دعاء يوم عرفة و أفضل ما قلت أنا و النبيون من قبلى: لا اله الا الله وحده لا شريك له له الملك وله الحمد يحيى و يميت وهو على كل شئى قدير "

దువాలన్నిటిలోను అరఫ దువానే అన్నులమిన్న, ఆ రోజు నేను, నాకు ముందు అవతరించిన ప్రవక్తల గొప్ప వాక్యం.



లా యిలాహ ఇల్లల్లాహ్

మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా తెలిపినట్టు ధృఢమైనది.

" أحب الكلام الى الله أربع : سبحان الله ، و الحمد لله ، ولا اله الا الله ، والله اكبر "

అల్లాహ్‌కు అతి ప్రియమైన వ్యాఖ్యాలు నాలుగు:

1. సుబ్‌హానల్లాహ్
2. అల్‌హందులిల్లాహ్
3. లా యిలాహ ఇల్లల్లాహ్
4. అల్లాహు అక్బర్.

పైన వ్రాయబడ్డ శ్లోకాలుకాక ఇస్లాం మత శ్లోకాలు, జపాలు, వేడుకలు, ఈ మహానాడు మిక్కిలిగా జపించవలెను.

ఇకపోతే గొప్ప అర్థము, భక్తి గల వాక్యాలు ఈ రోజు హాజి సహోదరుడు పాటించాలి. ప్రత్యేకంగా ఈ క్రింద వ్రాయబడిన దువాలు:

١) سبحان الله و بحمده

٢) سبحان الله العظيم

٣) لا اله الا أنت سبحانك انى كنت من الظالمين "

٤) لا الـه الا الـله ولا نعبد الا اياه له النعمة وله الفضل وله الثناء الحسن، لا اله الا الله مخلصين له الدين ولوكره الكافرون "

٥) لاحول ولا قوة الا بالله

٦) ربنا آتنا فى الدينا حسنة و فى الآخرة حسنة وقنا عذاب النار

ఓ మహా గొప్ప దేవుడా! ఇహపర లోకములో మాకు భాగ్యాలు కలిగించుము. మరియు కష్టాల నుంచి మమ్ము కాపాడుము.

٧) اللهم اصلح لى دينى الذى هو عصمة امرى و أصلح لى دنياى التى فيهـا معاشى و أصلح لى آخرتى التى فيها معادى و اجعل الحياة زيادة لى فى كل خير والموت راحة لى من كل شر "

٨) أعوذ بالله من جهد البلاء ودرك الشقاء و سوء القضاء و شماتة الأعداء "

٩) اللهم انى أعوذ بك من الهم و الحزن و من العجز و الكسل و من الحبن و البخل و من المأثم و المغرم و من غلبة الدين وقهر الرجال أعوذبك اللهم من البرص و الجنون و الجذام و من سئى الأسقام اللهم انى أسالك العفو و العافية فى الدنيا و الآخرة اللهم انى أسالك العفو و العافية فى دينى و دنياى و أهلى و مالى۔ اللهم استرعوراتى و آمن روعاتى و احفظنى من بين يدى و من خلفى و من يمينى و من شمالى و من فوقى و أعوذ بعظمتك أن أغتال من تحتى اللهم اغفرلى جدى و هزلى و خطئى و عمدى وا غفرلى خطيئتى و جهلى و اسرا فى فى أمرى و ما أنت أعلم به منى

اللهم اغفرلى ما قدمت و ما أخرت و ما أسررت و ما أعلنت و ما أنت أعلم به منى.... الخ

و أنت المؤخر و أنت على كل شئى قدير اللهم انى أسئلك الثبات فى الأمر و العزم على الرشد و أسألك شكر نعمتك و حسن عبادتك و أسئلك قلباً سليماً ولساناً صادقاً و أسألك من خير ما تعلم و أعوذبك من شر ما تعلم و أستغفرك لما تعلم انك علام الغيوب ۔

اللهم رب النبى محمد ﷺ اغفرلى ذنبى و اذهب غيظ قلبى و أعذنى من مضلات الفتن ما أبقيتنى ۔ اللهم رب السماوات و رب الأرض و رب العرش العظيم ربنا و رب كل شئى فالق الحب و النوى منزل التوراة والا نجيل ۔



పై వ్రాయబడ్డ శ్లోకాలు, దువాలు[1] హాజి అనేక సార్లు, చదువుతుండవలెను. అలాగే ఇలాంటి దువాలు, వేడుకలు, దరూద్ షరీఫులు కూడా (మిక్కిలి) జపించుతూ ఉండాలి.

దువా చేయునప్పుడు మొండిగా మొరపెట్టుకోవలెను. ఇహ, పరలోక సౌభాగ్యాలను వేడుకోవలెను.

ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారు చేసే ప్రతి దువా 3 సార్లు పలికేవారు. కావున మనము కూడా ఇలాగే చేయవలెను.

అరఫాత్ మైదానములో ఆ రోజు ముస్లిం ప్రభువుకు విధేయుడుగా నిలచి ఉండును. ఆయన కరుణ పాప మన్నింపుపై ఆశ ఉంచవలెను. ఆయన ఆగ్రహం మరియు శిక్షతో భయపడవలెను. తన ఆత్మను ప్రశ్నించవలెను. స్వచ్ఛమైన తౌబా చేయవలెను. ఇది చాలా గొప్ప దినము. ఎందరో ప్రజలు అక్కడ గుమిగూడెదరు. అల్లాహ్ మనసు విప్పి అందరికి ప్రసాదించును. వారి పరివర్తనను దూతల ముందు పొగుడుతాడు. నరకము నుంచి చాలా మందిని విడుదల చేయును. బదర్ పోరాటంలో షైతానుకు ఇస్లాం మహత్తర సన్నివేశాలు చూపబడ్డాయి. అలాగే అరఫాత్ రోజున అల్లాహ్ తన భక్తులకు చాలా మేలు, శుభము, దయ కలుగచేయు దృశ్యములు షైతాను గ్రహించును.

సహీహ్ ముస్లిం షరీఫ్‌లో గల ఒక హదీసు ప్రకారంగా హజరత్ ఆయిషా (రజియల్లాహ్ అన్‌హుమా) వారు హజరత్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారి ద్వారా తెలిపారు.

" ما من يوم أكثر من أن يعتق الله فيه عبدا من النا رمن يوم عرفة ' و انه ليدنو ثم يباهى بهم الملائكة فيقول ما أراد هولاء ؟"

అరఫ రోజుకు మించి ఏ ఇతర రోజున అల్లాహ్ తన భక్తులను నరకం నుంచి పెద్ద సంఖ్యలో విడుదల చేయడు. అప్పుడు ఆ మహానుభావుడు అతి దగ్గరకు వచ్చును. తరువాత తమ దూతల సమీపాన గర్వపడును, మరి ఇలా చెప్పును, ఎంత అద్భుతంగా వీరు సంకల్పించిరి.

ముస్లిం సహోదరులందరూ స్వయంగా అల్లాహ్‌కు మెప్పించే అనేక పనులు చేయవలెను. వారందరి శత్రువు షైతాన్‌ను కించపరచవలెను. అల్లాహ్ భక్తివేడుకలు పరిజ్ఞానంలో లీనమై ఆ శత్రువుకు బాధ కలిగించవలెను. పాపాల

1. తప్ప మరెన్నో దువాలు కలవు. కావున పాఠకులు వివరాల గురించి హదీసు గ్రంథాలు లేక మత గురువులను సంప్రదించాలి.

నుంచి విముక్తి కలుగు ప్రయత్నాలు తౌబా, ఇస్తిగ్ఫార్ ఎక్కువ చేయవలెను. సూర్యస్తమయం వరకు ముస్లింలందరు ఆ మైదానంలో ఇదే ప్రకారంగా ఉండవలెను. పొద్దు పోయిన వెంటనే హాజీలందరూ ప్రశాంతంగా ముజ్దలిఫాకు బయలుదేరవలయును.

లబ్బైక్ ఎక్కువగా చదవాలి. వీలైనంత వేగాన్ని ఉపయోగించాలి. ఇలా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు చేసారు.

సూర్యాస్తమయానికి ముందు అరఫాత్ నుంచి బయలుదేరడం చట్టవిరుద్ధం. ఎందుకంటే దైవప్రవక్తగారు సూర్యాస్తమయం వరకు అరఫాత్‌లోనే నిలిచి ఉన్నారు. మరి ఇలా విన్నవించ్ఛారు.

"خذوا عنى مناسككم

మీరందరూ మీ హజ్ పనులు నాతో పొందండి, నన్ను చూసి నేర్చుకోండి. ముజ్దలిఫా చేరిన వెంటనే మగ్రిబ్ మూడు రకాతులు, ఇషా రెండు రకాతులు ఫర్జు నమాజులు ఒకే సమయములో ఒక అజాన్ రెండు ఇఖామత్‌లతో అదా చేయాలి. మగ్‌రిబ్ సమయంలో లేక ఇషా సమయంలో చేర్చి రెండు నమాజులు ఒకేసారి చేసుకొనవచ్చును.

కాని ముజ్దలిఫా చేరగానే నమాజులు చదవకుండా రేపు షైతానులకు కొట్టబోయే రాళ్ళను కొందరు అమాయక ప్రజలు ఏరటానికి ప్రాముఖ్యత ఇస్తారు. ఇలా చేయడం మంచిదని భావిస్తారు. కాని అది తప్పు. దానికి నిజ స్వరూపాలే లేవు. ఎందుకంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు రువ్వబోయే రాళ్ళు ఉదయమున మష్అరేహరాం నుంచి మినాకు బయలుదేరేటప్పుడు ఏరమని ఆజ్ఞాపించారు. ముజ్దలిఫాలోనే ఏరుకోవాలనీ ప్రసక్తి లేదు. ఏ ప్రదేశం నుండి ఏరితీసిన చెల్లును. 10వ తారీఖున పెద్ద షైతాను కొరకు 7 రాళ్ళు మాత్రమే ఏరడం సున్నతు పద్ధతి. ప్రవక్తగారి ఆధ్వర్యంలో నడచినట్లవుతుంది. మిగిలిన 3 రోజులు (11,12,13 తారీఖులలో) కొట్టబోయే రాళ్ళు మినా మైదానం నుండే ఏరుకోవాలి. ఒక రోజుకు 21 రాళ్ళ చొప్పున 3 రోజులకు 63 రాళ్ళు ఏరుకోవాలి. మూడు షైతానులకు వరుసగా రాళ్ళు కొట్టాలి. ఆ రాళ్ళను కడగనవసరం లేదు. కడగకుండానే కొట్టవచ్చును. ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) మరి ఆయన అనుచరులు ఆ రాళ్ళను కడిగినట్లు ఏ ఆధారం మనకు లభించలేదు. ఒకసారి కొట్టబడిన రాయి మరలా ఉపయోగించరాదు.

ఆ రాత్రి హాజి ముజ్దలిఫాలోనే గడపాలి. కాని రాత్రి చివరి భాగంలో పిల్లలు, వయసు మళ్ళిన స్త్రీలు మినాకు పోవచ్చును అని హజరత్ ఆయిషా



మరి ఉమ్మెసల్మా తదితరులు ప్రకటించిన హదీసు ఆధారము. వీరు తప్ప వేరే హాజీలందరు ఆ రాత్రంతా ముజ్దలిఫాలోనే గడిపి ఫజర్ నమాజ్ చదివి ఖిబ్లా వైపున నిలిచి మష్అరే హరాం దగ్గర నిలిచి అల్లాహ్‌ను ఎక్కువగా తలుచుకోవాలి. అల్లాహు అక్బర్ అనవలెను. మరియు రెండు చేతులెత్తి దువా చేయవలెను. సూర్యోదయం వరకు మష్అరే హరాం తప్ప ముజ్దలిఫాలో ఎక్కడైనా నిలిచి దువా చేయవచ్చును. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా తెలిపారు:

( وقفت ههنا يعنى على المشعر و جمع كلها موقف ) (١)

నేను మష్అర్ దగ్గర నిలిచాను. ముజ్దలిఫాలో ఎక్కడైనా నిలిచి (దువా చేయవచ్చును) వెలుతురు బాగా కమ్ముకున్నప్పుడు సూర్యోదయమునకు ముందే అక్కడి నుండి మినాకు తరలివెళ్ళవలెను. దారిలో లబ్బైక్ శ్లోకం ఎక్కువగా పఠించవలెను. ముహస్సర్ అనే ప్రదేశం నుండి నడకను కొద్దిగా జోరు చేయవలెను. మినా చేరి పెద్ద షైతాను విగ్రహం దగ్గర లబ్బైక్ చెప్పడం మానివేయాలి. దాని వైపు 7 రాళ్ళు ఒకదాని వెనుక మరొకటి రువ్వాలి. ప్రతిసారి చేతులు పైకెత్తి అల్లాహు అక్బర్ అనవలెను.

హజరత్ ప్రవక్తగారు చేసినట్లు బత్నెవాది నుంచి కాబతుల్లాహ్‌కు ఎడమ ప్రక్క, మినాకు కుడి ప్రక్క నిల్చొని రాళ్ళు రువ్వినా చాలును. కాని రాళ్ళు మాత్రం ఆ విగ్రహ కొలనులో పడవేయాలి. అందులో రాళ్ళు ఉండటం షరతుకాదు. అందులో పడటమే ముఖ్యం. ఒకవేళ అక్కడ పడి బైటికి వచ్చేసినా అభ్యంతరం లేదని మత విద్వాంసుల చర్చల ద్వారా తెలుస్తుంది. ఈ విషయాన్ని ఇమాం నవవి గారు తన మత గ్రంథం "షర్హె ముహజబ్"లో తెలియజేసారు.

షైతానుకు కొట్టవలసిన రాయి సైజు శెనగ గింజ కన్నా కొంచెం పెద్దదిగా ఉండాలి. రాళ్ళు రువ్వే కార్యక్రమం ముగిసినచో ఖుర్బాని అర్పించాలి. ఖుర్బాని జంతువును కోసేటప్పుడు

"بسم الله والله اكبر ' اللهم هذا منك و لك "

అల్లాహ్ దివ్య నామముతో ఆరంభించుచున్నాను. మరి ఆయనే అతి గొప్ప ప్రభువు. అల్లాహ్ ఈ జంతువును నీవే నాకు కలుగజేసావు. కావున నీకే అర్పించుకొనుచున్నాను. జంతువును ఖిబ్లా వైపు పడుకోబెట్టి కోయవలెను. కాని ఒంటెలో ప్రత్యేక పద్ధతిని పాటించాలి. దాన్ని నిలబెట్టి ఎడమ చేతిని కట్టేసి గొంతు క్రింద ఈటెతో పొడిచిన పిదప అది భూమి మీద పడిన తరువాత కోయవలెను.

---

1. సహీహ్ ముస్లిం షరీఫ్.

ఆవు, పొట్టేలును ఎడమవైపు పడుకోబెట్టవలెను. ఖిబ్లా వైపు జబహ్ చేయనిచో ఏమి అభ్యంతరం లేదు, కార్యం నెరవేరును. కాని సున్నత్ పద్ధతిని విడిచినట్లవుతుంది. ఎందుకంటే జబహ్ చేయునప్పుడు ఖిబ్లావైపు మళ్ళించడం సున్నతు మాత్రమే, ఫరజ్‌కాదు.

తను చేసిన ఖుర్బాని మాంసం సేవించుట, భుజించుట మంచిది. ఇతరులకు బహూకరించుట, దానము చేయుట మంచికార్యాలు. అల్లాహ్‌తఆలా ఇలా తెలిపారు:

فكلوا منها و أطعموا البائس الفقير

ఆ మాంసాన్ని మీరు తినండి, మరి వృద్ధులకు, పేదవారికి, బిచ్చగాళ్ళకు కూడా పంచిపెట్టండి.

ఖుర్బాని పరిమిత గడువు అయ్యామె తష్రీఖ్: (11,12,13 జుల్‌హజ్ తారీఖులు) పండుగ రోజుకాక తరువాత మూడవ రోజు సూర్యాస్తమయము వరకు ఖుర్బాని గడువు కలదని మత విద్వాంసులు అభిప్రాయాలలో అతి నిజమైనది. కావున ఖుర్బాని పరిమితి కాలము బక్రీదు పండుగ రోజు తరువాత మూడు రోజులు. ఒంటె, లేక ఇతర జంతువులు ఖుర్బాని అర్పించిన తరువాత తల వెంట్రుకలు పూర్తిగా తీసివేయడం లేక తల మొత్తం వెంట్రుకలు చిన్నవిగా చేయవలెను. హల్ఖ్ (గుండు గీయడం) చాలా మంచిది. ఎందుకనగా ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) గారు గుండు చేయించుకునే వారిపై కరుణ కలుగు నట్లు మరియు వారి పాప విముక్తి కొరకు మూడుసార్లు దువా అడిగారు. తల వెంట్రుకలు చిన్నవి చేయించుకునే వారిపై దైవలీల కొరకు ఒక్కసారి మాత్రం ప్రార్థించారు.

గమనిక: వెంట్రుకలు చిన్నవి చేయించుకునేవాడు తలంతటా చేయించాలి. ఏదో ఒక భాగం నుంచి చేయడం చెల్లదు. కాని స్త్రీలు మాత్రం జడ భాగాలలో ప్రతి భాగం నుంచి ఒక అంగుళం లేక మరి కాస్త తక్కువ వెంట్రుకలు చిన్నవి చేయవచ్చును.

పెద్ద షైతాను విగ్రహానికి రాళ్ళు రువ్వి ఖుర్బాని ఇచ్చి, తల వెంట్రుకలు పూర్తిగా గొరిగించి లేక చిన్నవిగా చేయించిన తరువాత ఇహ్రాంల నిబంధనలన్నియు తొలగిపోవును. స్త్రీ పురుషులు సంభోగం మాత్రం చెల్లదు. దీన్ని తహల్లులే అవ్వల్ అని అంటారు. దీని తరువాత అత్తరు సుగంధాలు సేవించవచ్చును. మక్కా షరీఫ్ ప్రయాణం తవాఫ్ ఇఫాజ్ (హజ్ కోసం తవాఫ్) కొరకు చేయవచ్చును. కావున హజరత్ ఆయిషా గారు ఇలా ప్రకటించారు:



"كنت أطيب رسول الله ﷺ لإحرامه قبل أن يحرم و لحله قبل أن يطوف بالبيت.... (البخاری ومسلم)

హజరత్ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివసల్లం)గారికి ఇహ్రాం కట్టక ముందు ఇహ్రాం విప్పిన పిమ్మట హజ్జు ప్రత్యేక తవాఫ్ చేయక ముందు అత్తరు అలవాటుగా పూసే దానిని. (బుఖారి ముస్లిం)

హజ్జు తవాఫ్‌ను తవాఫ్ ఇఫాజ లేక తవాఫ్ జియారా అని అంటారు. ఇది హజ్జు రుకున్ కాబట్టి తప్పకుండా చేయవలెను. లేనిచో హజ్జు నెరవేరదు. ఈ విషయం అల్లాహ్(తఆలా) ఇలా ఆదేశించారు:

( ثم ليقضوا تفثهم وليوفوا نذورهم وليطوفوا بالبيت العتيق ) (١)

వారందరూ తమ మురికిని దూరము చేసుకోవాలి, మరి మొక్కుబడులను చెల్లించవలెను. పవిత్రమైన పాత (పవిత్ర) గృహము (కాబతుల్లా) చుట్టు తవాఫ్ చేయవలెను.

ఈ తవాఫ్ మరి మఖామ్ ఇబ్రాహీం వెనుక రెండు రకాతులు నమాజు చేసిన తరువాత హాజీలు మరియు తమత్తు- చేయు హాజీలు సఫా, మర్వా పర్వతాల మధ్య సఅయ్ చేయవలెను. ఇది హజ్ కోసము చేయు సఅయ్, అది ఉమ్రా కోసం చేసినది.

మత విద్వాంసులు అభిప్రాయపడ్డ వాఖ్యాలలో ఇది అతి స్పష్టమైనది, ఇదే ప్రకారంగా హజరత్ ఆయిషా వారు తెలిపిన ఈ హదీసు: మేము ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) గారి వెంట బయలుదేరాము. ఆయన మాకు ఇలా తెలిపారు:

" من كان معه هدی فليهل بالحج مع العمرة ثم لا يحل حتى يحل منهما جميعاً "

హదీ (ఖుర్బాని జంతువు) తన వెంట తెచ్చుకున్న వ్యక్తి హజ్జు, ఉమ్రా రెండూ కలిపి చేయాలి. అవి రెండు ముగిసే వరకు ఇహ్రాం నిబంధనలు పాటించవలెను.

తరువాత ఆమె ఇలా తెలిపారు:

---

1. అల్ హజ్ : 29

" فطاف الذين أهلوا بالعمرة بالبيت و بالصفا و المروة ثم صلوا ثم طافوا طوافاً آخر بعد أن رجعوا من منى لحجتهم....( رواه البخارى ومسلم)

ఉమ్రా సంకల్పంతో ఇహ్రాం కట్టినవారు బైతుల్లా తవాఫ్ చేసి, సఫా మర్వాల సఅయ్ ముగించిన తరువాత ఇహ్రాం విప్పివేసిరి. తరువాత తమ హజ్జు కోసం మినా నుంచి వచ్చి తవాఫ్ చేసిరి. ఈ తవాఫ్ సఫా, మర్వా మధ్య సఅయ్ అని ఈ హదీసు విమర్శకుల అభిప్రాయాలలో అతిస్పష్టమైనది. ఈ విషయానికి మరో ఆధారం బుఖారి షరీఫ్‌లో గల ఈ హదీసు: హజ్జె తమత్తు గురించి అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్‌హు) గారు ప్రశ్నింపబడ్డారు. దానికి ఆయన ఇలా సమాధానమిచ్చారు.

" أهل المهاجرون و الأنصار و أزواج النبى صلى الله عليه وسلم فى حجة الوداع و أهللنا فلما قد منا مكة قال رسول الله صلى الله عليه وسلم اجعلوا إهلالكم بالحج عمرة الا من قلد الهدى "

ప్రవక్త అనుచరులు (ముహాజిర్లు, అన్సారులు) ఆయన భార్యలు మరియు మేమందరము కలిసి ఇహ్రాం కట్టాము. మక్కా షరీఫ్ చేరుకున్న తరువాత దైవప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా తెలిపారు: మీ హజ్జు నిర్ణయాన్ని ఖుర్బాని జంతువు వెంట తీసుకొచ్చినవారు తప్ప మీరందరూ ఉమ్రాగా మార్చుకోండి.

కావున మేమందరము తవాఫ్, సఅయ్ చేసికొని ఇహ్రాం దుస్తులు మార్చుకొన్నాము. మరియు స్త్రీలతో కలుసుకున్నాము. కాని ఖుర్బాని జంతువు వెంటబెట్టుకొచ్చిన వారు హజ్జు ముగిసిన గడువు వరకు ఇహ్రాం దుస్తులలోనే ఉండిపోయారు.

తరువాత జుల్‌హజ్ 8వ తేదీన ఆ మహానుభావుడు మమ్ములను హజ్జు ఏర్పాటు చేసుకోమని ఆజ్ఞాపించెను. హజ్జు కార్యాలు ముగిసిన తరువాత మేము కాబ తవాఫ్, సఫా, మర్వా సఅయ్ చేసాము.

ఇదిలా ఉండగా ముస్లిం షరీఫ్‌లో జాబిర్ (రజియల్లాహు అన్‌హు) గారి హదీసు ద్వారా వారు ఒకే తవాఫ్ చేసిన వార్త హజ్జె ఖిరాన్ (ఖుర్బాని జంతువుతో సహ హజ్జు కలిసి చేయువారి) గురించి తెలిపినది.



ఇదే ప్రకారంగా హజ్జె ఇఫ్రాద్ (హజ్జు మాత్రం) చేసినవారు బక్రీదు పండుగ నాటి వరకు ఇహ్రాం మీదనే ఉండి ఒకే సఅయ్ చేయాలి. మక్కా చేరుకున్న వెంటనే చేయు (తవాఫ్ ఖుదూం) చేయునప్పుడు ఇఫ్రాద్ ఖిరాన్[1] చేయు వ్యక్తులు సఅయ్ చేసినట్లయితే వారు హజ్జు కొరకు ప్రత్యేకంగా సఅయ్ చేయనవసరం లేదు. ఈ ప్రకారంగా ఆయిషా ఇబ్నె అబ్బాస్ జాబిర్ (రజియల్లాహ్ అన్‌హుమ్)గారు వివరించిన హదీసులన్నిటిని పాటించినట్లు అవుతుంది.

✧✧✧

1. ఇఫ్రాద్ అంటే హజ్ మాత్రం చేయుట. ఖిరాను అంటే హజ్, ఉమ్రాలు కలసి చేయుట.

## 12వ భాగం

# ఖుర్బాని రోజు 10వ తారీఖున చేయవలసిన పనులు

1. పెద్ద షైతానుకు రాళ్ళు కొట్టడం
2. ఖుర్బాని ఇవ్వడం
3. తల గొరిగించడం (గుండు చేయడం) లేక తల మొత్తం వెంట్రుకలు చిన్నవి చేయడం.
4. తవాఫె ఇఫాజా లేక జియారహ్
5. సఫా, మర్వా మధ్య సఅయ్ చేయడం.

పై పనుల క్రమం తప్పిన అభ్యంతరం లేదని ప్రవక్త గారితో తెలిసిన విషయం. సామాన్యంగా మతి మరుపు కలుగుతూ ఉంటుంది. కాబట్టి ఈ పనులు ముందు, వెనుక చేసినా చెల్లుతుంది. ఆ రోజు తవాఫ్‌కు ముందు సఅయ్ చేశామని ప్రశ్నించగా తప్పు లేదు అని ప్రవక్తగారు సమాధానం ఇచ్చినట్లు హదీసులు కలవు.

పెద్ద షైతానుకు రాళ్ళు కొట్టి, ఖుర్బాని ఇచ్చి, తల గొరిగిన వ్యక్తి ఇహ్రాం దుస్తులు మార్చుకుని ఇహ్రాంకు ముందున్న సాధారణ జీవితాన్ని గడపవచ్చు. మరి తవాఫ్ సఅయ్ రెండు చేసినట్లయితే భార్య సుఖాన్ని కూడా చవిచూడ వచ్చును.

హాజి జమ్‌జమ్ నీళ్ళు తనివితీర తాగడం మంచిది. అప్పుడు ఏవైనా కోరికలు కోరవచ్చును. అవి నెరవేరునని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ప్రకటించినట్లు హదీసు ఆధారం కలదు. అదికాక సహీహ్ ముస్లిం షరీఫ్‌లో హజరత్ అబూజర్ (రజియల్లాహ్ అన్‌హు)గారు మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారితో ఇలా ప్రకటించారు:

అది మధురమైన పానీయం ( "انه طعام طعم" ). అబూదావూద్‌గారి హదీసులో ఈ వాక్యము కూడా కలదు. అది రోగ నివారిణి.
"وشفاء سقم"

తవాఫె, ఇఫాజా, మరి సఅయ్ చేసిన తరువాత హాజి మినాకు తిరిగి వెళ్ళాలి. అక్కడ మూడు పగళ్ళు రాత్రులు గడపాలి. ప్రతి పగలు జొహర్ వేళకు కొంచెం ముందు పొద్దువాలగానే మూడు షైతాన్ విగ్రహాలకు ఏడేడు చొప్పున 3



రోజులు రాళ్ళు రువ్వాలి. ఈ పనిలో క్రమం చాలా అవసరం. ముందుగా మస్జిదే ఖైఫ్ దగ్గరున్న తొలి షైతాను విగ్రహానికి 7 చిన్న రాళ్ళు కొట్టాలి. ప్రతి రాయితో చేతులు పైకెత్తి ఆ విగ్రహానికి కొంచెం దూరంగా నిలబడి దాన్ని ఎడమ వైపు ఉంచి ఖిబ్లా (కాబతుల్లా) వైపు ముఖమును ఉంచాలి. అక్కడ రెండు చేతులెత్తి దువా అడగాలి. ఆ తరువాత రెండవ షైతానుకు రాళ్ళు రువ్వాలి. పై పద్ధతులన్నీ పాటించాలి. ఆ తరువాత 3వ షైతానుకు రాళ్ళు రువ్వాలి. కాని అక్కడ నిలచి (దువా చేయకుండా) సాగిపోవాలి.

రెండవ రోజు కూడా ఇదే ప్రకారంగా 3 షైతాన్లకు రాళ్ళు రువ్వాలి. ఈ రెండు రోజులు వరుసగా రాళ్ళు రువ్వడం హజ్ ముఖ్య పనులలో ఒకటిది. అలాగే మినా మైదానంలో ఈ రెండు రాత్రులు గడపడం తథ్యము. కాని (హాజిలకు) నీటి సరఫరా చేయువారు, మరియు జంతువులు మేపువారు అక్కడ రాత్రులు గడపకున్నా ఎలాంటి అభ్యంతరం లేదు.

రెండు రోజులు వరుసగా రాళ్ళు రువ్విన వ్యక్తులు మినా నుంచి తరలిపోవచ్చును. కాని సూర్యాస్తమయానికి ముందు అక్కడ నుంచి బయలుదేరవలెను.

మూడవ రాత్రి గడిపి, ఆ పగలు షైతానులకు రాళ్ళు కొట్టడం చాలా మంచిది. ఎక్కువ పుణ్యకార్యమని చాటిచెప్పుచున్న ఈ దైవ వాక్యము కలదు.

( وانكروا الله فى أيام معدودات فمن تعجل فى يومين
فلا إثم عليه و من تاخر فلا إثم عليه لمن اتقى )

(లెక్కింపబడ్డ) ఏర్పాటు చేయబడ్డ రోజులలో అల్లాహ్‌ను బాగా తలచుకోండి. రెండు రోజులలో అక్కడ నుంచి వెళ్ళినా అభ్యంతరం లేదు. (అల్లాహ్‌పై మిక్కిలి భక్తితో) అక్కడే మూడవ రోజు ఆగిన ఎలాంటి అభ్యంతరమూ లేదు.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు రెండు రోజులలో వెళ్ళవచ్చునని అనుమతించారు. కాని ఆయన రెండు రోజులలో అక్కడ నుంచి వెళ్ళకుండా 3వ రోజు పొద్దు తిరిగే వరకు ఉండి మూడు షైతానులకు కంకర్లు (గులకరాళ్ళు) కొట్టి జొహర్ నమాజు చేయకుండా మక్కాకు బయలుదేరి వెళ్ళారు.

షైతానులకు రాళ్ళు కొట్టలేని ఆడ, మగ, పిల్లల తండ్రి, పాలకుడు, రక్షకుడు వారి తరపున రాళ్ళు కొట్టవచ్చును. ఇందుకు ఆధారము హజరత్ జాబిర్ (రజియల్లాహు అన్‌హు) గారు తెలిపిన ఈ హదీసు:

"మేము రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివసల్లం) వెంట హజ్‌కు వెళ్ళాము. మాతో పిల్లలు, స్త్రీలు కూడా ఉన్నారు. వారి రాళ్ళు మేమే కొట్టాము."[1]

అలాగే గర్భముతో ఉన్న స్త్రీలు, వయసు మళ్ళిన వారు ఏదో రోగం వలన రాళ్ళు కొట్టలేనివారు ఈ బాధ్యత ఇతరులకు అప్పగించవచ్చును. తమ తరఫున ప్రతినిధులను నియమించవచ్చును.

( فاتقوا الله ما استطعتم )

వీలైనంత వరకు అల్లాహ్ భక్తిని పాటించమనే దైవ సందేశము కలదు.

షైతానులకు రాళ్ళు రువ్వడానికి అధిక సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకుంటారు. కాని సమయం దాటిపోతే మరలా కొట్టుట (ఖజా) వీలుకాదు. కాబట్టి ఈ పనికి మాత్రం ప్రతినిధులను నియమించడానికి అనుమతి కలదు. ఇవికాక వేరే పనులన్ని తానే స్వయంగా చేయాలని ఆచారము కలదు. కావున అల్లాహ్ (తఆలా) ఇలా ప్రకటించారు.

( وأتموا الحج و العمرة لله )

అల్లాహ్ అంగీకారము కోసము మీరే స్వయాన హజ్, ఉమ్రా పనులు పూర్తి చేయవలెను.

గమనిక: తవాఫ్, సఅయ్ కాల వ్యవధి రాళ్ళు కొట్టె దానికన్నా ఎక్కువ. అలాగే అరఫాత్‌లో వేచి యుండటము, ముజ్దలిఫా, మినాలో గడపటం కూడా తక్కువ కాలపరిమితి కలదే. కాని వీలుకానిదయితే కాదు, మరియు పూర్వికులు మత విద్వాంసులు, వికలాంగులకు, రోగులకు, వీలుకాని వారి తరఫున ఇతరులు రాళ్ళు కొట్టిన చెల్లునని అభిప్రాయపడ్డారు.

దైవ ఆరాధనలు విధేయతలు నిర్ణయం ప్రకారం నెరవేరును. ఇందులో ఏ ఒక్కటి తల పెట్టాలన్నా ఆధారాలు, రుజువులు ముఖ్యము. ప్రతినిధి ముందుగా తమ రాళ్ళు కొట్టాలి. తరువాత ఆయనకు బాధ్యత నిచ్చిన వ్యక్తి తరఫున అక్కడ రాళ్ళు కొట్టవలెను. ఆయన ముగ్గురు షైతానులకు వరుసగా రాళ్ళు కొట్టి తిరిగి మరలా అతనికి బాధ్యత నిచ్చిన వాని తరఫున రాళ్ళు కొట్టడంలో రెండు పనులు అవుతాయి. కష్టమూ పెరుగుతుంది.

( و ما جعل عليكم فى الدين من حرج )

అల్లాహ్ మత విషయములో మీపైన ఎలాంటి కష్టాన్ని విధించలేదు. ఇందుకని ప్రవక్తగారి ఆదేశము ఇది: సులువుదనాన్ని, మంచి అవకాశాలను సమకూర్చండి.

1. సునన్ ఇబ్నె మాజా.



మానవులకు కష్టాన్ని కలిగించకండి. ఇలా రెండుసార్లుగా రాళ్ళు కొట్టడంలో కష్టాన్ని మోపినట్లు ప్రవక్త అనుచరుల నుంచి మనకేమి తెలియలేదు. వారు ఇలా చేసియుంటే ఆ వార్త మనకంది ఉండేది.

హాజి మస్జిదేహరం (కాబతుల్లా చుట్టుప్రక్కల) నివాసి కానిచో హజ్జు పద్ధతులలో తమత్తు లేక ఖిరాన్‌ను పాటించిన వాడైతే ఒక పొట్టేలు ఖుర్బాని ఇవ్వాలి. లేక ఒంటె మరి ఆవులో 7వ భాగాన్ని దైవసన్నిధిలో అర్పించవచ్చును. నీతి నిజాయితీతో మంచి రీతిగా సంపాదించిన డబ్బు అయివుండాలి. ఎందుకంటే అల్లాహ్ పవిత్రుడు, అపవిత్రతను అంగీకరించడు.

"ان الله طيب لا يقبل الا طيباً"

ముస్లిం అక్కడికి వచ్చి ఎవరి దగ్గర ఏమి అడుగకూడదు. అక్కడ రాజులున్న, ఐశ్వర్యవంతులున్నను, ఖుర్బాని జంతువుకు లేక ఏ ఇతర కార్యానికి వారి సహాయం ఆశించరాదు. తానే స్వయంగా ఖుర్బాని జంతువు వేరే దాన ధర్మాలు అర్పించుకోవలెను. అడుక్కోవడం తప్పని, చేయరానిదని దైవప్రవక్తగారి ద్వారా ప్రకటించిన అనేక వాక్యములు కలవు. ఎవరిని ఆశించని వ్యక్తిని ప్రవక్తగారు పొగిడారు. తమత్తు, ఖిరాను హజ్జులు చేయు హాజికి ఖుర్బాని అర్పించుకునే శక్తి లేనిచో హజ్జు ప్రదేశంలో మూడు రోజులు తిరిగి స్వదేశమున ఏడు రోజులు మొత్తం 10 ఉపవాసాలు ఉండాలి. హజ్జు ప్రదేశంలో ఉండవలసిన మూడు రోజులు పండుగ (జుల్‌హజ్జు 10వ తేదీకు) ముందు లేక 11,12,13 (అయ్యామే తష్రీఖ్)లలో ఉండవచ్చును. ఈ విషయము పవిత్ర ఖురానులో ఇలా వివరించబడ్డది.

(فمن تمتع بالعمرة الى الحج فما استيسر من الهدى فمن لم
يجد فصيام ثلاثة أيام فى الحج و سبعة إذا رجعتم)

ఉమ్రా నుంచి హజ్జు వరకు లాభము పొందువాడు (అనుభవించువాడు.) తన శక్తి ప్రకారం (కలిగినంత) ఖుర్బాని ఇవ్వాలి. ఇది వీలుకాని పక్షములో హజ్జు ప్రదేశమున మూడు రోజులు ఉపవాసము మరి తన ఊరికి చేరుకున్న తరువాత ఏడు రోజులు ఉపవాసములు ఉండవలెను. ఇవి మొత్తం పది ఉపవాసములు మస్జిదేహరాం దగ్గర నివాసం లేని వారికి ఈ ఆజ్ఞ వర్తిస్తుంది.

సహీహ్ బుఖారిలో హజరత్ ఆయిషా మరియు ఇబ్నె ఉమర్ (రజియల్లాహ్ అన్‌హుమ్)గారి నుంచి వెలువడిన హదీసు ద్వారా ఇలా తెలిసినది.

لم يرخص فى ايام التشريق أن يصمن إلا لمن لم يجد الهدى

ఖుర్బాని ఇచ్చుటకు వీలుకాని వ్యక్తికి తప్ప మరెవ్వరికి తష్రీబ్ (11,12,13వ తేదీలు) పండుగ తరువాత మూడు రోజులలో ఉపవాసముతో గడుపుటకు అనుమతి ఇవ్వబడలేదు. ఇందులో అతిమంచి పద్ధతి ఏమిటంటే అరఫా రోజుకు ముందే మూడు ఉపవాసములు ఉండడము. ఇలా అయితే అరఫా రోజు ఉపవాసము లేకుండా గడపవచ్చును. ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా అమలు చేసారు. అరఫాత్ రోజున అరఫాత్‌లో ఉపవాసము ఉండకూడదని అన్నారు. ఆ రోజు ఉపవాసము లేకుంటేనే మంచిది. అల్లాహ్‌ను బాగా తలుచుకొని ప్రార్థన చేయుటకు వీలుగా ఉండును. అక్కడ మూడు ఉపవాసములు, తరువాత తన స్వదేశములో ఏడు ఉపవాసములు వరుసగా ఉండనవసరం లేదు. ఇలాంటి షరతులు అల్లాహ్ లేక ఆయన ప్రవక్త ఎవ్వరు విధించలేదు. కాని ఏడు ఉపవాసాలు మాత్రం హాజి తన స్థలానికి చేరుకున్న తరువాత ఉండాలని అల్లాహ్ ఆజ్ఞాపించాడు.

( و سبعة اذا رجعتم )

ఖుర్బాని ఇచ్చు సౌకర్యము లేని వ్యక్తి రాజులు, ధనవంతుల వద్ద డబ్బు అడిగి ఖుర్బాని ఇవ్వడానికన్న ఉపవాసము ఉండడం చాలా గొప్ప విషయము. కాని ఇలాంటి వ్యక్తి ఎవరిని అడగకుండా పరుల సొమ్ముకు ఆశ పడే అలవాటు లేక, అతని మీద దయతో ఎవడైనా ఖుర్బాని జంతువు ఇచ్చినచో దాన్ని దేవునికి అర్పించవచ్చును. కాని ఇప్పుడు సహజంగా జరిగేది ఏమిటంటే కొందరు ఇతరుల పేరు చెప్పి ప్రభుత్వం నుంచి లేక ధర్మదాతల నుంచి సహాయం అర్జించడం, పాపము మరియు అవినీతి సొత్తుతో పొట్టనింపుకొనుట. ఈ పాపాన్నుంచి అల్లాహ్ మనందరిని కాపాడమని ప్రార్థిస్తున్నాను.

✧✧✧



13వ భాగం

# హాజీలు చేయవలసిన శుభకార్యములు

1. మంచిని ప్రచురించవలెను. ధర్మాన్ని చాటి చెప్పవలెను.
2. చెడును తిరస్కరించవలెను. అవినీతిని ఖండించవలెను.
3. అందరితో కలసి రోజుకు ఐదు వేళలా నమాజు సలపవలెను.

ఈ ప్రకారం ఖురాను ద్వారా మరి ప్రవక్త మాటల ద్వారా అల్లాహ్ ఆజ్ఞాపించాడు.

కాని ఈ కాలం మక్కా నివాసులు మసీదులకు హాజరు కాకుండా తమ తమ గృహాలలోనే నమాజులు చేస్తున్నారు. మసీదులలో నమాజులు లేవు. ఇది తప్పు మరియు ఇస్లాం చట్ట విరుద్ధం దీన్ని ఖండించవలెను.

(ముస్లిం) ప్రజలు మసీదుల్లోనే ప్రతివేళ నమాజు చేయవలసినదిగా ఆజ్ఞాపించబడ్డారు.

హజరత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమ్మె మక్తూం గారు నేను గుడ్డివాడిని, నా ఇల్లు మసీదుకు దూరంగా ఉందని తన ఇంట్లోనే నమాజు చేసుకొనుటకు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారి దగ్గర అనుమతి కోరారు. దానికి సమాధానంగా ప్రవక్తగారు ఆయన్ను ఇలా ప్రశ్నించారు.

"هل تسمع النداء بالصلوة"

ప్రతి నమాజుకు ఇవ్వబడే అజాన్ వింటావా? అవును అని సమాధానమిచ్చారు. అప్పుడు ప్రవక్తగారు ఇలా అన్నారు. నీ కోరికను నెరవేర్చలేను. కాబట్టి మసీదుకొచ్చి నమాజు చేయవలెను.

నమాజు కొరకు మసీదులకు రాని వారి గురించి ప్రవక్తగారు ఇలా హెచ్చరించారు.

"لقد هممت أن آمر بالصلاة فتقام ثم آمر رجلاً فيؤم الناس ثم انطلق الى رجالٍ لا يشهدون الصلاة فأحرق عليهم بيوتهم بالنار"

అందరు మసీదులో నమాజు కొరకు చేరుకోవలసినదిగా ఆజ్ఞాపించాను. ఇఖామత్ (ఆరాధనకు సిద్ధపడగా) వారికి నమాజు చేయించడానికి ఒక ఇమాం (నాయకున్ని) నియమించి నేనే స్వయంగా అందరి గృహాలు తనిఖీ చేసి మసీదుకు పోకుండా అక్కడే ఉన్నవారి గృహాలను కాల్చివేయుదును.

ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ప్రవక్తగారితో విని వివరించిన ఒక హదీసు ఈ ప్రకారంగా ఉంది.

"من سمع النداء فلم يأت فلا صلاة له إلا من عذر"(١)

నమాజు పిలుపు విన్న వ్యక్తి ఎలాంటి ఆపద కష్టము లేక అందరితో సమానంగా నమాజు చేయనిచో వాడి నమాజు నెరవేరదు.

సహీహ్ ముస్లింలోని ఒక హదీసు హజరత్ ఇబ్నె మసూ్వద్‌గారు ప్రకటించినది.

"من سره أن يلقى الله غداً مسلماً"

మీలో ఎవరైనా రాబోవు రోజున ముస్లింగా అల్లాహ్‌ను కలుసుకోవాలని కోరిక గలవాడు అజాన్ (నమాజు పిలుపు) వినిన తక్షణం మసీదుకు వెళ్ళి ఐదు వేళల నమాజులు వరుసగా (క్రమంగా) చదివాలి. ఎందుకంటే మీ ప్రవక్త కోసం అల్లాహ్ మంచి నియమాలను విధించాడు. నమాజులు అందుకు సంబంధించినవి. ఒంటరిగా తన ఇంట్లోనే నమాజు చేసే వ్యక్తి మాదిరి మీరందరూ కూడా తమ గృహాలలో నమాజు చేస్తే మీ ప్రవక్త సున్నతు (ధర్మ పద్ధతి) ఆయన ధర్మ బాటను తిరస్కరిస్తే మార్గభ్రష్టులవుతారు. మీలో ఎవరైనా శరీర పరిశుద్ధత పొంది మంచిగా ఉజూ చేసి (నమాజు కొరకు) మసీదుకు వెళ్ళితే వేసిన ప్రతి అడుగుకు ఒక పుణ్యము లభిస్తుంది. అల్లాహ్ అతన్ని ఒక్కొక్క మెట్టుపైకి లేపుతాడు. మరి ఒక్కొక్క అడుగుకు ఒక పాపాన్ని మన్నించుతాడు. కావున మసీదులో నమాజుకు రాని వాడు పెద్ద మునాఫిఖ్ (కపటకారి). ఆ రోజుల్లో మానవుడు ఇద్దరి మీద భారం మోపి నమాజుకు చేరుకునేవాడు.

4. హాజీలు (ధర్మ యాత్రికులు) మరియు ఇతరులు అల్లాహ్‌కు అయిష్టమయ్యే పనులకు దూరం కావాలి. వ్యభిచారం, దొంగతనం, వడ్డీ తీసుకోవడం, అనాథ బాలబాలికల సొమ్ము కాజేయడం వ్యాపారాలలో మోసం, పదిలంగా (అమానతు) ఉంచిన సొమ్ము అపహరించడం, మత్తు పదార్థాలు సేకరించడం, పొగ త్రాగడం (హద్దుమీరి) చీలమండలం క్రింద వరకు బట్టలు ధరించడం, గర్వపడడం, అసూయ చెందడం, (ఇతరుల సంపదలను చూసి

1. ఇబ్నె మాజహ్.



ఓర్వలేనితనము) రియా (పై మెరుగులకు అలవాటుపడడం) గీబత్ (వీపు వెనుక చెడు పలకడం) చాడీలు చెప్పడము, ముస్లిములను ఎగతాళి చేయడం, మానవున్ని మైమరిపించే సాధనాలు ఉపయోగించడం, సంగీత వాయిద్యములు ఉపయోగించడం, పాటలు గీతాలు వినడం, రేడియో, టెలివిజన్ ద్వారా ప్రసారం చేయబడే ఉపయోగపడని కార్యక్రమాలల్లో సమయం గడపడం, జూదము, చదరంగం వగైరా ఆటలు ఆడడం, ప్రాణులను చిత్రీకరించడం వంటి పనులన్ని పెద్ద తప్పులు. ఘోరపాపాలు.

పై పేర్కొన్న పనులన్నింటినీ అల్లాహుతఆలా ప్రతిపూట ప్రతి ప్రదేశంలో తమ విధేయుల కొరకు నిషేధించాడు. కావున హజ్జు చేయువారు మరియు అల్లాహ్ పవిత్ర గృహం మక్కా షరీఫ్ నివాసులు ఈ పనులు చేయకూడదు. ఎందుకంటే ఈ పుణ్య ప్రదేశంలో చేయబోవు తప్పుల పాపం రెట్టింపు అవును శిక్ష కూడా గొప్పదే. కావున అల్లాహుతఆలా ఈ సందేశం గమనించండి.

(ومن يرد فيه بإلحادٍ بظلم نذقه من عذاب أليمٍ)

అందులో (ఆ పవిత్ర ప్రదేశంలో) అవినీతి దౌర్జన్యానికి పాటుపడిన వ్యక్తికి బాధ, నొప్పితో నిండిన శిక్ష విధిస్తాము.

ఈ పవిత్ర స్థలములో అవినీతికి పాల్పడిన వ్యక్తికి విధించనున్న శిక్ష గురించి అల్లాహ్ ఈ విధంగా ప్రకటించాడంటే అది చేసిన వ్యక్తి ఫలితమెంత భయంకరంగా ఉంటుందో ఆలకించండి.

నిస్సందేహంగా అది మిక్కిలి బాధకరముగాను, చాలా కఠినముగాను ఉంటుంది. అందుకే అవినీతి, దౌర్జన్యము మరియు అన్ని పాపాలకు అందరూ ఎల్లప్పుడు దూరంగా ఉండవలెను.

ఇలాంటి తప్పుడు పనులు చేయకుంటేనే హజ్జు పుణ్యము మరియు పాపాల మన్నింపు మానవులకు లభించును. వారు పవిత్రులవుతారని మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు తెలిపారు.

"من حج فلم يرفث ولم يفسق رجع كيوم ولدته أمه"

హజ్జు యాత్రకు వెళ్ళిన వ్యక్తి తప్పుడు పనులకు, (చెడు పనులకు) చెడు మాటలకు దూరంగా ఉండి తన స్వదేశానికి తిరిగి వచ్చినవాడు అదే రోజు ప్రసవింపబడ్డ బిడ్డతో సమానము. అంటే ఏ పాపాన్ని ఎరుగని పసికందు లాంటివాడు.

పై ప్రాయబద్ధ పాప కార్యముల కన్నా పెద్దవి, ఘోరమైనవి మరణించిన వారిని పిలుచుట, వేడుకొనుట, వారితో సహాయము అర్జించుట, వారి కోసం మొక్కుబడులు చేయుట, వారి పేరు మీద జంతువులను బలి చేయుట, వారిని పిలుచువారు తలచువారికి అల్లాహ్ దగ్గర వారి తరపున సిఫారసు లభించునని నమ్మడం, రోగ నివారణ వారితో లభించునని ఆశించుట ఇల్లు వదిలిన వారు ఆచూకి తెలియని వారిని తిరిగి ప్రత్యక్షము చేయు శక్తి వారికుందని భావించడం వంటివి అన్నీ షిర్కె అక్బర్ (దేవునితో సాటి కల్గించు భయంకర పాపము). దీన్ని అల్లాహ్ తప్పుగా పరిగణించాడు. ఇది అంధకాలంలో బహు దైవారాధకులు కల్పించిన మతము. దీన్ని నిషేధించడానికి (ఖండించడానికి) అల్లాహ్ అనేక ప్రవక్తలను అవతరింపజేసాడు. ఎన్నో మత గ్రంథాలు ఉద్భవింపచేసాడు. కావున హజ్జు చేయు పుణ్యమూర్తులు ఈ ఘోరపాపాన్ని విడిచిపెట్టాలి. దీనికి పూర్వం ఇలాంటి పాపానికి పాల్పడి ఉంటే తౌబహ్ (అల్లాహ్‌తో పాపమన్నింపు) వేడుకోవాలి. దీని తరువాత మరో హజ్జు చేయాలి.

ఎందుకంటే షిర్కె అక్బర్ (అతి పెద్ద బహుదైవారాధన) చేసుకున్న భక్తి పనులన్నింటిని పొట్టన పెట్టుకొంటుంది. ఈ విషయాన్ని అల్లాహ్ ఇలా తెలిపాడు.

( ولو أشركوا لحبط عنهم ما كانوا يعملون )

వారందరూ షిర్క్ చేసినట్లయితే వారి పనులన్ని వృధా అవుతాయి.

షిర్కె అక్బర్ గురించి కొన్ని విషయాలివి. ఇక షిర్కె అస్గర్‌కు సంబంధించిన పనులు:

1. అల్లాహ్ తప్ప ఎవరి పేరుపైనైన ఒట్టేసుకోవడం: నబి, కాబతుల్లా, నీతి న్యాయము పేరుతో ఒట్టేసుకోవడం.

2. పేరు, ప్రతిష్ఠల కోసం పాటుపడడం.

3. అల్లాహ్ మరి మీరు ఎంతబాగా తలిచారు అనడం.

4. అల్లాహ్ మరి నీవు లేకుంటే ఏమయ్యేదో అనడం.

5. ఈ భాగ్యము అల్లాహ్ నుంచి మరి నీ నుంచి లభించినది అని భావించడం.

ఇక ఎన్నో ఇలాంటి పనులు షిర్క్‌కు సంబంధించినవే. ఇవి మనము తలపెట్టకూడదు. మనవారిని కూడా హెచ్చరించాలి. ఎందుకంటే హజరత్ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివ సల్లం) గారితో ఈ విధంగా రుజువైనది.

"من حلف يغير الله فقد كفر أو أشرك" (١)

1. అహ్మద్, అబూ దావూద్ తిర్మిజిగారి హదీసు గ్రంథాలలో ఈ హదీసు కలదు.



1. అల్లాహ్‌ను వదిలి మరెవరి పేరుతోనైనా ఒట్టేసుకొన్న వ్యక్తి అల్లాహ్‌ను తిరస్కరించాడు. లేక సాటికల్పించాడు.

2. హజరత్ ఉమర్ (రజియల్లాహ్ అన్హు) ద్వారా ఇమాం బుఖారి తన సహీహ్ పుస్తకంలో ప్రకటించిన రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఈ వాక్యం "من كان حالفاً فليحلف بالله أو ليصمت"

ఒట్టేసుకోవాలనే కుతూహలం గలవాడు అల్లాహ్ పేరున మాత్రం ఒట్టేసుకోవాలి. లేక నిశ్శబ్దంగా ఉండాలి.

3. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఇలా వ్యాఖ్యానించారు: "من حلف بالأمانة فليس منا"

అమానత్ (నీతి, పదిలం)పై ఒట్టేసుకొనేవాడు మనవాడు కాదు.

4. షిర్కె అస్గర్‌కు చాలా మంది గురవుతారు అని ప్రవక్తగారు ఇలా వర్ణించారు: "أخوف ما أخاف عليكم الشرك الأصغر"

మీ అందరి గురించి నన్ను ఎంతో ఆందోళనపరచు విషయం షిర్కె అస్గర్, షిర్క్‌కు మీరందరు ఆహుతి అవుతారు. అది ఏ విధమైన పాపమని ప్రశ్నించగా అది రియా (పేరు ప్రఖ్యాతుల కోసం చేయబడు పని) అని ఆయన సమాధానం ఇచ్చారు.

5. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఇలా తెలిపారు:

"لا تقولوا ما شاء الله و شاء فلان ولكن

قولوا : ما شاء الله ثم شاء فلان"

ఎంత మంచి విషయాన్ని అల్లాహ్ మరియు ఫలానా వ్యక్తి నిశ్చయించెను అని చెప్పకండి కాని ఇలా చెప్పండి: అల్లాహ్ ఎంత మంచి విషయాన్ని (మనకోసం) నిశ్చయించాడు. ఇకపోతే ఫలానా వ్యక్తి మనకు సహకరించాడు.

హదీసు గ్రంథకర్త ఇమాం నసాయిగారు తన గ్రంథంలో ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్హు) ద్వారా వివరించారు. ప్రవక్త అనుచరుడు ప్రవక్తగారి దగ్గరకు వచ్చి ఇలా చెప్పారు: అల్లాహ్ మరియు నీవు [illegible] "ما شاء الله و شئت" నిశ్చయించారు? అది విని ప్రవక్త (సల్లల్లాహు

అలైహి వసల్లం)గారు ఇలా అన్నారు:

" أجعلتنى لله ندا بل ما شاء الله وحده "

నాకు, అల్లాహ్‌కు తేడా లేకుండా ఇద్దరిని సమానంగా చేర్చితివా? కాని నీవు ఈ విధంగా చెప్పు అల్లాహ్ ఒక్కడే ఎంత బాగా నిశ్చయించాడు.

మన ప్రవక్తగారు తౌహీద్ (ఏక దైవారాధన)ను ఎలా భద్రపరచాడనే దానికి ఈ హదీసులన్నీ ఆధారము. అలాగే ఆ మహాప్రవక్తగారు షిర్కె అక్బర్, షిర్కె అస్గర్ నుంచి తన ఉమ్మత్‌ను హెచ్చరించారు. వారి విశ్వాసం భద్రంగా ఉండాలనే విషయంపై ఎంత శ్రద్ధ వహించారు, అలాగే అల్లాహ్ ఆగ్రహించే పనులు, ఆయన అజాబ్ (యాతన, శిక్ష) నుంచి కాపాడడానికి ఎంత శ్రమపడ్డారు. అందుకు దీనికి తగిన ఫలితాన్ని అల్లాహ్ ఆయనకు ప్రసాదించమని కోరుతున్నాను. అందరి శ్రేయస్సు కోరడంలో ఎంత కృషి చేసారు. అల్లాహ్ శుభాలు ఎల్లప్పటికీ ఆయనపై కలుగుగాక.

పవిత్ర మహానగరాలు, పుణ్యక్షేత్రాలు మక్కా ముకర్రమహ్, మదీనా మునవ్వరహ్‌కు విచ్చేసిన యాత్రికులు, హాజీలు లేక అక్కడి నివాసులలో గల విద్యావంతులు హిత బోధన బాధ్యతలు నిర్వహించాలి. అల్లాహ్ నియమించిన ఇస్లాం నియమాలు ప్రజలకు బాగా నేర్పించాలి.

అల్లాహ్ నిషేధించిన షిర్క్ మరియు అన్ని విధాల పాపముల నుంచి ప్రజలను హెచ్చరించాలి. అన్ని విషయాలు అందరికీ అర్థమయ్యేటట్లు వివరించాలి. రుజువులు, ఆధారాలు జత చేసి మరీ బోధించాలి. ఈ ప్రకారంగా వారిపై మోపబడిన మత ప్రచార బాధ్యత నిర్వహించిన వారవుతారు. ప్రజలను కారు చీకట్ల నుంచి వెలుగులోకి తీసుకొచ్చే భాగ్యము వారికి లభిస్తుంది.

అల్లాహ్ (తఆలా) ఇలా దివ్య ఖుర్ఆన్‌లో దీని గురించి చెప్పారు:

(واذ أخذ الله ميثاق الذين أوتوا الكتاب لتبيننه للناس ولا تكتمونه " .... الآية)

(ఆకాశ) గ్రంథము స్వీకరించిన భాగ్యవంతులు అల్లాహ్‌కు ప్రణామము చేసారు. ప్రజలందరికీ వారు దాచిపెట్టకుండా (మత విషయాలన్నీ) తప్పక బోధించమని!

ఈ దైవ వాక్యములోని సారాంశము ఏమిటంటే ఈ మత విద్వాంసులందరూ ఇతర ఆకాశ గ్రంథాలు పొందిన (యూదులు, క్రైస్తవులు) అవినీతి



దారిన పడి పరలోక ఫలితము దొరికే వరకూ ఆగకుండా తొందరపడి ప్రపంచంలో గల భాగ్యాల కోసం నిజాన్ని దాచారు.

మరో అల్లాహ్ వాక్యము (ఆలకించండి):

(ان الذين يكتمون ما أنزلنا من البينات والهدى من بعد ما بيناه للناس فى الكتاب أولئك يلعنهم الله و يلعنهم اللاعنون ـ الا الذين تابوا و أصلحوا و بينوا فأ لئك أتوب عليهم و أنا التواب الرحيم)

మత గ్రంథము ద్వారా ప్రజలందరికీ మేము వివరంగా తెలిపిన విషయాలను మేము అవతరింపజేసిన రుజువులను, ఆధారాలను, శ్రేయస్కర పద్ధతులను దాచువారికి దూషించెదరు, వారిని అల్లాహ్ తన దయ, కరుణల నుంచి శాశ్వతంగా దూరం చేయును. కాని తౌబా (పాప ప్రాయిశ్చిత్తము) చేసుకున్న వారికి మేలు కలిగించి, బోధించినను వారికి తౌబా (పాప విముక్తిని) ప్రసాదిస్తాను. నేను పాపాలను మన్నించు వాడిని, అమిత దయగలవాడిని, కరుణామయుడిని.

✧✧✧

# దావతే ఇస్లాం

# (మత సందేశం, పిలుపు) ప్రభావాలు

ఎన్నో ఖుర్‌ఆన్ శ్లోకాలు, ప్రవక్త వాక్యాలు ధృడపరచిన విషయమేమిటంటే సర్వ జనులను సృష్టికర్త అల్లాహ్ దారికి ఆహ్వానించడము, వారికి జన్మాశయము గుర్తు చేయడము, విధేయులకు ఇస్లాం మార్గ దర్శకత్వము వహించడము ఎంతో గొప్ప పుణ్యకార్యము. ముస్లిం నెరవేర్చవలసిన బాధ్యతలలో అతి ముఖ్యమైనది. ఇదే ప్రవక్తలు మరియు వారి అనుచరుల బాట, పద్ధతి. ప్రళయం (ప్రపంచ వినాశనము) వరకు దీనికి మించిన ఘనత మరొకటి లేదు. ఈ సత్యాన్నే అల్లాహ్ ఇలా వర్ణించాడు:

( و من أحسن قولا ممن دعا الى الله و عمل صالحاً وقال إنني من المسلمين )

అల్లాహ్ దారికి ఆహ్వానించు ముందుగా అతనే ఆ మంచి దారిని పాటించి నేను ముస్లిము (విధేయు)లలో ఒకడిని అని చాటి చెప్పే వానికంటే ఘనుడు, గొప్పవాడు మరొకడున్నాడా?

అల్లాహ్ (తఆలా) మరో చోట ఇలా తెలిపాడు:

( قل هذه سبيلى أدعو الى الله على بصيرة أنا و من اتبعنى و سبحان الله و ما أنا من المشركين)

ఓ ప్రవక్తా! నీవు చెప్పుము. ఇదే నాబాట, నేను నా అనుచరులు అల్లాహ్ వైపు సద్బుద్ధితో ఆహ్వానించుచున్నాము. అల్లాహ్ పవిత్రతను ఎక్కువగా పొగుడుచున్నాము. నేను ముష్రికులలో [1] ఒకడిని కాను.

ఇస్లాం మత ప్రచార విలువ, ఘనతలు వర్ణించుచూ మన దైవప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారి సందేశాలు కొన్ని ఇక్కడ వ్రాయబడ్డవి.

1. "من دلّ على خير فله مثل أجر فاعله"

మంచిదారి చూపిన వ్యక్తి, ఆ దారి నడుచు వానితో సమానభాగ్యాలు పొందును.

1. బహు దైవారాధకులు. అల్లాహ్‌ను తప్ప, లేక ఆయనతో ఇతరులను జతచేర్చి ఆరాధించేవారు, సాటి కల్పించువారు.



2. దీని ప్రభావం ఘనత గురించి హజరత్ అలీ (రజియల్లాహు అన్హు) గారితో ప్రవక్తగారు ఇలా చెప్పారు:

"لأن يهدى الله بك رجلاً واحدا خير لك من حمر النعم"

( متفق عليه )

(నీ ప్రయత్నం ఫలించి) అల్లాహ్ నీ ద్వారా ఎవరికైనా ఇస్లాం అనుగ్రహం ప్రసాదిస్తే ఎర్ర ఒంటెల కన్న అది నీకు మిన్న.

ఈ సత్యాన్ని చాటి చెప్పే ఆయత్ (ఖుర్‌ఆన్ శ్లోకాలు) హదీసులు అధిక సంఖ్యలో కలవు. వాటిని అనుసరించి విశ్వాసపరులు, మత విద్యావంతులు మత ప్రచార విషయములో ఎక్కువ శ్రద్ధ వహించవలెను. అల్లాహ్ మార్గానికి అందరినీ ఆహ్వానించవలెను. వారి బాధలు తొలగిపోయే మార్గము వారికి చూపించవలెను. చెడు విషయాలు వదులుకోమని హెచ్చరించాలి. ఈ మేలు ప్రస్తుతం చాలా అవసరము. మానవ కోరికలు హద్దు మీరాయి. అవినీతి పెరిగింది. తప్పుడు ఆశయాలు కీలుగుర్రాలయ్యాయి. సన్మార్గ ప్రచారకులు కరువైరి. ఏ ఆటంకము ఎట్టి నిషేధము లేక అనుభవించు రాజ అని చెప్పేవారి సంఖ్య పెరిగిన రోజులివి. ఇక ఏ దిక్కు లేదు. అల్లాహ్‌యే మనకు దిక్కు, ఏ శక్తి యుక్తి అల్లాహ్‌కు మించిపోదు. అతనే మన ఇలవేల్పు.

✧✧✧

### 14వ భాగం

# హజ్జు కాలాన్ని ఎలా గడపవలెను?

1. హజ్జు యాత్రికులందరూ ఎల్లప్పుడూ అల్లాహ్ పరిజ్ఞానములో యుండవలెను. అల్లాహ్‌ను తలుచుకుంటూ భక్తి శ్లోకాలు చదువుతూ ఆయన విధేయత మరియు పుణ్య పనులలో సమయాన్ని వినియోగించుకోవలెను.

2. మస్జిదె హరాంలో నమాజులు, కాబతుల్లా చుట్టూ తవాఫు అధిక సంఖ్యలో చేయవలెను. ఎందుకంటే హరం (పవిత్ర స్థలం) పరిసరాలలో చేయబడ్డ మంచిపనుల పుణ్యము రెట్టింపుగా ఇవ్వబడును. అలాగే పాప ఫలితములు కూడా రెట్టింపు మరియు కఠినంగా ఉండును.

3. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై దరూదు, సలాములు అధిక సంఖ్యలో పంపవలెను.

4. హజ్ యాత్రికులు మక్కా షరీఫ్ నుంచి ఊరికి తిరుగు ప్రయాణం చేయు ముందు తవాఫె విదా (చివరి తవాఫ్, వీడ్కోలు తవాఫ్) చేయవలెను. దీనితో వారి ధర్మయాత్ర తవాఫ్ పూర్తి అవుతుంది. కాని ముట్టు (హాయిజా) మరియు ప్రసవించిన స్త్రీలు తవాఫ్ చేయనవసరం లేదు. హజరత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజియల్లాహు అన్హు) గారు తవాఫె విదా గురించి ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారితో ప్రకటించిన ఈ హదీసు ఆలకించండి:

" أمر الناس أن يكون آخر عهدهم بالبيت الا أنه خفف عن المرأة الحائض " ( متفق عليه )

(మక్కా చేరుకున్న తక్షణమే తవాఫ్ చేసినట్లు చివరి తవాఫ్ కూడా చేయవలెను) హజ్ యాత్రికుల చివరి పని బైతుల్లాహ్ (తవాఫ్)తో ముడిపెట్టుకోమని ఆయన ఆజ్ఞాపించాడు. కాని ఆయన ముట్టు స్త్రీ నుంచి ఈ నిబంధన తొలగించారు.

కావున ఈ తవాఫ్ ముగిసిన వెంటనే మస్జిద్ హరాంను విడనాడదలచు కుంటే (మస్జిద్ హరాం వైపు తన వీపు పెట్టి, ముఖం వైపు) తిరిగి వెళ్ళవచ్చును. శరీర వెనుక భాగం నుంచి నడిచివెళ్ళవలసిన అవసరం లేదు. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివసల్లం)గారు లేక ఆయన అనుచరులు ఇలా చేసినట్లు ఏ అధారము లేదు. ముఖము కాబతుల్లా వైపుఉంచి వీపు మరి శరీర వెనుక భాగం లేక మడమల మీద భారం వేసి నడవడం కొత్తగా నియమింపబడ్డ 'బిద్అత్' (Innovation) దీని గురించి ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) గారు ఇలా వివరించారు.



1. " من عمل عملا ليس عليه أمرنا فهو ردّ "

మన చట్టాంగం (పరివర్తన, నడవడిక)కు విరుద్ధంగా చేయబడు ఏ పనైనా తిరస్కరించబడును.

2. " اياكم و محدثات الأمور فان كل محدثة بدعة وكل بدعة ضلالة "

కొత్త పద్ధతుల నుంచి తొలగిపోండి, ప్రతి కొత్త పద్ధతి బిద్అత్, మార్గభ్రష్టము (దారి తప్పడం, పెడదారిన పడడము).

అందరూ అల్లాహ్ మతం మీదనే స్థిరపడి ఉండాలని ఎదురుబాటుకు దూరంగా ఉండాలని ఆయన్నే ప్రార్థిస్తున్నాము. ఆయనే విధాత, మంచి సుగుణములు గల మహా బలశాలి.

✧✧✧

### 15వ భాగం

## మస్జిదె నబవి సందర్శన[1]

దివ్యప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారి మస్జిద్ హజ్జు నెరవేరక ముందు లేక తరువాత దర్శించుట సున్నత్ పద్ధతి. సహీహ్ బుఖారి, సహీహ్ ముస్లింలో హజరత్ అబూ హురైరహ్ (రజియల్లాహ్ అన్హు) ద్వారా నిరూపించబడ్డ హదీసు, హజరత్ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివసల్లం)గారి ఈ సందేశం.

1. " صلاة في مسجدى هذا خير من ألف صلاة فيما سواه إلا المسجد الحرام"

నా ఈ మసీదులో చేయు నమాజు మస్జిదేహరం తప్ప ఏ ఇతర మసీదులో చేయు నమాజు కన్న వేయి పుణ్యాలు రెట్టింపు గలది.

2. ఇబ్నె ఉమర్ (రజియల్లాహ్ అన్హు)గారు ప్రకటించిన మరొక హదీసు సారాంశము పై పేర్కొన్న హదీసులాంటిది.

3. అబ్దుల్లాహు ఇబ్నె జుబైర్ (రజియల్లాహు అన్హు)గారు వివరించిన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారి ఈ ఆణిముత్యము.

" صلاة فى مسجدى هذا أفضل من ألف صلاة فيما سواه
إلا المسجد الحرام ... ( رواه مسلم )

నా మసీదులో చేయబడ్డ నమాజుకు వేయి పుణ్యాలు, మస్జిదె హరాం (కాబతుల్లా) వద్ద చేయబడు నమాజు పుణ్యము అంతకన్నా నూరుసార్లు గొప్పది. అంటే ఒక రకాతుకు లక్ష రకాతుల పుణ్యము.

4. ఈ సత్యాన్ని ప్రకటించు మరో హదీసు హజరత్ జాబిర్ (రజియల్లాహ్ అన్హు) రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారితో తెలిపినది. అది ఇమాం అహ్మద్ మరియు ఇబ్నెమాజా గారి హదీసు గ్రంథాలలో ఇలా కలదు.

"صلاة فى مسجدى هذا أفضل من ألف صلاة فيما سواه
الا المسجد الحرام و صلاة فى المسجد الحرام افضل من
مائة ألف صلاة فيما سواه۔

1. ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారి మసీదు. దీన్ని అరబీ భాషలో హరమెనబవి, లేక హరమెనదీన అని అంటారు.



ఇవి కాక ఈ భావాన్ని తెలిపే హదీసులు మరెన్నో కలవు.

5. భక్తుడు మస్జిదే నబవి చేరుకొని లోనికి ప్రవేశించినప్పుడు కుడికాలు ముందు పెట్టి ఇలా అనవలెను.

" بسم الله و الصلاة والسلام على رسول الله أعوذ
بالله العظيم وبوجهه' و سلطانه القديم من الشيطان
الرجيم ' اللهم افتح لى أبواب رحمتك"

అల్లాహ్ దివ్య నామముతో లోనికి ప్రవేశించుచున్నాను. దరూద్ సలాము రసూలుల్లాహ్‌కు పంపుచున్నాను. ఎంతో గొప్ప చిరకాలపు సుల్తాను దివ్య స్వరూపము గల అల్లాహ్ ద్వారా భ్రష్టుడైన షైతాను నుంచి శరణము కోరుతున్నాను. ఓ అల్లాహ్ నా కొరకు నీ రహ్మత్ (కరుణ) ద్వారాలు తెరువుము.

ఈ దువా ప్రతి మసీదు ప్రవేశ సమయమున చదవాలి. ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారి మసీదులో ప్రవేశించడానికి ప్రత్యేక దువా లేదు.

6. మసీదులో ప్రవేశించిన తరువాత 2 రకాతులు నమాజు సల్పవలెను. రౌజా షరీఫ్‌లో రెండు రకాతులు చదవడం మంచిది. (రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఇలా తెలిపారు. నా ఇంటికి మరియు మెంబరుకు మధ్య వైకుంఠ వనాలలోని ఒక వనము కలదు.

" ما بين بيتى و منبرى روضة من رياض الجنة"

7. నమాజు ముగిసిన తరువాత రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివసల్లం) మరియు ఆయన ప్రాణ స్నేహితుల సమాధుల జియారత్ చేయవలెను.

ప్రవక్తగారి సమాధి వైపు ప్రశాంతముగా నిలచి మెల్లగా ఇలా చదవాలి.

" السلام عليك يا رسول الله ورحمة الله وبركاته"

ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ కరుణ, శుభాలు, శాంతి సందేశాలు మీకు కలుగునట్లు ప్రార్థించుచున్నాను.

హజరత్ అబూదావూద్ గారి హదీసు గ్రంథములో ధృడమైన హదీసు అబూహురైరా (రజియల్లాహు అన్హు)గారు రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో ఇలా తెలిపినట్లు ప్రకటించబడింది:

1. మస్జిదె నబవి లోపల రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మింబరు మరియు ఆయన సమాధి మధ్యగల భాగము. దాన్ని 'రౌజా' అని అంటారు.

" ما من أحد يسلم على الارد الله عليّ روحى حتى أرد عليه السلام "

మీలో ఎవరైనా నాకు సలాము పంపితే తిరిగి అతని సలాముకు బదులు ఇవ్వడానికి అల్లాహ్ నన్ను బ్రతికిస్తాడు. (అల్లాహ్ నాకు ప్రాణాన్ని ప్రసాదిస్తాడు)

భక్తుడు ఆ మహానుభావునికి సలాము పంపునప్పుడు ఇలా కూడా అనవచ్చును.

" السلام عليك يانبى الله السلام عليك يا خيرة الله فى خلقه السلام عليك يا سيد المرسلين ' وامام المتقين أشهد انك قد بلغت الرسالة و أديت الامانة ' و نصحت الأمة' وجاهدت فى الله حق جهاده "

ఓ ప్రవక్తా! సలాము నీపైన నీకు శాంతి కలుగుగాక. సృష్టింపబడ్డ వారిలో ఓ గొప్పవాడా సలాము నీ కొరకు. ఓ ప్రవక్తల నాయకుడా! సలాములు నీపై. భక్తులలో ఘనుడా, సలాము నీ కొరకు. నీవు అందరికి దైవ పిలుపును అప్పగించావు. నీపై గల భారాన్ని, బాధ్యతను నెరవేర్చావు. మత ప్రజలందరికి మేలు చేసావు. అల్లాహ్ దారిలో ఎంతో శ్రమించి మత ప్రచారం చేసావు.

8. దరూద్ మరియు దువా ఆయన కొరకు చేయాలి. దరూద్, సలాములు, దువా దీవెనలు కలిపి చేయుట మంచి పద్ధతి. దాని వలన మనము అల్లాహ్ సందేశాన్ని పాటించినవారము అవుతాము.

(يا أيها الذين آمنوا صلوا عليه و سلموا تسليما )

ఓ విశ్వాసులారా! ఆ మహానుభావునికి దరూద్ అనేక సలాములు పంపండి.

9. తరువాత హజరత్ అబూబకర్, మరియు ఉమర్ వారికి సలాము దువాలు పంపవలెను. అల్లాహ్ వారితో సంతోషపడునట్లు ఆయన అంగీకారము వారి పట్ల (ఎల్లప్పుడు) కలుగునట్లు దువా చేయవలెను.

అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రజియల్లాహ్ అన్హు) ప్రవక్త ఆయన ప్రాణ స్నేహితుల ఇద్దరి సమాధుల వద్ద ఈ క్రింది దువా, సలాములు మాత్రమే చదివేవారు.

السلام عليك يا رسول الله ' السلام عليك يا ابا بكر' السلام عليك يا أبتاه

సలాము మీపైన ఓ రసూల్లాహ్, సలాము మీపైన ఓ అబూబకర్, సలాము మీపైన ఓ నా తండ్రి.



**గమనిక:** సమాధుల జియారత్ (సందర్శించుట) పురుషులు మాత్రమే చేయవలెను. స్త్రీలకు ఇది వర్తించదు. స్త్రీలు ఏ సమాధి జియారత్ (దర్శనానికి) వెళ్ళకూడదు. ఎందుకంటే మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సమాధుల దగ్గరకు వెళ్ళు స్త్రీలను కించపరచారు. తప్పుగా భావించారు. అలాగే వాటి వద్ద మసీదులు కట్టుకునే వారిని, అక్కడ దీపాలు వెలిగించే వారిని దూషించారు. ఖండించారు.

మదీనా షరీఫ్‌లో గల ప్రవక్తగారి మసీదులో నమాజు చేయడం, ప్రార్థించడానికి వెళ్ళడం మంచిపని. అలాగే అక్కడున్న అన్ని మసీదులలో నమాజులు, దువాలు చేయడం కూడా మంచి విషయమే.

10. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహివసల్లం) మస్జిదులో ఐదు వేళలా నమాజులు చేయడం, అల్లాహ్‌ను వేడుకోవడం ఆయన్ను తలుచుకోవడం, ఎక్కువగా నఫిల్ నమాజులు చేయడం శుభకార్యమే, ఇలాంటి పుణ్య పనులలో అక్కడ సమయాన్ని గడుపుకోవలెను.

ఫరజు నమాజులు అక్కడ చేయునప్పుడు తొలి సఫ్ఫులో చేయవలెను. తొలి సఫ్ఫు (మొదటి పంక్తిలో) నమాజు చేయడం మంచిదని చెప్పే హదీసులు చాలా ఉన్నాయి. ఉదాహరణకు ఇక్కడ కొన్ని వ్రాయబడుచున్నవి:

1. ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారు ఇలా చెప్పారు:

" لو يعلم الناس ما فى النداء و الصف الأول ثم لم يجدوا الا أن يستهموا عليه لا ستهموا ".... ( متفق عليه )

నమాజు కొరకు అజాన్ ఇవ్వడంలోను మరి తొలి సఫ్ఫులో నమాజు చేయు విషయం ఎంత గొప్పదని అందరికీ తెలిస్తే వారందరూ గుంపులుగా పైబడేవారే, అప్పుడు లాటరీ పద్ధతి పాటిస్తేనే ఈ సమస్య తీరేది.

2. ప్రవక్తగారు తన అనుచరులకు ఇలా ఆజ్ఞాపించేవారు:

"تقدموا فأتموا بى وليأتم بكم من بعدكم ولا يزال الرجل يتأخر عن الصلاة حتى يؤخره الله "... ( مسلم )

ముందుకు రండి, నా ఇమామత్‌ను అనుసరించండి. మీ వెనుక ఉన్నవాళ్ళు మిమ్ములను అనుసరించవలెను. ఎల్లప్పుడు ఆలస్యంగా వచ్చి అందరికన్నా వెనుక నిలబడు వాళ్ళని అల్లాహ్ కూడా వెనుకనే ఉంచుతాడు.

3. హజరత్ ఆయిషా (రజియల్లాహు అన్హుమా) ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారు ఇలా చెప్పినట్లు మనకు తెలిపారు.

" لا يزال الرجل يتأخر عن الصف المقدم حتى يؤخره الله فى النار....

(أخرجه أبوداود بسند حسن)

మొదటి సఫ్ఫుకు మానవుడు వెనుక ఉండిపోతాడు. అలాంటి వాన్ని అల్లాహ్ కూడా నరకం చివరి భాగంలో ఉంచుతాడు.

4. ఒకసారి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన అనుచరులతో ఇలా చెప్పినట్లు రుజువైనది.

" ألا تصفون كما تصف الملائكة عند ربها؟ قالوا يا رسول الله ! وكيف تصف الملائكة عند ربها؟ قال : يتمون الصفوف الاول و يتراصون فى الصف"....( مسلم)

దూతలు దైవ సన్నిధిలో చక్కగా నిలబడునట్లు మీరు కూడా నిలబడకూడదా? అని ప్రశ్నించగా అతని అనుచరులు ఇలా అడిగారు, ఓ ప్రవక్త! దూతలు దైవ సన్నిధిలో ఏ విధంగా నిలబడెదరు?

ముందు సఫ్ఫులలో శరీరాలు జత చేసి మధ్యలో కొద్ది చోటైనా వదలకుండా నిలబడెదరు.

ఇవికాక ఈ భావాన్ని వర్ణించు హదీసులు చాలా కలవు. ఇదే ప్రకారంగా ప్రవక్తగారి మసీదు మరియు అన్ని మసీదుల్లో నమాజులు సలపవలెను.

11. పేష్ ఇమాం మరియు సఫ్ఫు కుడి వైపు నిలబడమని ప్రవక్తగారు తన అనుచరులకు ఆచరించే వారని సహీహ్ (నిజ) హదీసుల ద్వారా ధృడమైనది.

మస్జిదే నబవి పురాణ కట్టుడులో రౌజా అనే ప్రదేశం సఫ్ఫు కుడి భాగానికి దూరంగా ఉందని అందరికి తెలిసిన విషయమే. కాబట్టి ముందు సఫ్ఫాలల్లో కుడి వైపు నిలబడి నమాజు సలపడం ప్రత్యేకంగా రౌజా షరీఫ్‌లో నమాజు చేసే దానికన్నా ప్రాధాన్యత కలిగినది. ఇందుకు సంబంధించిన హదీసులను దీర్ఘంగా చదువు వారికి ఈ విషయము స్పష్టంగా తెలుస్తుంది. అల్లాహ్ (తఆలా) అందరికీ అనుగ్రహము ప్రసాదించుతాడని నమ్ముతున్నాను.

12. ప్రవక్తగారి విశ్రాంతి గృహము (ప్రస్తుత సమాధుల చోటును) చేతితో తాకడము గాని, ముద్దు పెట్టుకోవడం గాని, వాటి చుట్టు తిరగడం (తవాఫ్)



గాని తగదు. ఇది పెద్ద తప్పు. కొత్త పద్ధతి పూర్వ మత విద్వాంసులు ఇలా చేసినట్టు ఏ ఆధారము లేదు.

13. అవసరాన్ని తీర్చమని కష్టాన్ని తొలగించమని, రోగ నివారణ కలిగించమని ప్రవక్తగారిని ఎవ్వరు కోరకూడదు. ఇలా చేయమని అల్లాహ్‌ను తప్ప మరెవ్వరిని అడుగరాదు. మరణించిన వారితో అడగడం అలా చేయమనడం షిర్క్ (అల్లాహ్‌కు సాటి కల్పించడం) బహు దైవారాధన.

1. అల్లాహ్‌ను తప్ప మరెవ్వరిని పూజింపతగదు.

2. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు ఆచరించిన ప్రకారమే ఆరాధించవలెను. ఈ విషయంలో ఆయన ఆదేశాలనే పాటించవలెను. "లా యిలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్ రసూలుల్లాహ్" (అల్లాహ్ తప్ప మరెవ్వరు ఆరాధనకు అర్హుడు కాడు. ముహమ్మద్ గారు అల్లాహ్ ప్రవక్త).

14. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారిని సిఫారసు అడుగరాదు. అది కేవలం అల్లాహ్ హక్కు కాబట్టి ఆయన్నే సిఫారసు హక్కు అడగవలెను.

ఈ ప్రకారంగా అల్లాహ్ (తఆలా) దివ్య ఖుర్‌ఆన్‌లో తెలిపారు.

(قل لله الشفاعة جميعاً)

ఓ ప్రవక్తా! అన్ని విధాల సిఫారసులు కేవలం అల్లాహ్‌కే చెందును. కాబట్టి ఇలా వేడుకోవలెను.

" اللهمَ شفع فيّى نبيك"

ఓ నా అల్లాహ్! నీ ప్రవక్త సిఫారసు నాకు లభ్యమయ్యేటట్టు (అనుకూలంగా) చేయుము.

"اللهم شفع فيّى ملائكتك وعبادك المؤمنين"

ఓ నా అల్లాహ్! నీ దూతలను మరియు నీపై విశ్వాసముంచు విధేయులకు నాకు సిఫారసు చేసే అనుగ్రహం ప్రసాదించుము.

" الهم شفع فى أفراطى"

ఓ అల్లాహ్! బాల్యములోనే మరణించిన నా సంతానమును నా సిఫారసులుగా చేయుము.

15. మరణించిన వారిని సిఫారసు వగైరా లాంటి ఏ కోరిక కోరరాదు. వారు ప్రవక్తలైనా సరే లేక ఏ ఇతరులైనా సరే, ఇది ఇస్లాం పద్ధతి కాదు. ప్రాణం పోయిన వ్యక్తి సంబంధం కూడా అందరితో తెగిపోతుంది.

సహీహ్ ముస్లిం షరీఫ్‌లో గల ఒక హదీసు హజరత్ అబూ హురైరహ్ గారి ద్వారా ప్రవక్తగారి వాక్యము ఈ ప్రకారంగా ఉంది:

" اذا مات ابن آدم انقطع عمله الا من ثلاث صدقة جارية ' أو علم ينتفع به ' أو ولد صالح يدعوله "

మానవుడు మరణించిన తక్షణమే కార్య సాధన సంబంధము తెగిపోవును. కాని అతని జీవితంలో చేసుకున్న మూడు పుణ్య కారణాలు ఉపయోగపడును.

1. సదఖాజారియహ్ : ఎల్లప్పుడూ ఉపయోగపడు (ధర్మకార్యము): మసీదు కట్టించడం, మదరసా నిర్మించడం వగైరా ధర్మపనులు.

2. విద్యాభ్యాసము.

3. శ్రేయస్సు కోరు సంతానము: (మరణించిన వారి కొరకు దువా అడుగు పిల్లలు)

16. ప్రవక్తగారితో జీవితంలో మరియు పరలోకంలో ఆయనతో సిఫారసు ఆర్జించడం తప్పుకాదు. ఎందుకంటే ఈ అధికారం అల్లాహ్ ఆయనకు ప్రసాదించాడు.

ప్రపంచ జీవితంలో మానవుడు ఎవరినైనా సహాయము సిఫారసు ఆర్జించవచ్చును. ఇందులో ప్రవక్తగారి ప్రత్యేకత లేదు. కావున ఒక ముస్లిము తన సహోదరునితో సిఫారసు దువా నా కొరకు చేయమని అడుగవచ్చును. కాని ఖియామత్ (ప్రళయం) దినమున అల్లాహ్ అనుమతి లేనిదే ఎవ్వరు ఎవ్వరినీ సిఫారసు అడుగలేడు. ఈ ప్రకారముగా అల్లాహ్ దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ శ్లోకం ద్వారా తెలిపాడు.

( من ذا الذى يشفع عنده إلا باذنه )

ఆయన అనుమతి లేనిదే ఆయన వద్ద సిఫారసు చేయువాడు ఎవడైనా ఉన్నాడా?

మానవుడు మృతి చెందిన తరువాత స్థితి మారుతుంది. ముందు శక్తి అతనిలో ఉండదు. ప్రవక్తగారు మరణం తరువాత తన ఖబరులో తిరిగి ప్రాణం పొందుతారు. కాని స్థితి మరణానికి ముందున్న బ్రతుకు తరువాత పరలోకంలో పుణ్యజీవనం తరువాత ఉండబోయే బ్రతుకుకు సరితూగదు.

సమాధిలోపల ఉన్నప్పుడు స్థితిగతులు ఎలా ఉంటాయో అల్లాహ్‌కు మాత్రమే తెలుసును. దీని వాస్తవికత ముందు వివరించబడ్డ ఈ హదీసు ద్వారా తెలిసింది.



" ما من أحد يسلم عليّ الا رد الله عليّ روحى حتى أرد عليه السلام "

నాకు సలాము పంపిన వ్యక్తికి నేను తిరిగి సలాము పంపుటకు అల్లాహ్ నాకు ప్రాణాన్ని ప్రసాదిస్తాడు.

కావున ఆయన మరణించినట్లు ఆయన ప్రాణం శరీరాన్ని విడనాడినట్లు కాని సలాముకు బదులు చెప్పేటప్పుడు ఆ ప్రాణం తిరిగి ఆ మహానుభావుడి శరీరంలోకి ప్రవేశిస్తుందని ఈ హదీసు మనకు తెలుపుతున్నది.

ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారి మరణాన్ని రుజువు చేసే ఖుర్‌ఆన్, హదీసు ఆధారాలు ఎన్నో ఉన్న విషయం పాఠకులకు తెలిసినదే. ఈ వాస్తవికతను మత విద్వాంసులందరూ (ఏకీభవంగా)ఒప్పుకున్నారు.

అయినా సమాధి జీవిత విషయం తప్పుకాదు కదా. ఎలాగైతే షహీదులు (ధర్మ దారిలో ప్రాణాలను అర్పించిన మహాపురుషులు) సమాధిలో ప్రాణంతో ఉన్నారు. ఈ సత్యము మనకీ దివ్య సందేశము ద్వారా తెలుస్తున్నది.

( ولا تحسبن الذين قتلوا فى سبيل الله أمواتاً بل أحياء عند ربهم يرزقون )

అల్లాహ్ కోసం (ధర్మ) పోరాటంలో మృతి చెందిన వారిని మరణించిన వారిగా భావించకండి. వారు ప్రాణులు వారి ప్రభువు వద్ద ఆహారాన్ని పొందు తున్నారు.

**గమనిక:** పై విషయంలో కొన్ని అంశాలు అవసరాన్ని బట్టి చర్చించాము. ఎందుకంటే ప్రవక్తగారి మరణ విషయంలో చాలా మంది అనుమానితులు. దీని వలన షిర్క్ వాటిల్లే అవకాశం మరి అల్లాహ్‌ను విడిచి మరణించిన వారిని ఆరాధించే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఇస్లాంకు చట్ట విరుద్ధమైన పనుల నుంచి రక్షణ కల్పించమని అల్లాహ్‌ను అడుగుచున్నాము. ఆయనే గొప్ప జ్ఞాని.

17. దైవ ప్రవక్తగారి సమాధి వద్ద కొందరు యాత్రికులు గంభీరంగా అరవటం (శబ్దాన్ని పెంచడం) అక్కడే చాలా సేపు నిలిచి ఉండటం లాంటి పనులు ఇస్లాం చట్ట వ్యతిరేక పనులు.

ఇలా చేయకూడదని ఖుర్ఆన్ ద్వారా అల్లాహ్ మనకు తెలిపాడు.

(يا أيها الذين آمنوا لا ترفعوا أصواتكم فوق صوت النبى ولا تجهروا له بالقول كجهر بعضكم لبعض أن تحبط أعمالكم و أنتم لا تشعرون)

ఓ విశ్వాసులారా! దైవప్రవక్తగారి శబ్దానికి మించి మీరు శబ్దం చేయకండి. మీరు ఒకరినొకరు గట్టిగా పిలుచుకున్నట్లు ఆయన్ని గట్టిగా పిలవకండి. ఇలా చేస్తే మీకు తెలియకుండా మీ పుణ్యాలు వృధా అయ్యే అవకాశముంది.

(ان الذين يغضون أصواتهم عند رسول الله أولئك الذين امتحن الله قلوبهم للتقوى لهم مغفرة و أجر عظيم)

ఎవరైతే రసూలుల్లాహ్ (ప్రవక్త) సన్నిధిలో మెల్లగా మాట్లాడుతారో వారి హృదయాలనే అల్లాహ్ తన భక్తి కోసం పరీక్షించాడు. వారికే పాప మన్నింపు మరియు ఎక్కువ పుణ్యము కలుగును.

18. ప్రవక్తగారి సమాధి వద్ద చాలాసేపు నిలబడడము, (వేచి యుండడము) మరియు (అధిక సంఖ్యలో) సలాము పంపడము వలన అక్కడ భక్తులు గుంపులుగా నిలిచెదరు. శబ్దాలు పెరుగును. గలాటాలు జరుగుటకు అవకాశముండును. దీని వలన ఇలాంటి ప్రదేశాలలో ముస్లిములకు అల్లాహ్ నియమించిన పద్ధతిని వ్యతిరేకించినట్లుంటుంది.

ప్రవక్తగారు బ్రతికున్నప్పుడు మరణించిన తరువాత గౌరవనీయులు, కాబట్టి ఇస్లాం చట్ట విరోధ పనులు ఆయన సమాధి వద్ద చేయకూడదు. కొందరు యాత్రికులు ఆయన సమాధి ముందు నిలబడి రెండు చేతులెత్తి దువా అడుగుతారు. ఇలా ప్రవక్త అనుచరులు చేయలేదు. తరువాత మహాపురుషులు కూడా చేయలేదు. కాబట్టి ఇలా చేయడము కొత్తగా నియమింపబడ్డ పద్ధతులు దీని గురించి మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఇలా ఆదేశించారు.

" عليكم بسنتى و سنة الخلفاء الراشدين المهديين من بعدى تمسكوا بها وعضوا عليها بالنواجذ و اياكم ومحدثات الأمور-
فان كل محدثة بدعة ٫ وكل بدعة ضلالة " (١)

1. ఈ హదీసును అబూ దావూద్ నసాయి గారు బలమైన సనదుతో ప్రకటించారు.
2. అబూ బకర్, ఉమర్ ఉస్మాన్ అలీ (రజియల్లాహు అన్హుమ్) ఖులఫాయె రాషిదీన్ అనబడతారు.



మీరందరూ నా సున్నతు (పద్ధతి) మరియు సన్మార్గ గ్రహీతులైన ఖులఫాయె రాషిదీన్ వారి పద్ధతులనే పాటించండి. వాటినే పట్టువదలకుండా గట్టిగా పట్టుకోండి. కొత్తగా సృష్టించబడ్డ పద్ధతులను వ్యతిరేకించండి. ప్రతి కొత్త పద్ధతిని బిద్అత్ (Innovation) అంటారు. దాని ఫలితము మార్గభ్రష్టము!

1. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు బిద్అత్ గురించి ఇలా వివరించారు: " من أحدث فى أمرنا هذا ما ليس فيه فهو ردّ " (١)

మన ఈ మతంలో లేని కొత్త పద్ధతిని ప్రవేశపెట్టినచో అది రద్దు చేయబడుతుంది.

" من عمل عملاً ليس عليه أمرنا فهو ردٌّ (مسلم)

2. మన మతంలో లేని పని ఎవరు ఏది చేసినా అది రద్దు చేయబడుతుంది. ఒప్పుకొనబడదు.

3. హజరత్ అలీ బిన్ హుసేన్ జైనుల్ అబిదీన్ (రజియల్లాహు అన్హుమ్) గారు ప్రవక్త సమాధి దగ్గర నిలచి దువా చేస్తున్న ఒక వ్యక్తిని చూచి దండించారు. దానికి రుజువుగా ప్రవక్తగారి ఈ హదీసు బోధించారు.

" لا تتخذوا قبرى عيدا ولا بيوتكم قبوراً و صلوا عليّ فان تسليمكم يبلغنى أينما كنتم (٢)

నా సమాధిని సందర్శించి అహ్లాద ప్రదేశంగా చేయకండి. మరియు మీ గృహాలను సమాధులుగా మార్చకండి. నాకు దరూదు (సలాములు) పంపండి. మీ ఈ సందేశాలు మీరు ఏ ప్రదేశం నుంచి పంపినా నాకు చేరుతాయి.

ప్రవక్తగారికి (ఆయన సమాధివద్ద) సలాము చేయునప్పుడు రెండు చేతులు రొమ్ముల మీద కాని క్రింద నమాజులో పెట్టుకున్నట్లు పెట్టుకుంటారు. ఈ స్థితి కేవలం అల్లాహ్‌కే అర్హము కావున ప్రవక్తగారికి నమస్కరించినప్పుడు లేక ఏ ఇతర రాజు, నాయకుడిని గౌరవించునప్పుడు ఇలా నిలబడకూడదు.

ఈ విషయం మహా గ్రంథకర్త ఇమాం ఇబ్నె హజర్ గారు మత విద్వాంసుల ఆధారంగా తన ప్రఖ్యాత గ్రంథం "పత్హుల్ బారి"లో ఇలా లిఖించారు.

1. బుఖారి, ముస్లింల పవిత్ర హదీసు.
2. అల్ ముఖ్తారహ్.

దీర్ఘ ఆలోచన చేయు వ్యక్తులకు సలఫ్ సాలిహీం (సన్మార్గులు) ఆచారాలను పాటించువారికి ఈ విషయం బాగా అర్థమవుతుంది. కాని ఇతరుల ఆశయాలను గుడ్డిగా నమ్మి అమలుజరిపేవాడు పక్షపాతము మరియు మనసు కోరికలను ఆచరించేవాడు. అనుగ్రహీత పెద్దల దారికి ఆహ్వానించు వాడిపట్ల అనుమానపడే వారినందరినీ అల్లాహ్‌కే అప్పగించుచున్నాము. అయినా ఇలాంటి వారికి మరియు మనందరికీ అనుగ్రహాన్ని ప్రసాదించమని సద్బుద్ధి కలిగించమని తప్పును విడచి నిజాన్ని పలికేటట్లు చేయమని అల్లాహ్‌ను కోరుకుంటున్నాము. అతనే గొప్పదాత, కోరికలు నెరవేర్చు మహానుభావుడు.

19. కొందరు యాత్రికులు దూరం నుంచి సమాధి వైపు చూచి సలాము లేక దువా కొరకు పెదవులు కదిలించడం వంటి పనులు పైన వివరించబడ్డ కొత్త పద్ధతులకు సంబంధించినవే. అల్లాహ్ అనుమతి లేనిదే ఏ ముస్లిం మానవుడు మతంలో క్రొత్త పద్ధతిని తలపెట్టకూడదు. ప్రవేశపెట్టకూడదు. దీని వలన వాడు మూర్ఖత్వానికి అతి దగ్గరగా అయి మత ప్రేమ మరియు స్వచ్ఛమైన మనసుకు దూరమయ్యే అవకాశముంది. ఈ తప్పును హజరత్ ఇమాం మాలిక్ (రహిమహుల్లాహ్) తదితరులు ఖండించారు. మరియు ఆ మహాపురుషులు ఇలా చెప్పారు: "لن يصلح آخر هذه الأمة الا ما صلح أولها"

ఈ జాతి చివరివారు, పూర్వీకులు నడచిన దారిని విడిచితే మేలుపడే అవకాశమే లేదు.

పూర్వము ముహమ్మదీయుల నడచిన దారి ఏమిటంటే ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) ఆయన అనుచరులు, ఖులఫాయే రాషిదీన్ మరియు తాబయీన్ తదితర మహాపురుషులు ఆదర్శమూర్తుల మార్గాలను అనుసరించిపోవడం, కావున ఈ నియమాలను ఆచరిస్తేనే తరువాత వచ్చువారు సన్మార్గులవుతారు. అల్లాహ్ (తఆలా) ప్రతి ముస్లిం మానవునికి తన సంరక్షణ సౌభాగ్యము ఇరులోకాల గౌరవాన్ని సమకూర్చే మంచి పద్ధతులు, నియమాలు పాటించు అనుగ్రహాన్ని ప్రసాదించవలెను. ఆయనే విధాత సహృదయుడు.

**ముఖ్య గమనిక:** కొందరు అమాయక ప్రజలు భావించునట్లు ప్రవక్త సమాధి సందర్శన హజ్జు షరతు, అది నెరవేరడానికి చేయవలసిన ముఖ్య పనులలో ఒకటి కానే కాదు. మరి ఆయన సమాధికి దగ్గరగా నివసించువాడు, లేక ప్రవక్తగారి మసీదు దర్శించువాడికి ఇదొక పుణ్యకార్యము. కాని మదీనా షరీఫ్‌కు దూరంగా ఉన్నవాడు సమాధి దర్శనం కోసం ప్రయాణం తలపెట్టకూడదు.



ప్రవక్తగారి మసీదుకు ప్రయాణం తలపెట్టవచ్చును. అక్కడికి చేరుకున్న తరువాత ప్రవక్త మరియు ఆయన ఇద్దరు ప్రాణ స్నేహితుల సమాధులను దర్శించడంలో ఏ తప్పు లేదు.

ప్రవక్తగారు ఈ విషయంలో ఇలా ప్రకటించారు:

"لا تشد الرحال الا الى ثلاثة مساجد : المسجد الحرام و

مسجدی هذا، والمسجد الأقصی"

1. మస్జిదె హరాం

2. నా ఈ మస్జిద్

3. మస్జిదే అఖ్సా (బైతుల్ ముఖద్దస్)

ఈ మూడు మస్జిద్‌ల వైపు మాత్రం పుణ్యం ఆశించి ప్రయాణాలు చేయవలెను. ఒకవేళ ఆయన సమాధి కాని మరే సమాధి దర్శనం కోసం ప్రత్యేక ప్రయాణం చేయడం మంచి విషయమైతే ఆ మహానుభావుడు తన ఉమ్మతీయులకు తెలిపేవాడు. ఇందులో గల స్వభావాన్ని ఆయన చాటిచెప్పేవారు. ఆయన అందరికన్నా ఎక్కువ దైవభక్తి, విద్య, జ్ఞానం కలిగినవారు. పెద్దల శ్రేయోభిలాషి. అల్లాహ్ అవతరింపజేసిన సందేశాలనన్నింటినీ ఆయన అందరికీ బాగా తెలిపారు. ప్రతి పుణ్య కార్యము వారికి తెలిపారు. ప్రతి పాపదారి నుంచి వారిని మేలుగొలిపారు.

పై మూడు ప్రదేశాలు తప్ప నాలుగవ చోటుకు ధర్మయాత్రను సాగించకూడదని ఆయన చెప్పినది మనకు తెలిసినదే కావున ఆయన ఇలా తెలియజేసారు.

"لا تتخذوا قبری عيدا ولا بيوتكم قبوراً وصلوا على فان

صلاتكم تبلغنی حيث ما كنتم"

నా సమాధి మరి మరి సందర్శించకండి, మీ స్వగృహాలను సమాధులు చేయకండి. మీ ప్రదేశాల నుంచి నాకు దరూద్ పంపండి. అది నాకు చేరును.

అయన సమాధి దర్శనం కొరకు ప్రయాణాలు కొనసాగించడం ఇస్లాం సంబంధిత విషయమైతే ఆయన సమాధిని జాతర స్థలంగా భావించినట్లు అవుతుంది. దాని వలన ప్రవక్తగారు ఊహించిన తప్పు పని చేసే అవకాశము ఏర్పడవచ్చును. కాని ఆయన సమాధి దర్శనం కొరకు ప్రయాణం కొనసాగించ

వచ్చునని కొన్ని హదీసులైతే ప్రకటించబడ్డాయి. కాని అవి ధృఢమైనవి కావు. తప్పుడు హదీసులని హదీసు విద్య గల నిపుణులు మత విద్వాంసులెందరో తెలియజేసారు. వారిలో ఇమాం దార్ఖుత్ని బైహఖి, మరియు హాఫిజ్ ఇబ్నె హజర తదితరులు కలరు.

ఓ సహోదరా! ఇందుకు సంబంధించిన కొన్ని తప్పుడు హదీసులు ఉదాహరణకి వ్రాయబడుచున్నవి. వాటివలన మోసపోకూడదు.

1. హజ్జు చేయువాడు నన్ను దర్శించనిచో నాపై అత్యాచారము చేసిన వాడవును.

"من حج ولم يزرني فقد جفاني"

2. "من زارني بعد مماتي فكانما زارني في حياتي"

నా మరణం తరువాత నన్ను దర్శించినవాడు నేను ప్రాణంతో ఉన్నప్పుడు కలసిన వానితో సమానము.

3. "من زارني و زار ابراهيم في عام واحد ضمنت له على الله الجنة"

నన్ను నా తండ్రి ఇబ్రాహీం (సల్లల్లాహు అలైహివసల్లం)గారిని ఒకే సంవత్సరం దర్శించిన వాడికి జన్నతు (వైకుంఠ) ప్రవేశానికి హామి ఇచ్చెదను.

4. "من زار قبري و جبت له شفاعتي"

నా సమాధి దర్శించిన వాడికి నా సిఫారసు తప్పక లభించును.

ఇవి మరి ఇలాంటి హదీసులు ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) తెలిపినట్టు రుజువు కాలేదు. హదీసు నిపుణుడు మహాగురువు ఇమాం ఇబ్నె హజర్‌గారు తన హదీసు గ్రంథం తెల్ఖీసుల్ హబీర్‌లో ఇవన్నీ బలహీన హదీసులు అని స్పష్టంగా వ్రాశాడు. హజరత్ ఉఖైలీ అనే విద్వాంసుడు ఇందుకు సంబంధించిన హదీసులన్ని నిజముకావని తెలియజేసాడు.

ఇమాం షేఖుల్ ఇస్లాం ఇబ్నె తైమియహ్‌గారు ఇవన్నీ మౌజు ( موضوع Guilty) తప్పుడు హదీసులని ధృడంగా పలికారు. ఇందులో ఏ ఒక్క హదీసు నిజమైనచో ప్రవక్త అనుచరులు ఆచరించేవారు. ఇతర ముస్లిములకు ఆ విషయం తెలిపి వాటిని పాటించమని తెలిపేవారు. ఎందుకంటే ప్రవక్త తరువాత వారే గొప్పవారు. విద్యావంతులు జ్ఞానులు శ్రేయోభిలాషులు.



# మస్జిదే ఖుబా దర్శనము

మదీనా షరీఫ్ చేరుకున్న యాత్రికుడు ఖుబా మసీదు వెళ్ళడం మంచి విషయము. అక్కడ రెండు రకాతుల నమాజు సలపమని హదీసు ఆధారము కలదు.

బుఖారి ముస్లిం షరీఫ్ పవిత్ర హదీసు గ్రంథములలో ఇబ్నె ఉమర్‌గారి ఈ హదీసు లిఖించబడ్డది.

"كان النبى صلى الله عليه وسلم يزور مسجد قباء راكباً و ما شيا و يصلى فيه ركعتين"

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన జీవితంలో ఎల్లప్పుడు నడిచి మరియు (జంతు) సవారి చేసి కుబా మసీదు దర్శించేవారు. అక్కడ రెండు రకాతులు నమాజు చేయుచుండిరి.

"و عن سهل بن حنيف رضى الله عنه : قال : قال رسول الله ﷺ " من تطهر فى بيته ثم أتى مسجد قباء فصلى فيه صلاة كان له كأجر عمرة"

2. హజరత్ సహల్ బిన్ హునైఫ్ (రజియల్లాహు అన్‌హు)గారు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారితో ప్రకటించిన హదీసు. మీలో ఏ ఒక్కరు తన ఇంటిలో ఉజూ చేసి ఖుబా మసీదు వచ్చి నమాజు చేసినా అతనికి ఉమ్రా పుణ్యము లభించును.

ఈ హదీసు ఇమాం అహ్మద్, నసాయి, హాకిం, ఇబ్నె మాజాగారు ప్రకటించారు. ఈ పదాలు ఇబ్నె మాజాగారి గ్రంథంలోనివి.

# మదీనా షరీఫ్ సమాధుల దర్శనం

మదీనా షరీఫ్ సమాధులు, జన్నతుల్ బఖీలో గల సమాధులు, ఉహద్ పోరాటంలో షహీదులు (ఆత్మ త్యాగశీలులు) మరియు హజరత్ హంజా (త్యాగశీల నాయకుడు) తదితర సమాధులు దర్శించవలెను. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు వారి సమాధులు దర్శించి వారి కొరకు దువా అడిగేవారు. సమాధులు దర్శించమని ఆయన ఆజ్ఞాపించారు.

"زوروا القبور فانها تدكركم الآخرة" (مسلم)

మీరందరూ సమాధులను దర్శించండి. అవి మీకు పరలోకాన్ని [illegible] గుర్తు చేయును.

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు తన అనుచరులకు సమాధుల దగ్గర ఇలా చదవమని నేర్పించేవారు.

" السلام عليكم أهل الديار من المؤمنين و المسلمين و انا ان شاء الله بكم لا حقون ' نسأل الله لنا ولكم العافية" (مسلم)

విశ్వాస పూరితంగా మరణించిన ఓ సమాధి వాసులారా! మీకందరికీ శాంతి కలుగుగాక. అల్లాహ్ అనుగ్రహముతో మేము మీ అందరితో కలిసెదము. మనందరికి సురక్షితము చేకూర్చమని అల్లాహ్‌ను వేడుకొనుచున్నాము.

తిర్మిజి షరీఫ్‌లో గల మరో హదీసు హజరత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ (రజియల్లాహు అన్‌హు) గారు ఇలా ప్రకటించారు:

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)గారు ఒకసారి మదీనా షరీఫ్ సమాధుల వద్ద నుంచి వెళుతూ ఉండగా అక్కడ ఆగి ఇలా చదవారు:

" السلام عليكم يا أهل القبور يغفرالله لنا ولكم 'أنتم سلفنا و نحن بالأثر"

శాంతి మీపై కలుగుగాక. ఓ సమాధి వాసులారా! మన అందరి పాపాలను అల్లాహ్ మన్నించవలెను. మీరందరూ ముందు వెళ్ళారు. మేము మీవెంటే రాబోయే వాళ్ళము.

ఇలాంటి హదీసుల ద్వారా తెలుసుకోవలసిన విషయాలేమిటంటే సమాధుల దర్శనం వలన :

1. పరలోక జ్ఞానము.

2. మరణించిన వారి మంచికోరుట.

3. వారికి దువా అడుగుట, కరుణ తలచుట వంటి శుభకార్యాలు లభించును.

కాని వారి సమాధుల దగ్గరకు వెళ్ళి వారితోనే అడగడము, కోరికలు కోరడము, సహాయము అర్జించడము, అవసరాలను తీర్చమనడము, రోగ నివారణ చేకూర్చమని వేడుకొనడం, వారి హక్కులను వినియోగించమని అల్లాహ్‌ను కోరడం వంటివి తప్పుడు పనులు, క్రొత్త క్రొత్త పద్ధతులు, ఇవి ఇస్లాం చట్టవ్యతిరేకము. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఇలా ఆజ్ఞాపించనే లేదు. పుణ్యాత్ములు, గొప్ప విశ్వాసులు ఇలా చేయనే లేదు. ఇలాంటి పనులను వదలిపెట్టమని ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం)గారు ఆజ్ఞాపించారు. ఇలాంటి పనులు షిర్క్, బిద్అత్ రెండింటికి సంబంధించినవి.



సమాధుల దగ్గర అల్లాహ్‌తో వేడుకోవడం, మరణించిన వారి హక్కులను అల్లాహ్‌కు గుర్తింపు చేయడం వంటి పనులు బిద్అత్ (క్రొత్త పద్ధతులు). కాని మరణించిన వ్యక్తులతోనే సహాయం అర్జించడము, అవసరాలు తీర్చమని అడగడం, కోరికలు మన్నించమనడం (నోములు నోచుకోవడం) వంటి పనులు షిర్క్‌గా పరిగణించబడుతాయి.

ఈ విషయాలు ఇది వరకే మేము వివరంగా మీకు తెలిపాము. కావున ఓ సహోదరా! జాగ్రత్తపడుము. వాటి నుంచి రక్షణ పొందుము. నీపై సర్వ అధికారాలు గల నీ సృష్టికర్త అనుగ్రహము వేడుకొనుము. సన్మార్గము చూపించమని అడుగుము. ఆయనే ధర్మదారి చూపువాడు. సత్యానుగ్రహం ప్రసాదించువాడు. ఆయన తప్ప మరెవ్వరు ఆరాధనకు అర్హుడు కాడు. దేవుడూ కాజాలడు.

అన్ని విధాల పొగడ్తలు అల్లాహ్‌కే, ఆయన విధేయుడు, ప్రవక్త ముహమ్మద్ గారిపై దరూద్, ఫలితము దక్కే రోజు వరకు ఆయన ఆచారాలను పాలించే వారికి శాంతి కలుగుగాక!

**-: సమాప్తం :-**

# TRANSLATOR'S OTHER TELUGU PUBLICATIONS

1. ఇస్లాం మూల సూత్రములు-
   by: H. Allahim From Co-operative Centre Al Batha Riyadh
2. మరణానంతర న్యాయ విచారణ ,, ,,
3. హజరత్ ప్రవక్త నమాజు విధానము- Abdul Azeez Bin Ḅaz ,,
4. ఇస్లాం నుంచి బహిష్కరించు విషయములు- ,, ,,

## UNDER PROGRESS

1. Kitabut Tauhid

సంస్కర్త: షేఖుల్ ఇస్లాం: హజరత్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహ్హాబ్
(రహిమహుల్లాహ్)

2. Forty Hadith - Collected by **Imam Navavi**